WWW.ninadam.co.in

# నినాదం

తెలుగు దినపత్రిక

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, మార్చి 03, 2024 | సంపుటి - 20 | సంచిక 172 | వెల - 6 | పేజీలు - 12

Mahabubnagar, Rangareddy, Medak, Adilabad, Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal

## రాజకీయాల నుంచి తప్పించండి



### నడ్డాకు లేఖ రాసిన బిజెపి ఎంపి గౌతమ్ గంభీర్

న్యూఢిల్లీ : రాజకీయాలంటే గంభీర్ విముక్తత ప్రదర్శించారు. ఈసారి ఎన్నికల్లో పోటీ చేయబోనని నిర్ణయించారు. తనకీ రాజకీయాలు వద్దంటూ బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డాకు లేఖ రాశారు. క్రికెట్ కు గుడ్ బై చెప్పిన తర్వాత పాపులర్ క్రికెటర్.. గౌతమ్ గంభీర్.. రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు.. వస్తూ రాగానే బీజేపీలో జాయిన్ అయ్యారు.. ఆ వెంటనే దేశ రాజధాని ఈస్ట్ ఢిల్లీ లోక్ సభ నుంచి బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగారు. ఊహించని విధంగా అద్భుత విజయంతో ఎంపీ అయ్యారు.. ఐదేళ్లు గడిచిపోయాయి.. మళ్లీ ఎన్నికలు వచ్చాయి.. ఈసారి మాత్రం.. వామ్మో రాజకీయాలు. వామ్మో పాలిటిక్స్.. మీకో దండం.. మీ రాజకీయాలకు దండం అంటూ.. బీజేపీ జాతీయ అధ్యక్షుడికి లేఖ రాశారు. మళ్లీ ఎంపీగా పోటీ చేయటం అనే మాటే లేదని.. అసలు రాజకీయాలకే 2లో..

# ఆ ఎంపిలకు రెడ్ కార్పెట్

## ఇద్దరికి కమలం టికెట్లు

## కాంగ్రెస్ కూడా ఇచ్చే అవకాశం



9 మందిలో ఇద్దరు బిఆర్ఎస్ సిట్టింగ్‌లకు టికెట్లు.

### పెద్దపల్లి బోర్లకుంటకేనా..!

### ప్రజలలో నిరాసక్తత



హైదరాబాద్, ప్రత్యేక ప్రతినిధి మార్చి2 (నినాదం న్యూస్) :

కారు పార్టీకి రాజీనామా చేసి వచ్చిన ఎంపీలకు రెండు జాతీయ పార్టీలు రెడ్ కార్పెట్ పరుస్తున్నాయి. సిట్టింగ్ ఎంపీలకు టికెట్లు కన్ఫర్మ్ చేస్తున్నాయి. ఇద్దరు ఎంపీలకు బిజెపి టికెట్లు కన్ఫర్మ్ చేయగా, పెద్దపల్లి సిట్టింగ్ ఎంపీ వెంకటేష్ నేతకు కాంగ్రెస్ కన్ఫర్మ్ చేసే అవకాశాలు కనబడుతున్నాయని విశ్వసనీయ సమాచారం. పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాలు ఉండగా, బెల్లంపల్లి, చెన్నూరులలో గడ్డం సోదరులు ఎమ్మెల్యేలుగా ఉన్నారు. ఎంపీ టికెట్ అదే కుటుంబానికి ఇవ్వాలనే విషయంలో కాంగ్రెస్ లో తీవ్ర చర్చ జరుగు తున్నట్లు సమాచారం. ఈ వ్యవహారాన్ని ముందే ఊహించిన బొర్లకుంట వెంకటేష్ నేత అత్యంత తెలివిగా వ్యవహరించి కాంగ్రెస్ లో చేరినట్లు తెలుస్తున్నది. పార్లమెంట్ ఎన్నికల మాట వినబడగానే బీఆర్ఎస్ పార్టీ మిగతా 2లో

# అంగన్‌వాడీల్లో సిసి కెమెరాల ఏర్పాటు

### పౌష్టికాహారం దుర్వినియోగం కాకుండా చర్యలు

### అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశాలు



హైదరాబాద్ (నినాదం న్యూస్) : అంగన్వాడీల ద్వారా గర్భిణీలు, బాలింతలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. పౌష్టికాహారం దుర్వినియోగం కాకుండా చూడాలని స్పష్టం చేశారు. మహిళా, శిశు, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమశాఖపై అధికారులతో సచివాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాల్లో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ హాజరు ఉండేలా చూడాలని ఆదేశించారు. కేంద్రాలకు సొంత భవనాలపై దృష్టి సారించాలని సూచించారు. జీహెచ్ఎంసీ పరిధిలో మొబైల్ అంగన్వాడీ కేంద్రాలపై అధ్యయనం చేయాలని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, బయోమెట్రిక్ హాజరు ఉండేలా చూడాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. సచివాలయంలో మహిళా, శిశు, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమ శాఖ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. మిగతా 2లో

## యాదాద్రి కాదు..యాదగిరిగుట్టనే



**పాతపేరునే కొనసాగిస్తామన్న మంత్రి కోమటిరెడ్డి**

**త్వరలోనే జీవో విడుదల చేస్తామని వెల్లడి**

**కాళేశ్వరానికి చీఫ్ ఇంజనీర్ కెసిఆర్ ఎందుకు వెళ్లలేదని ప్రశ్న**

హైదరాబాద్ (నినాదం న్యూస్) :

యాదాద్రి కాదు ఇకపై యాదగిరిగుట్టగా పిలువ బడుతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. యాదాద్రి పేరును యాదగిరిగుట్టగా మారుస్తూ త్వరలోనే జీఓ విడుదల చేస్తామని కోమటిరెడ్డి వెల్లడిం చారు. ఆయన శనివారం మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. 'ఎమ్మెల్యే కేటీఆర్ ఇప్పటికీ తండ్రి కేసీఆర్ చాటు కొడుకే. నేను ఉద్యమాలు చేసి వచ్చాను. మేం జీరో బిల్ ఇచ్చినట్టు.. కేటీఆర్‌కి జీరో నాలెడ్జ్ ఉంది. నాలెడ్జ్ లేని కేటీఆర్ గురించి మాట్లాడడం వృథా. ఫ్లోర్ లీడర్ ఇవ్వకపోతే మిగతా 2లో

# జననేత సేవల్ని ప్రజాప్రభుత్వం గుర్తించింది

### శ్రీపాద అధికారిక జయంతి కారకులందరికీ కృతజ్ఞతలు.

### మంథని అభివృద్ధి కోసం రూ 125 కోట్లతో శివారం బ్రిడ్జి

### ప్రతిఎకరాకు సాగునీరందించే దిశగా ప్రభుత్వం చర్యలు

### రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు.



మంథని మార్చి 2 (నినాదం న్యూస్) :

స్వరాష్ట్రంలోని బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో జననేత శ్రీపాదరావుకు లభించని గౌరవం, కాంగ్రెస్ ప్రజా పాలనలో లభించిందని రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. మాజీ స్పీకర్, మహానేత స్వర్గీయ శ్రీపాదరావు 87 వ జయంతి సందర్భంగా శనివారం మంథని లో ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాలలో శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ముందుగా పట్టణంలోని శ్రీపాద చౌరస్తా వద్ద గల శ్రీపాదరావు విగ్రహానికి మంత్రి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఆయా వేదికలపై మంత్రి మాట్లాడారు. పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అశేష కృషి చేసిన మహానేత శ్రీపాదరావు జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషకరమన్నారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన అరుదైన నాయకులలో శ్రీపాద రావు ఒకరని కొనియాడారు. అలాంటి నేత జయంతి కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వ విప్‌లు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే లు విజయ రమణారావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లు సీఎం రేవంత్ రెడ్డి 2లో..

## హెచ్1- బీ వీసా మరింత సులభతరం

**కొత్త సేవల్ని అందుబాటులోకి తెచ్చిన అమెరికా**




వాషింగ్టన్ (నినాదం న్యూస్) :

హెచ్1- బీ వీసా రిజిస్ట్రేషన్ ప్రాసెస్‌ను సులభతరం చేసేందుకు అమెరికా సిద్ధం అయ్యింది. యునైటెడ్ స్టేట్స్ సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీస్ విభాగం (యూఎస్‌సీఐఎస్) మైయూఎస్‌సీఐఎస్ పేరుతో కొత్త సేవల్ని అందుబాటులోకి తెచ్చింది. హెచ్-1బీ వీసా ప్రాసెస్ మరింత సులభతరం అయ్యేలా ఆర్గనైజేషనల్ అకౌంట్‌ను వినియోగిం చుకునే సదుపాయాన్ని కల్పించింది. 2లో..



## కాళేశ్వరంలో అవినీతి అక్రమాలు నిజం

**కాగ్, విజిలెన్స్ సంస్థలు నిగ్గు తేల్చాయి**

**అయినా ఎందుకు ఉపేక్షిస్తున్నారు**

**కాంగ్రెస్ ప్రభుత్వానికి బండి ప్రశ్న**

కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి, అక్రమాలు జరిగాయని కాగ్, విజిలెన్స్ సంస్థలు తేల్చినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు.

కరీంనగర్ (నినాదం న్యూస్) :

కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కై దొంగాట ఆడుతూ ప్రజలను మభ్యపెడుతున్నాయని మండిపడ్డారు. శనివారం కరీంనగర్ జిల్లాలో ప్రజాహిత యాత్రలో భాగంగా జమ్మికుంట మండలం శాయంపేటలో మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కోరితే కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరిపించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందన్నారు. విచారణ పేరుతో కాంగ్రెస్ జాప్యం చేస్తూ.. 6 గ్యారంటీల అమలు అంశాన్ని పక్కదోవ 2లో..

## నిమిషం.. సడలింపు

### ఐదు నిమిషాలు ఆలస్యమైనా పరీక్షకు అనుమతి

### ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం



హైదరాబాద్ : ఇంటర్ బోర్డు నిబంధనల ప్రకారం నిమిషం ఆలస్యమైనా పరీక్షకు అనుమతి లేదని తెలిపింది. దీంతో ఇప్పటి విద్యార్థులు చాలాఇబ్బందులు పడుతున్నారు. కొందరు విద్యార్థులు పరీక్షలు కూడా రాయకుండానే వెనుదిరిగారు. ఆదిలాబాద్ లో ఓ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో స్పందించిన ప్రభుత్వం నిమిషం ఆలస్యాన్ని ఎత్తివేసింది. 2లో

## లోక్‌సభ ఎన్నికలకు బిజెపి తొలిజాబితా

**195మందితో జాబితా విడుదల**

**వారణాసి నుంచి మోడీ, గాంధీనగర్ నుంచి షా**

**దివంగత సుష్మస్వరాజ్ తనయ బాన్సురాకు టిక్కెట్**

**జాబితాలో 9 మంది తెలంగాణ వాసులు**

**మల్కాజిగిరి దక్కించుకున్న ఈటెల రాజేందర్**

**పార్టీలో చేరిన బిబి పాటిల, భరత్‌లకు చోటు**

న్యూఢిల్లీ(నినాదం న్యూస్) :

లోక్‌సభ ఎన్ని కల్లో పోటీ చేసే అభ్యర్థుల తొలి జాబితాను బీజేపీ అధిష్ఠానం ప్రకటించింది. 195 మంది అభ్యర్థులు మొదటి జాబితాలో చోటుచేసుకున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వారణాసి నుంచి మరోసారి పోటీ చేయను న్నారు. అమిత్‌షా గుజరాత్ గాంధీ నగర్ నుంచి, సుష్మా స్వరాజ్ కుమార్తె బాన్సుర స్వరాజ్ న్యూఢిల్లీ నియోజక వర్గం నుంచి పోటీ చేయనున్నారు. 34 మంది కేంద్ర మంత్రులు ఈ జాబితాలో చోటుచేసు కున్నారు. పార్టీ ప్రధాన కార్యాలయంలో అభ్యర్థుల తొలి జాబితాను బీజేపీ నేతలు ప్రధాన కార్యదర్శి వినోద్ తావడే విడుదల చేశారు. 16 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన 195 స్థానాలకు అభ్యర్థులను సెంట్రల్ ఎలక్షన్ కమిటీ మీటింగ్‌లో ఖరారు చేసినట్టు తావడే తెలిపారు. బీజేపీ అభ్యర్థుల తొలి జాబితాలో 28 మంది మహిళలు, 2లో..

## అమెరికాలో మరో భారతీయుడి హత్య

**కూచిపూడి డ్యాన్సర్‌ను హత్య చేసిన దుండగులు**



హైదరాబాద్,(నినాదం న్యూస్) :

అమెరికాలో మరో భారతీయుడు దారుణ హత్యకు గురయ్యాడు. ప్రముఖ కూచిపూడి డ్యాన్సర్ అమర్‌నాథ్ ఘోషన్‌ని గుర్తు తెలియని దుండగులు కాల్చి చంపారు. మిసౌరిలో ఈ హత్య జరిగింది. ఈవినింగ్ వాక్‌కి వెళ్లిన సమయంలో కొందరు వ్యక్తులు వచ్చి ఆయనపై దాడి చేసి గన్‌తో షూట్ చేశారు. అక్కడికక్కడే కుప్పు కూలి ప్రాణాలొదిలారు అమర్‌నాథ్ ఘోష్. సెయింట్ లూయిస్‌లోని వాషింగ్టన్ 2లో..

# రైతు భీమాలో మరో గోల్ మాల్

## నారాయణపేటలోనూ కొండుర్గు సీన్ రిపీట్



**చక్రం తిప్పిన ఓ ఇద్దరు ఏఈఓలు ?**

**రూ.50వేల నుంచి లక్ష వరకు వసూళ్లు**

**కొనసాగుతున్న రైతుభీమా స్వాహా పర్వం**

**అధికారుల మౌనరాగంపై సర్వత్రా అనుమానాలు**

మహబూబ్ నగర్ ప్రతినిధి, మార్చి 02 (నినాదం న్యూస్) :

రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలంలో తప్పుడు పత్రాలతో రూ. 2కోట్ల రైతుబీమా సొమ్మును పక్కదారి పట్టించిన ఘటన మరువక ముందే నారాయణపేట జిల్లాలోనూ ఇలాంటి సంఘటన అలస్యంగా వెలుగు చూసింది. ఎల్ఎసీ కార్యాలయంలోని సంబంధిత అధికారులను నారాయణపేట జిల్లాలో పనిచేస్తున్న ఓ ఇద్దరు ఏఈఓలు మచ్చిక చేసుకుని నిత్యం రైతుబీమా పైరవీలు చేస్తూ రైతుబీమా నిధులను పక్కదారి పట్టిస్తూ సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. రైతుబీమా నిబంధనలను అసరాగా చేసుకుంటూ అమాయక లబ్ధిదారుల నుంచి డబ్బులు వసుళ్లు చేస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. మిగతా 2లో

## రాజకీయాల నుంచి తప్పించండి

గుడ్ బై చెబుతున్నట్లు సంచలన ప్రకటన చేశారు.. గౌతమ్ గంభీర్ పెట్టిన పోస్టు వైరల్‌గా మారింది. తనను రాజకీయ విధుల నుంచి తప్పించాలని శనివారం భాజపా అధ్యక్షుడు జేపీ నడ్డాను అభ్యర్థించారు. దాంతో ఆయన క్రియాశీల రాజకీయాలకు దూరం కానున్నారని తెలుస్తోంది. క్రికెట్‌కు సంబంధించిన బాధ్యతల నిమిత్తం.. నన్ను రాజకీయ విధుల నుంచి తప్పించమని భాజపా అధ్యక్షుడు జేపీ నడ్డాను అభ్యర్థించాను. ప్రజలకు సేవ చేసుకునే అవకాశం కల్పించిన ప్రధాని మోదీకి కృతజ్ఞతలు. జై హింద్' అంటూ ఆయన సామాజిక మాధ్యమాల్లో పోస్టు పెట్టారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్‌గా మారింది. గంభీర్ 2019లో భాజపాలో చేరారు. తూర్పు దిల్లీ నియోజకవర్గం నుంచి ఎంపీగా గెలిచిన ఆయన.. స్థానికంగా కీలకంగా వ్యవహరించారు. త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఆయనకు టికెట్ దక్కకపోవచ్చనే వార్తల నేపథ్యంలో ఆయన ఈ పోస్ట్ చేయడం చర్చనీయాంశంగా మారింది. లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను ఖరారు చేసేందుకు పీఎం మోదీ సారథ్యంలో పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ (సీఈసీ) రెండురోజుల క్రితం సమావేశం నిర్వహించిన సంగతి తెలిసిందే. ఏ క్షణమైనా ఆ జాబితా విడుదలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్ షాతో సహా సుమారు వంద మందికి పైగా అభ్యర్థులతో ఆ లిస్ట్ విడుదల కానున్నట్లు తెలుస్తోంది. త్వరలో జరగబోయే ఐపీఎల్ సీజన్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్‌కు మెంటార్‌గా వ్యవహరించనున్న సంగతి తెలిసిందే. రాబోయే ఐపిఎల్ 2024 సీజన్‌లో.. కోల్‌కతా నైట్‌రైడర్స్ మెంటార్‌గా తన పదవీకాలాన్ని ప్రారంభించనుండడంతో.. రాజకీయ బాధ్యతల నుండి తనను తప్పించాలని గౌతమ్ గంభీర్ బీజేపీ చీఫ్ జేపీ నడ్డాను కోరారు. ఈ మేరకు గంభీర్, జేపీ నడ్డాను ట్యాగ్ చేస్తూ.. ' రాజకీయ బాధ్యతల నుండి నన్ను తప్పించాలని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాను కోరాను. రాబోయే క్రికెట్ కమిట్‌మెంట్‌లపై నేను దృష్టి సారించేందుకు రాజకీయాల నుంచి తప్పుకుంటున్నా. ప్రజలకు సేవ చేసే అవకాశం నాకు కల్పించినందుకు ప్రధాని మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాలకు హృదయపూర్వక ధన్యవాదాలు' అని ఎక్స్ లో పోస్ట్ చేశారు. కెకెఆర్ మెంటర్ గా గంభీర్ తిరిగి వస్తున్నాడని.. ప్రధాన కోచ్ చంద్రకాంత్ పండిట్‌తో కలిసి పని చేయనున్నట్లు ఐఐఖీ ఫ్రాంచైజీ వెల్లడించింది. కాగా, 2011 నుంచి 2017 వరకు గౌతమ్ గంభీర్ కోల్ కతా జట్టుకు కెప్టెన్‌గా ఉన్న సంగతి తెలిసిందే. గంభీర్ సారథ్యంలో కెకెఆర్.. 2012, 2014లో ఐపిఎల్ టైటిల్స్ సాధించింది. 2022, 2023 సీజన్లలో లక్నో సూపర్ జెయింట్స్‌కు మెంటార్‌గా గంభీర్ పనిచేశాడు.

## అమెరికాలో మరో భారతీయుడి హత్య

యూనివర్సిటీలో డ్యాన్స్‌లో మాస్టర్స్ చేస్తున్నారు. చికాగోలోని ఇండియన్ కాన్సులేట్ ఈ ఘటనపై స్పందించింది. ఎప్పటికప్పుడు విచారణకు సంబంధించిన వివరాలు తెలుసుకుంటున్నామని స్పష్టం చేసింది. స్థానిక అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నట్టు వివరించింది. 'మిసోరిలో కూచిపూడి డ్యాన్సర్ అమర్‌నాథ్ ఘోష్ ఇలా హత్యకు గురి కావడం బాధాకరం. వాళ్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాం. పోలీసుల విచారణ కొనసాగుతోంది. ఫోరెన్సిక్ టీమ్ కూడా విచారణ చేపడుతోంది. వాళ్లతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నాం. అన్ని విధాలుగా సహకారం అందిస్తున్నామని ఇండియన్ ఎంబసీ తెలిపింది. టీవీ యాక్టర్ దేవొలీనా భట్టచటర్జీ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టడం వల్ల అమర్‌నాథ్ ఘోష్ హత్య విషయం అందరికీ తెలిసింది. ప్రధాని నరేంద్ర మోదీ సాయం కోరుతూ పోస్ట్ పెట్టారు. తన స్నేహితుడు అమర్‌నాథ్‌ని దారుణంగా కాల్చి చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. 'నా స్నేహితుడు అమర్‌నాథ్ ఘోష్ దారుణంగా హత్యకు గురయ్యాడు. మూడేళ్ల క్రితమే అతని తల్లి చనిపోయింది. చిన్నప్పుడే తండ్రిని కోల్పోయాడు. ఇప్పుడు అమర్ కూడా చనిపోయాడు. ఇప్పుడతని కుటుంబంలో ఎవరూ మిగలకుండా పోయారు. ఇప్పటి వరకూ ఎవరు చంపారన్న వివరాలు ఏమీ తెలియలేదు. కోల్‌కత్తాకి చెందిన అమర్‌నాథ్ చాలా గొప్ప డ్యాన్సర్. ప్రస్తుతం డ్యాన్స్‌లో పీహెచ్‌డీ చేస్తున్నాడు. ఈవినింగ్ వాక్ చేస్తుండగా కొందరు గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులు జరిపారని భట్టచటర్జీ తెలిపారు.

## లోక్‌సభ ఎన్నికలకు బిజెపి తొలిజాబితా

47 మంది యువకులు, 18 గిరిజన తెగల అభ్యర్థులు ఉన్నారు. పశ్చిమబెంగాల్ నుంచి 26 మంది అభ్యర్థులను ప్రకటించగా, మధ్యప్రదేశ్ నుంచి 24 స్థానాలు, గుజరాత్ నుంచి 15 స్థానాలు, రాజస్థాన్-15, కేరళ-12, తెలంగాణ-9 మంది, ఢిల్లీ-5, జమ్మూ-2, ఉత్తరాఖండ్-2, గోవా-1, త్రిపుర-1, అండమాన్ 1 స్థానానికి అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. ఎన్డీయేకు 400 సీట్ల లక్ష్యంగా బీజేపీ ముందుకు వెళ్తుందని, బీజేపీకి 370కి పైగా సీట్లు వస్తాయని ఈ సందర్భంగా తావడే, అర్జున్ పాండే ధీమా వ్యక్తం చేశారు. మళ్లీ మోదీ నేతృత్వంలోనే బీజేపీ ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నట్టు చెప్పారు. లోక్‌సభ ఎన్నికల అభ్యర్థుల జాబితాపై ఇన్నాళ్ల సస్పెన్స్‌కి తెర దించుతూ బీజేపీ ఫస్ట్ లిస్ట్‌ని విడుదల చేసింది. 195 అభ్యర్థులతో కూడిన ఈ జాబితాని వినోద్ తావడే విడుదల చేశారు. ఈ లిస్ట్‌లో మొత్తం 34 మంది మంత్రులున్నారు. 57 మంది ఓబీసీలకు అవకాశమిచ్చింది. అరుణాచల్ ప్రదేశ్ నుంచి కిరణ్ రిజిజు బరిలోకి దిగనున్నారు. ఉత్తర ఢిల్లీ నుంచి మనోజ్ తివారి పోటీ చేయనున్నారు. గుజరాత్‌లోని పోరుబందర్ నుంచి మన్‌సుఖ్ మాండవియ, అసోంలోని దిబ్రఘర్ నుంచి శర్వానంద్ సోనోవాలా పోటీ చేస్తారని వినోద్ తావడే వెల్లడించారు. జమ్ముకశ్మీర్‌లోని ఉదంపూర్ నుంచి జితేంద్ర సింగ్ పోటీ చేయనున్నారు. త్రిసూర్ నుంచి సురేశ్ గోపీ, పథనం తిట్ట నుంచి ఏకే ఆంటోని బరిలోకి దిగనున్నారు. మధ్యప్రదేశ్‌లోని గుణ నియోజకవర్గం నుంచి జ్యోతిరాదిత్య సింధియా, విదిశా నియోజకవర్గం నుంచి శివరాజ్ సింగ్ చౌహాన్ పోటీ చేయనున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి వారణాసి నుంచే బరిలోకి దిగనున్నారు. ఎప్పటిలాగే అమిత్ షా గుజరాత్‌లోని గాంధీనగర్ నుంచి పోటీ చేయనున్నారు. దాదాపు 15 రోజులుగా ఈ జాబితాపై మేధోమథనం చేస్తోంది అధిష్ఠానం. ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, అమిత్ షా ప్రత్యేకంగా సమావేశమయ్యారు. జాబితాని పూర్తిగా పరిశీలించి ఆ తరవాత ఆమోద ముద్ర వేశారు.

## శ్రీపాదరావు సేవలు మరువలేనివి: స్పీకర్

హైదరాబాద్,మార్చి2 : అసెంబ్లీ సమావేశాలపై స్పీకర్ గడ్డం ప్రసాద్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీలో దివంగత స్పీకర్ శ్రీపాద రావు జయంతి వేడుకల్లో స్పీకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పదేళ్ళలో శాసనసభ సరిగా నిర్వహించలేదన్నారు. ప్రజలకు శాసనసభలో ఏం అవుతుందో కూడా తెలియకపోయేదని అన్నారు. గత ప్రభుత్వం ప్రతిపక్షాలను మాట్లాడనివ్వలేదని విమర్శించారు. కొత్త ప్రభుత్వంలో శాసనసభలో డిబేట్ జరుగుతోందన్నారు. శాసనసభ డిబేట్లను కోట్లాది మంది చూస్తున్నారన్నారు. చిన్న పిల్లలు కూడా శాసనసభలో జరుగుతున్న సమావేశాలపై చర్చించుకుంటున్నారని స్పీకర్ గడ్డం ప్రసాద్ పేర్కొన్నారు. శ్రీపాదరావు గురించి మాట్లాడుతూ... శ్రీపాదరావు అసెంబ్లీలో ఉన్న సమయంలో తాను లేనందుకు బాధగా ఉంటుందన్నారు. శాసనసభ ఉన్నంత వరకు శ్రీపాద రావుని స్మరించుకుంటూనే ఉందామని స్పీకర్ చెప్పుకొచ్చారు.

# ఆ ఎంపిలకు రెడ్ కార్పెట్

నుండి వెంకటేష్ నేత బయటికి వచ్చారు. బీఆర్ఎస్ లో స్వేచ్ఛ లేదని అంతా నియంతృత్వమే అంటూ వాపోయారు. వెంకటేష్ మాదిరిగా ధైర్యం చేస్తూ మరో ఇద్దరి ఎంపీలు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బిజెపి గూటికి వెళ్లడం తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో కలకలం రేపింది. బీఆర్ఎస్ పార్టీలో చేరికలే తప్ప , బయటకు వెళ్లిన పెద్ద నాయకులులేరు. వెంకటేష్ నేతకాని మాదిరిగా ఒక సిట్టింగ్ ఎంపీ ధైర్యం చేసి బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భం లేదు. వెంకటేష్ తరువాత మహబూబ్నగర్ జిల్లా నాగర్ కర్నూల్ ఎంపీ రాములు తన పదవికి రాజీనామా చేస్తూ బిజెపిలో చేరారు. రాములు చేరిక గడిచిన 24 గంటల్లోపు జహీరాబాద్ ఎంపీ బి బి పాటిల్ సైతం టిఆర్ఎస్ కు గుడ్ బై చెప్పి.. రామనామ స్మరణ చేస్తున్న బిజెపిలో చేరారు .ఇక దేశంలో అధికారంలో ఉన్న బిజెపిలో ఇద్దరు ఎంపీలు చేరితే ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలో వెంకటేష్ చేరారు. దీంతో కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి నుండి వెంకటేష్ నేతకానికి టికెట్ అవకాశం ఇస్తుందన్న వాదనకు బలం పెరిగింది. ఎందుకంటే బిజెపిలో చేరిన రాములు కు బదులు ఆయన కొడుకు భరత్ కు టికెట్ ఇచ్చారు. జహీరాబాద్ ఎంపీగా బీబీ పాటిలు పేరు ఖరారు చేశారు .శనివారం ఆ ఇద్దరికి టికెట్ ఖరారు చేసినట్లు జాతీయ మీడియాలో వార్తలు వచ్చాయి .దీంతో కాంగ్రెస్ పార్టీ సైతం ఇక వెంకటేష్ కు పెద్దపెల్లి నుండి టికెట్ ఇస్తుందన్న ప్రచారానికి బలం చేకూరింది . పెద్దపల్లిలో కాంగ్రెస్ పార్టీకి బలమైన ఎమ్మెల్యేలు ఉన్నారు. ఏడుగురు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులు ఓడిపోగా, ఏడుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు విజయం సాధించారు. దీంతో కాంగ్రెస్ పార్టీలో టికెట్ల డిమాండ్ పెరిగింది. పెద్దపల్లి ఎం పి పోటీకి మంది ఆశావాహులు పోటీ పడుతున్నారు. అందులో ప్రధానంగా మాజీ ఎంపీ వివేక్ తనయుడు వంశీకృష్ణ .మాజీ మంత్రి చంద్రశేఖర్. మాజీ ఎంపీ సుగుణకుమారి. వీరే కాకుండా ఇంకో పది మంది యువతరం నాయకులు కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం పోటీ పడుతున్నారు .ఈ సమయంలో తెలంగాణలో ముగ్గురు టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆ పార్టీకి రాజీనామా చేయగా, ఇద్దరు బిజెపిలో చేరిన వారికి బిజెపి నాయకత్వం టికెట్లు ఖరారు చేసింది . ఒక రకంగా టిఆర్ఎస్ ని సావు దెబ్బ కొట్టడంలో తొలి పంజా సిట్టింగ్ ఎంపీ నేతకానిది అని చెప్పుకోవచ్చు. నేతకాని మాదిరిగా మరో ఇద్దరు సైతం టిఆర్ఎస్ కు రాజీనామా చేశారు. కానీ , ఆ ఇద్దరు బిజెపికి వెళ్లారు. బిజెపిలో చేరిన ఇద్దరికీ టికెట్ కన్ఫర్మ్ చేయడంతో ఇక కాంగ్రెస్ లో చేరిన వెంకటేష్ కు సైతం టికెట్ ఖాయమైన ట్టుగానే భావిస్తున్నారు. ఈ పరిణామాలన్నీ వెంకటేష్ నేతకానికి అనుకూలంగా మారుతూ వస్తున్నాయి. పెద్దపల్లి నియోజకవర్గంలోని మెజారిటీ సిట్టింగ్ ఎమ్మెల్యేలు వెంకటేష్ నేతకానికి మద్దతుగా నిలిచారని వినవస్తున్నది. కాగా, శనివారం జరిగిన శ్రీపాదరావు జయంతి వేడుకల్లో బొర్లకుంట రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు వెంటే కనిపించారు. అయితే పెద్దపల్లి నియోజక వర్గంలో ప్రజలకు అందుబాటులో లేని నేతగా , పెద్దగా పనితీరు లేని ఎంపీగా, కేవలం టిఆర్ ఎస్ నేతలను పొగిడే భజనపరుడిగా అపవాదు మూట కట్టుకున్న వెంకటేష్ నేతకు కాంగ్రెస్ టికెట్ ఇస్తుందా, లేదా అనేది తొందరలోనే తెలియనుంది.

## అంగన్‌వాడీల్లో సిసి కెమెరాల ఏర్పాటు

మంత్రి సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సంబంధిత శాఖ అధికారులు సమీక్షలో పాల్గొన్నారు. అంగన్వాడీల్లో గర్భిణీలు, బాలింతలకు సరైన పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం రేవంత్ ఆదేశించారు. అంగన్వాడీల్లో పౌష్టికాహారం దుర్వినియోగం జరగకుండా లబ్దిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అందుకోసం అంగన్వాడీ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, బయోమెట్రిక్ విధానం ఏర్పాటును పరిశీలించాలని సూచించారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాల నిర్మాణాలపై దృష్టిసారించాలని సీఎం రేవంత్ పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని భవన నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశించారు. జీహెచ్ఎంసీ పరిధిలో మొబైల్ అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటుపై అధ్యయనం చేయాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

## హెచ్1- బీ వీసా మరింత సులభతరం

ప్రపంచ వ్యాపంగా ఆయా కంపెనీలు తమ ప్రాజెక్టల నిమిత్తం ఉద్యోగుల్ని అమెరికాకు పంపిస్తుంటాయి. ఇందుకోసం ఉద్యోగులు హెచ్-1బీ వీసా తప్పని సరిగా ఉండాలి. ఇప్పుడు ఆ హెచ్-1బీ వీసా రిజిస్ట్రేషన్ ప్రాసెస్ వేగవంతం జరిగేలా చర్యలు తీసుకుంది జోబైడెన్ ప్రభుత్వం. ఇందులో భాగంగా మైయూఎస్‌సీఐఎస్‌లోని ఆర్గనైజేషనల్ అకౌంట్‌లో సంస్థలు పనిచేస్తున్న ఉద్యోగులు, లీగల్ అడ్వైజర్లు హెచ్1-బీ వీసా రిజిస్ట్రేషన్, హెచ్-1బీ పిటిషన్ ప్రాసెస్ చేయొచ్చు. జోబైడెన్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మైయూఎస్‌సీఐఎస్ ఈ కొత్త వీసా పద్దతి హెచ్-1బీ వీసా పిటిషనర్లకు వరంగా మారుతుందని వీసా నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ కొత్త వీసా ప్రాసెస్‌లో సంస్థలే హెచ్-1బీ ప్రాసెస్ చేసుకోవచ్చు.హెచ్-1బీ రిజిస్ట్రేషన్, పిటిషన్స్‌తో పాటు ఫారమ్ ఐ-907కి సంబంధించిన కార్యకలాపాల్ని చక్కబెట్టుకోవచ్చు. అంతేకాదు మైయూఎస్‌సీఐఎస్ ఉన్న డేటా ఆధారంగా అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ (డీహెచ్ఎస్) అధికారులు వలసదారుల అర్హతని బట్టి ఇచ్చే ఇమ్మిగ్రేషన్ ప్రయోజనాలు కల్పించాలా? వద్దా? అనే అంశాన్ని పరిగణలోకి తీసుకుంటారని యూఎస్‌సీఐఎస్ ఓ ప్రకటనలో తెలిపింది. మార్చి 2024 నుండి సంస్థలు హెచ్-1బీ ఎలక్ట్రానిక్ రిజిస్ట్రేషన్ ప్రాసెస్‌లో పాల్గొనడానికి కొత్త ఆర్గనైజేషనల్ అకౌంట్‌ను క్రియేట్ చేయాలి. 2025 ఆర్థిక సంవత్సరానికి హెచ్-1బీ పిటిషన్‌లను చేయాలనుకుంటున్న వారికి ఈ దశ చాలా అవసరం. ఇందులో కొత్త మొత్తాన్ని చెల్లించి వీసా ప్రీమియం ప్రాసెసింగ్ సర్వీసులు పొందవచ్చు. ఉదాహరణకు భారతీయులు అమెరికాలో ఏదైనా సంస్థలో పనిచేయాలనే వారికి హెచ్-1బీ వర్క్ పర్మిట్ తప్పని సరి. ఈ హెచ్-1బీ వీసా అప్లయ్ చేయడాన్ని హెచ్-1బీ రిజిస్ట్రేషన్ అంటారు. రిజిస్ట్రేషన్ పూర్తయిన తర్వాత ఎంపికైనా అభ్యర్థులకు తర్వాత జరిగే ప్రాసెస్‌ను హెచ్-1బీ పిటిషన్ అని అంటారు.

## యాదాద్రి కాదు..యాదగిరిగుట్టనే

హరీష్ కూడా బీజేపీలోకి పోతాడు. కాళేశ్వరం కట్టిన చీఫ్ డిజైనర్ కేసీఆర్ మేడిగడ్డ ఎందుకు పోలేదు?. కాళేశ్వరం పనికిరాదని ఎన్‌డీఎస్‌ఏ రిపోర్ట్ ఇచ్చింది. ప్రజలే కేసీఆర్‌ను నామరూపాలు లేకుండా చేశారు. ఎంపీ అభ్యర్థులపై అంతర్గత సర్వే జరుగుతోంది. భువనగిరి నుండి పోటీ చేయమని రాహుల్ గాంధీని కోరాను. భువనగిరి, ఖమ్మం, నల్గొండలో.. దక్షిణాదిలో టాప్ మెజార్టీ వస్తుంది. మోదీ కంటే రాహుల్ గాంధీ ఎక్కువ మెజారిటీతో గెలుస్తారని మంత్రి కోమటిరెడ్డి అన్నారు.యాదగిరిగుట్టను కేసీఆర్ సీఎం అయిన తర్వాత అభివృద్ధి చేశారు. యాదాద్రిగా పేరు మార్చారు. కానీ యాదగిరిగుట్టగానే ఎక్కువ మంది పిలుస్తున్నారు. అదేపేరు ఉండాలన్న డిమాండ్ చాలా కాలంగా ఉంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మరోసారి తెరపైకి వచ్చింది. యాదాద్రి పేరును మళ్లీ యాదగిరిగుట్టగా మారుస్తామని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య రెండు రోజుల కిందట ప్రకటించారు. సీఎం రేవంత్ రెడ్డి త్వరలోనే ఆలయాన్ని సందర్శిస్తారని చెప్పారు. ఆలయ అభివృద్ధిపై రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పుకొచ్చారు. నెల రోజుల్లోగా సమీక్ష సమావేశం నిర్వహిస్తామని అయిలయ్య వెల్లడించారు. క్షేత్రానికి పూర్వం నుంచి ఉన్న పేరును మార్చడం సరికాదన్న అయిలయ్య.. తిరిగి యాదగిరిగుట్టగా పేరు మార్చే ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. అయితే యాదగిరిగుట్టగా ఉన్న పేరును మాజీ సీఎం కేసీఆర్ యాదాద్రిగా మారుస్తూ గతంలో నిర్ణయం తీసుకున్నారు. తిరుమల వెంకన్న ఆలయం స్థాయిలో ఈ ఆలయాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచనతో యాదాద్రి అని నామకరణం చేస్తూ.. ఆలయాన్ని పునర్నిర్మించాలని నిర్ణయించి నప్పుడు ప్రకటించారు. యాదాద్రి పేరును చినజీయర్ స్వామి సూచించారనే ప్రచారం కూడా జరిగింది. అయితే ఆ తర్వాత యాదాద్రిని తిరిగి యాదగిరిగుట్టగా మారుస్తారనే వార్తలు వచ్చాయి. క్షేత్ర పర్యటనకు అప్పట్లో సీఎంగా ఉన్న కేసీఆర్ వచ్చిన సమయంలో యాదగిరిగుట్ట అనే పేరుతోనే ముఖ్యమంత్రి కార్యాలయం ప్రకటనలు విడుదల చేసింది. దీంతో గుడి పేరును తిరిగి యాదగిరిగుట్టగా మారుస్తున్నారనే వార్తలు వచ్చాయి. అయితే దానిపై ఎలాంటి ఉత్తర్వులు వెలువడలేదు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారిక నిర్ణయం తీసుకుని జీవో విడుదల చేసే అవకాశం ఉంది. యాదాద్రి కాదు ఇకపై యాదగిరిగుట్టగా పిలువబుడుతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. యాదాద్రి పేరును యాదగిరి గుట్టగా మారుస్తూ త్వరలోనే జీఓ విడుదల చేస్తామని కోమటిరెడ్డి వెల్లడించారు.

## జననేత సేవల్ని ప్రజాప్రభుత్వం గుర్తించింది

డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ల దృష్టికి తీసుకు వెళ్ళినట్లు చెప్పారు. వారి కోరికను అంగీకరించిన ప్రభుత్వం శ్రీపాద జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సహచర మంత్రులు, ప్రభుత్వం తరఫున అధికారికంగా జయంతి వేడుకలు నిర్వహించాలని కోరిన ప్రతిఒక్కరికీ శ్రీధర్ బాబు కృతజ్ఞతలు తెలిపారు. మంథని ప్రాంత ప్రజల ఆశీర్వాదం మేరకు తనకు మరోసారి శాసనసభ్యుడిగా అవకాశం కలిగిందని, తమ నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే లు మంత్రివర్గంలో తనకు స్థానం కల్పించి సొంత గడ్డకు మరింత సేవ చేసే అవకాశం కల్పించారని తెలిపారు. విద్య, వైద్యం, ఉపాధి పరంగా మంథని ప్రాంతంలో నివసించే అనేక మందికి మేలు చేయాలనే ఉద్దేశంతో తనకు అందించిన అవకాశాన్ని సంపూర్ణంగా వినియోగించు కుంటానని బాబు తెలిపారు. తన శక్తి మేరకు కృషి చేసి మంథని ప్రాంత మరింత అభివృద్ధికి కృషిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు. మంథని రైతులకు సాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలనేది తన నాన్న లక్ష్యమని, దానిని నెరవేర్చే దిశగా స్థానికంగా చిన్న లిఫ్ట్ ఏర్పాటు చేయాలని, కాళేశ్వరం ప్రాజెక్టులో ఆ లిఫ్ట్ లేకపోవడంతో ఈ ప్రాంత ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన తెలిపారు. మంథని ప్రాంత రైతుల ప్రయోజనార్థం వేగవంతంగా అవసరమైన లిఫ్ట్ ఏర్పాటు చేసి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఎస్సారెస్పీ నీరు చివరి ఆయకట్టు వరకు రాకపోవడంతో ఇబ్బందులు వస్తున్నాయని, పైన ఉన్న రైతులు నీరు వాడుతున్నారని, దీనివల్ల చివరి రైతులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. దీనిని నివారించే దిశగా అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని, ప్రతి రైతుకు అవసరమైన మేర సాగునీరు అందించాలని, నీటి దుర్వినియోగం జరగకుండా చూడాలని మంత్రి అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. స్వర్గీయ శ్రీపాద రావు ఆలోచనల మేరకు మంథని నుంచి శివారం వరకు రూ 125 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసుకున్న అనంతరం మంథని పట్టణం వాణిజ్యపరంగా మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రజా సంక్షేమం అభివృద్ధి దిశగా పాలన సాగిస్తున్న ప్రభుత్వం పట్ల సంఘవిద్రోహులు చేసే అసత్య ప్రచారాలకు చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని. చట్టాన్ని మీరే ప్రతి ఒక్కరిపై పార్టీలకతీతంగా చర్యలు తీసుకుంటామని, ఎవరిని ఉపేక్షించమని మంత్రి హెచ్చరించారు. అనంతరం రావుల చెరువు వద్ద ఉన్న శ్రీపాదరావు విగ్రహానికి మంత్రి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అటుపై యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు దుప్పట్లు పంపిణీ చేశారు. మంథనిలోని సామాజిక ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్, ఏడిఓ తూము రవీందర్ పటేల్, మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, ఎంపీపీ కొండ శంకర్, వైస్ ఎంపీపీ స్వరూప రెడ్డి, మంథని మండల అధ్యక్షులు ఐలి ప్రసాద్, మాజీ ఉపసర్పంచ్ ఇనుముల సతీష్, ఓడ్నాల శ్రీనివాసు అజీమ్ ఖాన్, ముసుకుల సురేందర్ రెడ్డి, శశి భుషన్ కాచే, బొబ్బిలి శ్రీధర్, జనగామ నర్సింగరావు, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు,ఆయా విభాగాల అధికారులు, పార్టీ ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఫోన్ కాల్‌తో ప్రాణాలు దక్కాయి

### రామేశ్వర్ కేఫ్ ఘటనపై టెక్కీ వివరణ

బెంగళూరు,మార్చి2 : దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన బెంగళూరులోని రామేశ్వరం కేఫ్ బాంబు పేలుడు ఘటన నుంచి ఓ టెక్కీ అనూహ్యంగా బయటపడ్డాడు. ఈ విషయాన్ని అతనే స్వయంగా చెప్పాడు. అమ్మచేసిన ఒక ఫోన్ కాల్ తనను కాపాడిందని కుమార్ అలంకృత్ అనే సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ తెలిపాడు. ఆ ఫోన్ కాల్ తనకు తల్లి నుంచి వచ్చిందని.. పేలుడు సంభవించడానికి కొన్ని సెకన్ల ముందే తాను ఆ కాల్‌ను స్వీకరించడానికి బయటకు వచ్చానని అతను పేర్కొన్నాడు. ఈ పరిణామంతో తల్లి ఒక దేవత అనే విషయం నిరూపితమైందని ఆ టెక్కీ ఒక మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు. తొలుత తాను గ్యాస్ సిలిండర్ పేలిందేమోనని భావించానని అన్నాడు. అనంతరం బాంబు పేలుడు అని తెలిసి షాక్‌కు గురయ్యానని, తల్లి నుంచి ఫోన్ కాల్ రావడం వల్లే తాను ఆ సంఘటన నుంచి తప్పించుకోగలిగానని పేర్కొన్నాడు. ఇదిలావుండగా.. శుక్రవారం ఈ పేలుడు సంభవించడానికి కొన్ని నిమిషాల ముందు రామేశ్వరం కేఫ్ ప్రాంగణంలో ఒక వ్యక్తి బ్యాగ్‌తో వెళ్తున్న దృశ్యాలు సీసీటీవీ ఫుటేజీలో రికార్డ్ అయ్యాయి. టైమర్ ఆన్ చేసి, అక్కడి నుంచి వెళ్లిపోయాడు. అనుమానితుడితో పాటు కనిపించిన మరో వ్యక్తిని పోలీసులు ఇప్పటికే అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. ప్రధాన నిందితుడు మాత్రం.. తన ముఖానికి ముసుగు, గ్లాసెస్.. తలకు క్యాప్ పెట్టుకొని కెమెరాలకు చిక్కాడు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టిన పోలీసులు.. ప్రధాన నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## రైతు భీమాలో మరో గోల్ మాల్

ఇలా వసుళ్లు చేస్తున్న సొమ్ములో నుంచి అక్రమాలకు వెన్నుదన్నుగా నిలుస్తున్న కొందరు ఆ శాఖలోని అధికారులకు సహితం వంచిపేడుతున్నట్లు తెలుస్తోంది. జిల్లాలోని దామరగిద్ద, మద్దురు మండలాల్లో పనిచేస్తున్న ఓ ఇద్దరు ఏఈఓలు ఈ తతంగం నడిపిస్తున్నట్లు తెలుస్తోంది. ఆ ఇద్దరు ఏఈఓలు పనిచేస్తున్న క్లస్టర్లలో తప్పుడు పత్రాలతో రైతుబీమా సొమ్మును స్వాహా చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ క్లస్టర్లపై పూర్తి స్థాయిలో విచారణ చేపడితే అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. అంతేకాకుండా ఈ ఇద్దరు ఏఈఓలు రైతుబీమా పరిహారం కోసం జిల్లా కార్యాలయానికి వచ్చిన లబ్దిదారుల వివరాలు సేకరించి రైతు బీమా పైరవీలు చేస్తామంటూ కొందరు రైతుబీమా లబ్దిదారుల నుంచి రూ.50వేల నుంచి లక్ష వరకు వసుళ్లు చేస్తున్నట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. రైతుబీమా ప్రారంభ ఏడాది 2018 నుంచి ఇప్పటి వరకు ఇలాంటి వ్యవహారాలనే నడుపుతున్నట్లు ఆయా మండలాల ప్రజల నుంచి ఆరోపణలు వస్తున్నాయి. హైదరాబాద్ లోని కొందరు ఎన్ఐసీ అధికారులు ఇందుకు సహకరిస్తున్నరనే ఆరోపణలు లేకపోలేదు. వీటిపై పూర్తిస్థాయి విచారణ జరిపించి అక్రమార్కుల నుంచి సొమ్మును రికవరి చేయాలని రైతన్నలు డిమాండ్ చేస్తున్నారు.

### ఆ అధికారి ఎవరు ?

తప్పుడు పత్రాలతో రైతుబీమా సొమ్మును కాజేసేందుకు పూనుకున్న కొందరు అక్రమార్కులకు జిల్లా వ్యవసాయాధికారి కార్యాలయంలోని ఒక్కరిద్దరు అధికారులు పూర్తి సహకారం అందిస్తున్నట్లు తెలుస్తోంది. రైతుబీమా పరిహరం కోసం వచ్చే దరఖాస్తుదారుల వివరాలను సదరు అధికారులు పైరవీకారుల చేతికి ఇస్తూ అక్రమాలకు ఇక్కడి నుంచే బీజం వేస్తున్నట్లు తెలుస్తోంది. ఇలా సమాచారం పొందిన అర్కమార్కుల లబ్దిదారుల దగ్గరకు వెళ్లి తాము రైతుబీమా పైరవీలు చేస్తామంటూ డబ్బులు వసుళ్లు చేస్తున్న పరిస్థితులు ఏర్పాడ్డయి. ఈ ఇద్దరు ఏఈఓలకే కాక మరికొందరి ఏఈఓల పాత్ర ఉన్నట్లు తెలుస్తోంది. వారిపై ఇప్పటికే బదిలీవేటు వేసినా వారిలో మార్పురాలేదనే ఆరోపణలు ఉన్నాయి.

## నిమిషం.. సడలింపు

అంతేకాదు ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చినా.. అనుమతించాలని ఇంటర్ బోర్డు జిల్లా అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్‌లను ఆదేశించింది. దీంతో ఆలస్యంగా వచ్చే వారిని అనుమతించాలని ఇంటర్ విద్యాబోర్డు నిర్ణయించినట్లు తెలుస్తోంది.

## కాళేశ్వరంలో అవినీతి అక్రమాలు నిజం

పట్టిస్తుందని ఆరోపించారు. ఇచ్చిన మాట మేరకు వంద రోజుల్లో 6 గ్యారంటీల ను అమలు చేసి తీరాల్సిన బాధ్యత కాంగ్రెస్ పై ఉందన్నారు బండి సంజయ్. తెల్ల రేషన్ కార్డు ఉన్నా.. రూ.500లకు గ్యాస్ సిలిండర్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలులో కోత పెడుతున్నారని.. రాష్ట్రంలో 90 లక్షల రేషన్ కార్డు కుటుంబాలుంటే.. 50 లక్షల కుటుంబాలకు కోత పెట్టడం అన్యాయమన్నారు. వినీతిని కప్పిపుచ్చుకునేందుకు బీఆర్ఎస్ సైతం.. 6 గ్యారంటీల హామీల అమలు కోసం నిలదీయలేక పోతోందని అన్నారు. హైదరాబాద్ నుండి కరీంనగర్, రామగుండం రహదారిపై ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి కేంద్రం రక్షణ భూములివ్వడం హర్షణీయమని సంజయ్ అన్నారు. రాజకీయాలను పక్కనపెట్టి అభివృద్ధిపై దృష్టి పెడితే కేంద్రం ఏ విధంగా సహకరిస్తుందో.. ఇదే నిదర్శనమన్నారు. గత బీఆర్ఎస్ సర్కార్.. కేంద్రాన్ని తిట్టడానికే పరిమితమైందే తప్ప ఏనాడూ అభివృద్ధిపై దృష్టి పెట్టలేదన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా..కాంగ్రెస్ ఆరోపణలకే పరిమితమైతే తెలంగాణ ప్రజలు నష్టపోతారన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం పూర్తిగా సహకరించేందుకు సిద్ధంగా ఉందని.. 10 ఏళ్లలో తెలంగాణలో దాదాపు రూ.10 లక్షల కోట్లకుపైగా నిధులిచ్చిందని బండి సంజయ్ చెప్పారు. కేంద్రంలో మోదీని మళ్లీ ప్రధానిని చేస్తేనే శక్తివంతమైన భారత్ రూపుదిద్దుకుంటుందన్నారు. దేశవ్యాప్తంగా బీజేపీకి 350కిపైగా ఎంపీ సీట్లు వస్తాయన్నారు. తెలంగాణలో 17కు 17 ఎంపీ సీట్లు గెలుచుకుంటామనే నమ్మకం ఉందని సంజయ్ చెప్పారు.

## మల్లరెడ్డికి అధికారుల షాక్

### అక్రమంగా వేసిన రోడ్డు తొలగింపు

హైదరాబాద్,మార్చి2 : బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డికి షాక్ తగిలింది. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో హెచ్ఎండీఏ లేఔట్ లో మల్లారెడ్డి వేసిన రోడ్డును అధికారులు తొలగించారు. 2,500 గజాల భూమిని ఆక్రమించి ఈ రోడ్డును నిర్మించారు. తన కాలేజీ కోసం మల్లారెడ్డి ఈ రోడ్డును నిర్మించుకున్నారు. అయితే, ఈ వ్యవహారంపై గతంలో ఎంపీగా ఉన్న సమయంలో రేవంత్ రెడ్డి అధికారులకు ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి, రేవంత్ సీఎం అయిన తర్వాత ఈ అంశం మరోసారి తెరపైకి వచ్చింది. మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఆదేశాలతో హెచ్ఎండీఏ లేఔట్ లో మల్లారెడ్డి వేసిన రోడ్డును ఈరోజు అధికారులు తొలగించారు.

## రెండో విడత గొర్రెల పంపిణీనీ
# నగదు బదిలీ ద్వారా పంపిణీ చేయాలి

- జీఎంపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం అశోక్
- తొర్రూరు జీఎంపీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డికి వినతి పత్రం



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి (తొర్రూరు) మార్చి 02 (నినాదం న్యూస్):** ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా రెండో విడత గొర్రెల పంపిణీని నగదు బదిలీ ద్వారా అమలు చేయాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం (జిఎంపిఎస్) మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తొర్రూరు మండల కేంద్రంలో పాలకుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు యశస్వినిరెడ్డికి జిఎంపిఎస్ తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో రెండో విడత గొర్రెల పంపిణీనీ నగదు బదిలీ ద్వారా పంపిణీ చేయాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా బొల్లం అశోక్ మాట్లాడుతూ, రాష్ట్రంలో 80వేల మంది గొల్ల కురుమలు డీడీలు తీసి సంవత్సరాలు గడుస్తున్నా కూడా ఇప్పటి వరకు గొర్రెలు పంపిణీ చేయకపోవడం పై ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఒక్క డీడీకి 43,750 రూపాయలు చొప్పున డీడీలు తీసి గొల్ల కురుమలు అప్పుల పాలయ్యారని గత ప్రభుత్వం వారిని పట్టుకున్న పట్టించుకున్న పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తంచేశారు. డీడీలు కట్టడానికి మిత్తిలకు తెచ్చి బంగారం కుదవపెట్టి గొల్ల కురుమలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కట్టిన డబ్బులకు మిత్తిలు పెరుగుతున్నాయి తప్ప గొర్రెలు పంపిణీ చేస్తామని మాత్రం ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. అనేక దఫాలుగా అధికారులను కలిసినప్పటికీ ప్రయోజనం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. డీడీలు కట్టిన వారు అప్లికేషన్ పెట్టుకోండి డబ్బులు రిటన్ ఇస్తామని చెప్తున్నారు. డబ్బులు కట్టి సంవత్సరలు గడుస్తున్నాయి. వాటికి మిత్తిలు చాలా పెరిగాయి. ఇప్పుడు డబ్బులు రిటన్ ఇస్తే గొల్ల కురుమల ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండో విడత మిగిలిన గొల్ల కురుమల అందరికీ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా రెండు లక్షల రూపాయలతో ఎలాంటి అవకతవకలు లేకుండా నగదు బదిలీ ద్వారా పథకాన్ని అమలు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి స్పందించి మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బసనబోయిన వినోద్, మహేష్, రాజేష్, సర్వి నాగరాజు, బొమ్మనబోయిన కొమరయ్య, బొల్లం నరేష్, నూకల మణి, చిన్నాల మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి పొంగులేటి ఔదార్యానికి కృతజ్ఞతలు తెలుపుకున్న బాధితుడు



**పాలేరు మార్చి 2 (నినాదం న్యూస్):** సరిగ్గా రెండు నెలల క్రితం (జనవరి 2న) తిరుమలాయపాలెంలో ప్రజాపాలన సభ ముగించుకుని మంత్రి పొంగులేటి ఖమ్మం వస్తున్న సమయంలో ఖమ్మం రూరల్ మండలం చింతపల్లి వద్ద వరంగల్ - ఖమ్మం ప్రధాన రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. గమనించిన మంత్రి హుటహుటిన తన కాన్వాయ్ ను ఆపి ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఓ వ్యక్తికి ధైర్యం చెప్పారు. అనంతరం 108 ద్వారా ఖమ్మంలోని తన కిమ్స్ ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స అందించేందుకు చొరవ చూపారు. ప్రస్తుతం తీవ్రగాయాల బారి నుంచి కోలుకున్న ఆ వ్యక్తి కుటుంబ సమేతంగా రెండు రోజుల క్రితం ఖమ్మం పర్యటనకు వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని క్యాంపు కార్యాలయంలో కలిసి తన పట్ల చూపిన ఔదార్యానికి కృతజ్ఞతలు తెలుపుకున్నాడు. ఆరోగ్యం సరిగ్గా చూసుకోవాలని బాధితుడికి మంత్రి పొంగులేటి సూచించారు. ఎల్లవేళలా ఆపదలో అండగా ఉంటాననే భరోసా కూడా ఇచ్చారు.

### బైక్ పై తిరుగుతు ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న పోంగులేటి ప్రసాద్ రెడ్డి



**పాలేరు మార్చి 2 (నినాదం న్యూస్):** నేలకొండపల్లి మండలం లో కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి నేరుగా తమ పార్టీ నాయకులు, కార్యకర్తల ఇళ్ల వద్దకే వెళ్లి వారి బాగోగులు తెలుసుకుంటూ,శనివారం తన పర్యటన వివిధ గ్రామాల్లో కొనసాగించారు. భైరవుని పల్లిలో ద్విచక్ర వాహనంపై తిరిగుతూ..అందరినీ పలకరిస్తూ..ముందుకు సాగారు. నూక పెద్ద నరసయ్య, రేపాల మురళీ కృష్ణ, పెద్దపాక వెంకటేశ్వర్లు, సీపీఐ నాయకులు కనకబండి సీతారాములు, వోర్సు పమీలను పరామర్శించారు. పాలెబోయిన రామారావు, కనకపాటి గోవిందరావు నివాసాలకు వెళ్లి నూతన జంట లను ఆశీర్వదించారు. గువ్వల గూడెం లో ఆత్మీయ సమావేశం కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్ పార్టీ శ్రేణులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు,ఈ కార్యక్రమానికి పొంగులేటి ప్రసాద్ రెడ్డి హాజర య్యారు. పొంగులేటి శీనన్న నేతృత్వంలో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక నిధులు కేటాయిం చారని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పొంగులేటి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతు, ఏ సమస్య వచ్చినా నేరుగా వచ్చి కలిసి తమ సమస్యలు చెప్పు కోవచ్చని అభయం ఇచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### నాడు గృహిణి,నేడు ప్రజా ప్రతినిధి... రేపు ప్రభుత్వ ఉపాధ్యాయులు

- గురుకుల ఉపాధ్యాయురాలుగా ఎంపికైన ఎంపీటీసీ
- వివాహ అనంతరం భర్త సహాయ సహకారాలతో చదువు కొనసాగించిన ఇందిర
- ఉద్యోగాన్వేషణలో ఉన్న యువతీ యువతులకు ఈమెనే ఆదర్శం...
- చదువుకు కులం, పేదరికం అడ్డు కాదని నిరూపించిన మహిళ

**మునగాల,మార్చి2 (నినాదం న్యూస్):** ఇంటిపట్టున ఉంటూ... ఇంట్లో పనులు చేసుకుంటూ, ఇద్దరు పిల్లలని చూసుకుంటూ... కుటుంబ బాధ్యతలను గృహిణిగా పంచుకుంటూ .... అనంతరం 2011లో ప్రజా ప్రతినిధిగా (ఎంపీటీసీ).... నేడు ప్రభుత్వ గురుకుల విద్యాలయంలో ఉపాధ్యాయురాలుగా ఎంపికై ఉద్యోగాన్వేషన్లో ఉన్న యువతీ యువకులకు ఆదర్శంగా నిలిచింది మునగాల మండలానికి చెందిన ఓ మహిళ.... పూర్తి వివరాల్లోకెళితే మునగాల మండల పరిధిలోని ముకుందాపురం గ్రామానికి చెందిన నూకమల్ల ఇందిర (జెట్టి ఇందిరమ్మ) శుక్రవారం ప్రభుత్వం విడుదల చేసిన గురుకుల టిజిటి పరీక్ష ఫలితాలలో నెగ్గి ఉపాధ్యాయురాలుగా ఎంపికైంది. ఈమెది స్వస్థలం మునగాల మండల పరిధిలోని వెంకట్రామాపురం. 2011లో ముకుందాపురం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన నూకమల్ల రామకృష్ణతో వివాహం జరిగింది. వివాహ సమయంలో ఆమె విద్యార్హత కేవలం ఇంటర్మీడియట్ మాత్రమే.... వివాహనంతరం భర్త రామకృష్ణ సహకారాలతో టిటిసి,డిగ్రీ, బీఈడీ,ఎమ్మెస్సీ(మాథ్స్) పూర్తి చేసింది. 2019లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో ముకుందాపురం ఎంపీటీసీగా టిఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి ప్రజా ప్రతినిధిగా గ్రామ సమస్యలపై అహర్నిశలు కృషి చేస్తూ... గ్రామ ప్రజలకు తలలో నాలుకల మెలుగుతూనే.... ప్రభుత్వ ఉద్యోగం కోసం ప్రయత్నాలు మొదలు పెట్టింది. అటు గృహిణిగా, ఇటు ప్రజా ప్రతినిధిగా ఉంటూ గురుకుల టీజీటీ పరీక్షకు సన్నద్ధం అయ్యింది. ప్రభుత్వ ఉద్యోగాన్వేషణ, ఆమెకున్న కష్టపడేతత్వం,నిరంతర కృషి ఫలితంగా గురుకుల విద్యాలయాలలో శుక్రవారం ప్రభుత్వం విడుదల చేసిన ఉపాధ్యాయ నియామక ఫలితాలలో ఇందిరమ్మ టీజిటి ఉపాధ్యాయురాలుగా ఎంపికైంది. ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఇందిరమ్మను గ్రామస్తులు, పలువురు ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు అభినందిస్తూ ఉద్యోగాన్వేషన్లో ఉన్న యువతీ యువకులు ఇందిరమ్మను ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని సూచించారు.

# దేశం గర్వించదగ్గ గొప్ప నాయకులు పీవీ నర్సింహారావు

## తలసాని శ్రీనివాస్ యాదవ్

**హైదరాబాద్:** దేశం గర్వించదగ్గ గొప్ప నాయకులు మాజీ ప్రధానమంత్రి పీవీ నర్సింహా రావు అని సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఇటీవల పీవీ నర్సింహా రావుకు భారతరత్న ప్రకటించిన సందర్భంగా శనివారం బేగంపేటలోని పీవీ నర్సింహారావు భవన్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా పీవీ నర్సింహా రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పీవీ ఫోటో ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. పీవీ నర్సింహారావుకు భారతరత్న ప్రకటించడం దేశానికే గర్వకారణం అన్నారు. పీవీ నర్సింహా రావుకు భారతరత్న ప్రకటించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. దేశానికి చేసిన సేవలకు గుర్తింపుగా లభించిన గౌరవం భారతరత్న అని పేర్కొన్నారు. మంత్రిగా, ముఖ్యమంత్రిగా, ప్రధానిగా ఎంతో విశేషమైన సేవలు అందించారని గుర్తుచేశారు. ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చి దేశాన్ని అభివృద్ధి అభివృద్ధిలోకి తీసుకొచ్చిన ఘనత కూడా పీవీకే దక్కుతుందన్నారు. బహుముఖ ప్రజ్ఞాశాలిగా ప్రశంసలు అందుకున్నారని తెలిపారు.దేశ ప్రధానమంత్రిగా పని చేసిన ఏకైక తెలుగు వ్యక్తి కూడా పీవీ నర్సింహా రావు అన్నారు. దేశంలో 17 భాషలు మాట్లాడ గలిగే ఒకే ఒక్కరు పీవీ అన్నారు. విద్య, ఉద్యోగ, వైద్య రంగాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని తెలిపారు. తన పరిపాలన దక్షతతో ప్రపంచ దేశాలలో భారతదేశ ఖ్యాతిని చాటి చెప్పారని, అలాంటి మహనీయుడికి భారతరత్న ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని తాము అనేక సార్లు డిమాండ్ చేసిన విషయాన్ని గుర్తుచేశారు. కేసీఆర్ ప్రభుత్వం కూడా నర్సింహా రావు శతజయంతిని సంవత్సరం పాటు ఎంతో గొప్పగా నిర్వహించి విగ్రహాన్ని ఏర్పాటు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా తెలిపారు. మరణించిన తర్వాత కూడా ప్రజల మనసుల్లో కొందరు మాత్రమే నిలిచిపోతారని, అందులో పీవీ నర్సింహారావు ముందు వరుసలో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పీవీ కుమార్తె, ఎమ్మెల్సీ సురభి వాణిదేవి, పీవీ కుమారుడు ప్రభాకర్ రావు, కార్పొరేటర్ టి.మహేశ్వరి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఆయాచితం శ్రీధర్, శేఖర్, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, శ్రీహరి, శేఖర్, ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# పంజాబ్‌లో ఆప్ కార్యకర్త దారుణ హత్య

అమృత్‌సర్ : పంజాబ్‌లో అధికార పార్టీ ఆప్‌కు చెందిన ఓ కార్యకర్తను గుర్తు తెలియని దుండగులు దారుణంగా హత్య చేశారు. ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్త గురుప్రీత్ సింగ్‌పై శుక్రవారం (మార్చి 1) పంజాబ్‌లోని తరన్ తరన్‌లో గుర్తు తెలియని దుండగులు కాల్పులు జరిపారు. గుర్‌ప్రీత్ సింగ్ అలియాస్ గోపీ చోహల్ కోర్టు కేసు విషయమై కపుర్తలా వైపు కారులో వెళ్తుండగా.. ఒక్కసారిగా దుండగులు బుల్లెట్ల వర్షం కురిపించారు. ఈ ఘటన గోయిండ్వాల్ సాహిబ్ రైల్వే క్రాసింగ్ వద్ద జరిగింది. దాడిలో గురుప్రీత్ సింగ్ అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు. కోర్టుకు బయల్దేరిని గుర్‌ప్రీత్ సింగ్ కారును దుండగులు వెంబడించారు. ముగ్గురు వ్యక్తులు మరో కారులో ఆయనను ఫాలో చేశారు. సింగ్ ఫతేబాద్, గోయిండ్వాల్ సాహిబ్ మధ్యలోని రైల్వే క్రాసింగ్ వద్ద గురుప్రీత్ సింగ్ కారు ఆపు చేయగానే దుండగులు కూడా అతని కారు వెనకే తమ కారును కూడా ఆపారు. ఆనంతరం అతడిపైకి ఐదు సార్లు విచక్షణారహితంగా కాల్పులకు తెగబడి, అనంతరం పరారైనట్లు అక్కడి స్థానిక మీడియా సంస్థలు వెల్లడించాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకోగా కారులో ఉన్న గుర్‌ప్రీత్ సింగ్ అప్పటికే చనిపోయినట్లు గుర్తించారు. దుండగులను పట్టుకునేందుకు పలు బృందాలను ఏర్పాటు చేశామని, ముమ్మర గాలింపు చర్యలు చేపట్టినట్లు ఓ పోలీస్ అధికారి తెలిపారు. శత్రుత్వాల వల్ల హత్య జరిగిందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని అధికారి తెలిపారు. కాగా %ూూ్రా% కహదూర్ సాహిబ్ ఎమ్మెల్యే మంజీందర్ సింగ్ లాల్‌పురాకు మృతుడు గుర్‌ప్రీత్ సింగ్ సన్నిహితుడు. చోలా చోహ్లా సాహిబ్ బ్లాక్‌కు ఆయన ఇటీవల ఆహార సరఫరా ఇంచార్జ్‌గా నియమితులయ్యారు. ఇంతలో ఆయన హత్యకు గురికావడంతో స్థానికంగా కలకలం రేగింది. ఇదే మాదిరి ఈ ఏడాది జనవరి 15న కూడా మరో ఆప్ నేత హత్యకు గురయ్యాడు. తరన్ తరణ్ జిల్లాలోని ఝబల్ ప్రాంతంలోని సెలూన్‌లో మరో స్థానిక ఆప్ నాయకుడు సోనూ చీమాను గుర్తు తెలియని వ్యక్తులు తుపాకులతో కాల్చి చంపారు.

# వైభవంగా చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు



**మహేశ్వరం, మార్చి 2 (నినాదం న్యూస్)** పాతబస్తీ చెన్నరాయణగుట్ట( కేశవగిరి)పై వెలసిన స్వయంభుః శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి వార్షిక బ్రహ్మోత్స వాలు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ జుర్కి సంతోషిరాణి రాజేందర్ కుమార్ ఆధ్వర్యంలో స్వామి వారి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... భక్తులందరూ భక్తిశ్రద్ధలతో పూజించాలన్నారు. పాలక మండలి సభ్యుల, గుట్ట ప్రజల సహ కారంతో ఐదు రోజులు ఉత్సవాలను అత్యంత వైభవంగా శనివారం ధ్వజారోహణ, దివ్య ప్రబంధ పారాయణంతో ఉత్సవాలు ప్రారంభమవు తాయన్నారు. మూడవ తేదీ ఆదివారం హయగ్రీవ హెూమం, స్వామివార్ల ఎదుర్కోళు ,, నాల్గవ తేదీ సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు స్వామివార్ల తిరుకల్యాణ మహెూత్సవం, అన్నదానం, రాత్రి 8గంటలకు ఉత్సవ విగ్రహాల ఊరేగింపు, ఐదవ తేదీ మంగళవారం సుదర్శన నారసింహా హవనం, పూర్ణాహుతి, మూర్తి మంత్ర హవనం, గోష్టి, ఆరవ తేదీ బుధవారం మహాపూర్ణాహుతి, చక్రతీర్థం, ధ్వజావరోహణ తదితర పూజా కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ సంవత్సరం శ్రీశైలం రోడ్డుపై గల దర్శన మండపంలో గరుఢ ఆళ్వారు శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసినట్లు వివరించారు. గుట్ట, నగర ప్రజలు స్వామి బ్రహ్మోత్సవాలలో అధిక సంఖ్యలో పాల్గొని ఆ లక్ష్మీచె న్నకేశవుల అనుగ్రహానికి పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానార్చకులు,భక్తులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న ధరణి దరఖాస్తుల పరిశీలన



**భీమదేవరపల్లి మార్చి 02 (నినాదం న్యూస్):** రాష్ట్రంలో ధరణి సమస్యల పరిష్కారం కోసం మార్చి 1 నుండి 9వ తేదీ వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్న నేపథ్యంలో భీమదేవరపల్లి మండల రెవెన్యూ అధికారులు మండలంలోని ధరణి దరఖాస్తుల పరిశీలనలో నిమగ్నమై ఉన్నారు. రెవిన్యూ శాఖ ధరణి పోర్టల్ కు సంబంధించి గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పులను సరిదిద్దుకునేందుకు ఈ ప్రత్యేక డ్రైవ్ ద్వారా ధరణిలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను క్లియర్ చేసి రైతులకు వెసులుబాటు కల్పించనున్నారు. శుక్రవారం మండలంలో మొదలైన ప్రత్యేక డ్రైవ్ లో 164 దరఖాస్తులను పరిశీలించారు. శనివారం తహశీల్దార్ ప్రవీణ్ కుమార్ ముల్కనూరులో 39 దరఖాస్తులను, డిప్యూటీ తహసిల్దార్ సూర్య కొత్తకొండ లో 34 దరఖాస్తులను, రెవెన్యూ ఇన్స్పెక్టర్ నరసింహా రత్నగిరిలో 6 దరఖాస్తులను పరిశీలించి విచారణ జరిపారు. రెండు రోజులుగా మండలంలో కొనసాగుతున్న ప్రత్యేక డ్రైవ్ లో ఇప్పటివరకు 243 ధరణి పెండింగ్ దరఖాస్తులను పరిశీలించినట్లు అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ధరణి దరఖాస్తుల పరిశీలనను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## రేషన్ కార్డుల కోసం ఎదురు చూపులేనా!
# కొత్త రేషన్ కార్డులు ఎప్పుడో..?

- 6 గ్యారెంటీల లబ్ధికి రేషన్ కార్డు మెలిక
- అనర్హుల రేషన్ కార్డ్‌ల తీసివేతలు ఎప్పుడు...?
- మార్పులు, చేర్పులకు ఎదురుచూపులు...



**మునగాల, మార్చి 2 (నినాదం న్యూస్):** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు అయిన తరువాత ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ ఆరు గ్యారంటీలు రావాలంటే కచ్చితంగా రేషన్ కార్డు ఉండాల్సిందే. దీంతో కొత్త రేషన్ కార్డుల కోసం లక్షలాది కుటుంబాలు ఎదురు చూపులు చూస్తున్నాయి. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మరుసటి రోజు నుంచే రాష్ట్రంలో మహా లక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత ప్రయాణాన్ని అమల్లోకి తెచ్చారు. ఈ పథకానికి రేషన్ కార్డు నిబంధన లేదు. అయితే ఆరోగ్య శ్రీ పరిమితిని పెంచిన క్రమంలో ఆ పథకానికి కచ్చి తంగా రేషన్ కార్డు కావాల్సిందే.ఇటీవల మరో రెండు గ్యారంటీలు అయినటువంటి గ్యాస్ సిలిండర్ రూ.500, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ హామీల అమలుకు కూడా రేషన్ కార్డు ఉండా ల్సిందే అని ప్రభుత్వం మెలిక పెట్టింది. దీంతో అర్హులైన లక్షలాది మంది కుటుంబాలు కొత్త రేషన్ కార్డులు జారీ చేసి తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు. కొద్ది రోజుల క్రితం రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం జరుగుతూనే ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లు ప్రకటించారు. కానీ ఇప్పటి వరకు ప్రభుత్వం ఎలాంటి విధివిధా నాలకు ప్రకటించడం కానీ ,ఎప్పటి నుంచి కార్డులు జారీ చేస్తా రన్న సమాచారం మాత్రం ఇవ్వకపోవడంతో ప్రజల్లో అయో మయం నెలకొంది. కాంగ్రెస్ ప్రభుత్వం డిసెంబర్ 2023 లోనే ఆరు గ్యారంటీలకు ప్రజాపాలన పేరిట దరఖాస్తులను కోరడంతో కోట్ల వినతి పత్రాలు వచ్చాయి. వీరిలో రేషన్ కార్డుల కోసమే ఎక్కువ మంది దరఖాస్తులు చేసుకున్నట్లు తెలుస్తుంది. ఈ క్రమం లో రేషన్ కార్డు లేకుండా ఆరు గ్యారంటీలను అమలు చేయడం అంటే రాష్ట్రంలో అర్హులైన వారికి అన్యాయం చేయడమే అవుతుం దని వారు ఆవేదన వెళ్లగక్కుతున్నారు.మరి ఇప్పటికైనా ప్రభుత్వా ధికారులు సకాలంలో స్పందించి అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేయాలని కోరుతున్నారు. అలాగే రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యుల చేర్పులు, మార్పులకు ప్రభుత్వం అవకాశం ఇవ్వకపోవడంతో రేషన్ బియ్యం రాక లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఏళ్లు గడుస్తున్నా రేషన్ కార్డుల్లో ఇతర కుటుంబ సభ్యుల పేర్లను చేర్చకపోవడంతో తిప్పలు ఎదురవుతున్నాయి. ఒక వైపు కొత్త రేషన్ కార్డులు ఇవ్వకపో వడం, మరో వైపు పాత రేషన్ కార్డుల్లో చేర్పులు, మార్పులు చేయకపోవడంతో అర్హులైన లబ్ధిదారులు నిరాశకు గురవుతున్నారు.

**CHANGE OF NAME**

I, GUNISHETTY LAVANYA (Old Name), H.No.7-7-268, Ujjilibase, Near: Pradeep School, Kapuwada, Hanumakonda Town & Dist- 506001, T.S. have changed my name as **GUNISHETTI LAVANYA** (New Name), D/o. GUNISHETTI KEDARI for all purposes.

**బహిరంగ ప్రకటన**

సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల కేంద్రానికి చెందిన కొమరాజుల వెంకటేశ్వర్లు కుమారుడు అయిన కొమరాజుల నాగరాజు వృత్తి పోలీస్ కానిస్టేబుల్‌తో నాకు వివాహమైన 25 రోజులకే నా భర్త నాగరాజు గుండె పోటుతో మరణించినందున అట్టి కుటుంబంతో పెద్దల సమక్షమున శాశ్వత పరిష్కారం చేసుకున్నాను. కావున భూత, భవిష్యత్తులో వారి నుండి ఎటువంటి సంబంధాలు ఉండవని, వారితో చట్టపరమైన, న్యాయపరమైన వివాదాలకు వెళ్ళనని, నేను కొత్త జీవితంలోకి అడిగిడుతున్నందున వారి నుండి వారి కుటుంబం నుండి శాశ్వతంగా బంధాలను వదిలి వేస్తున్నానని పత్రికా ముఖంగా తెలియజేస్తున్నాను.

ఇట్లు
తురక భవాని,
తండ్రి వీరభద్రం,
కొరివి మండలం,
మహబూబాబాద్ జిల్లా,
తెలంగాణ

## జర్నలిస్టుల సంక్షేమమే
# ధ్యేయంగా పనిచేస్తా

- అల్వాల్ ప్రెస్ క్లబ్ (ప్రింట్ మీడియా) అధ్యక్షుడు మక్తాల రాములు గౌడ్
- జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సాధన ప్రధాన లక్ష్యం
- అందరి సహకారంతో అల్వాల్‌లో ప్రెస్ క్లబ్ నిర్మాణం ప్రధాన ఎజెండా
- అల్వాల్ ప్రెస్ క్లబ్ (ప్రింట్ మీడియా) కార్యవర్గం ఎన్నిక



**అల్వాల్, మార్చి 02 (నినాదం న్యూస్):** జర్నలిస్టుల సంక్షేమే ధ్యేయంగా పనిచేస్తామని, జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాల సాధన ప్రధాన లక్ష్యమని, అందరి సహకారంతో అల్వాల్లో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం చేపడతామని అల్వాల్ ప్రెస్ క్లబ్ (ప్రింట్ మీడియా) అధ్యక్షుడు మక్తాల రాములు గౌడ్ పేర్కొన్నారు. శనివారం అల్వాల్ పట్టణంలోని ఈ సేవ కేంద్రం వెనకాల అల్వాల్ ప్రెస్ క్లబ్ (ప్రింట్ మీడియా) కార్యాలయంలో సలహాదారు ఆస శ్రీరాములు, గౌరవ అధ్యక్షుడు రాజుల మధుసూదన్ రెడ్డి, సభ్యుల అధ్వర్యంలో రాములు గౌడ్ల అధ్యక్షుడిగా, ఇతర కార్యవర్గ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సంక్షేమం కోసం అందరం కలిసికట్టుగా పనిచేయాలని తీర్మానం చేసుకున్నారు. అల్వాల్ సర్కిల్ ప్రింట్ మీడియా సభ్యుల ఐక్యతతో, అల్వాల్ సర్కిల్ అధికారులు, రాజకీయా నాయకులు, పాలన సంక్షేమ సంఘాల సభ్యుల, తదితర సంఘాల సహాయ సహకారాలతో ముందుకెళ్తామని తెలిపారు. జర్నలిస్టులకు ఇళ్ళు , ఇళ్ల స్థలాల సాధన దిశగా పాటుపడుతూ.. అల్వాల్లో ప్రెస్ క్లబ్ కు స్థలం, భవన నిర్మాణానికి అందరి సహాయ సహకారాలతో అభివృద్ధి చేసుకుంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులుగా వర్మరాజు (వార్త), ఎం నరేందర్ రెడ్డి (ఆంధ్రజ్యోతి), ప్రధాన కార్యదర్శిగా పల్లె మల్లేష్ (దిశ), సంయుక్త కార్యదర్శిగా కరణం శివకుమార్ (నినాదం), కోశాధికారిగా బచ్చు చంద్రశేఖర్ (ప్రజాదర్బార్), కార్యవర్గ సభ్యులుగా మెంటు ఉపేందర్ (జనంసాక్షి), ఎం దీపక్ (నవతెలంగాణ), నరసింహా (ఫోటోగ్రాఫర్) లను ఏకగ్రీవంగా నియామకం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు మిత్రులందరికీ పాల్గొన్నారు.

### మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు



**మల్లాపూర్, మార్చి 02 (నినాదం న్యూస్) :** మండల కేంద్రానికి చెందిన గోదూర్ మోహన్ రెడ్డి అనారోగ్యంతో మరణించ గా శనివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కృష్ణారావు వెంట మాజీ జెడ్పిటిసి జలపతి రెడ్డి పార్టీ, మండల అధ్యక్షుడు పుంద్ర శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మారెడ్డి, జీవన్ రెడ్డి, మారుతి, గోదూర్ సంజీవ్ రెడ్డి, తదితరులు ఉన్నారు

# సంపాదకీయం

## సమస్యల పరిష్కారంలో కానరాని చిత్తశుద్ధి !

బిజెపి పాలనలో ధరల పెరుగుదల, పన్నుల వాయింపు తప్ప మోడీ వల్ల కలిగిన లాభమేమిటో బిజెపి నేతలు చర్చించాలి. అదేపనిగా స్వామిభక్తి ప్రదర్శించి డబ్బా కొట్టడం మానుకోవాలి. గ్యాస్, పెట్రోలు ఉప్పులు పప్పులు, బియ్యం ధరలు, జివిస్టీ రూపంలో పడుతున్న పన్నులు తదితర సమస్యలపై చర్చించ డంలో బిజెపి శ్రేణులు పూర్తిగా విఫలం అయ్యాయి. గ్యాస్, పెట్రో ధరలు కూడా ఇష్టం వచ్చినట్లుగా పెంచుతున్నారు. ఇందులో కిటుకేమిటంటే ...ప్రతిసారీ ఎన్నికలు అయ్యాక మెల్లగా పెంచడం అలవాటు చేసుకున్నారు. దీనినే దొంగదెబ్బతీయడం అంటారు. వేదాలు వల్లిస్తున్న బిజెపి నేతలు ఇలా దొంగదెబ్బ తీయడం అలవాటు చేసుకుంది. ఏ పని చేయకున్నా..జివిస్టీ వాతలు, ధరల పెంపులో ఆరితేరింది. సమస్యల ను పరిష్కరించకుండా నాన్చివేయడంలోనూ దానిని మించిన పార్టీ మరోటి ఉండదు. దేశంలో ధరలు పెంచాల్సి వచ్చినప్పుడు ఎంత కటువుగా ఉంటున్నారో సమస్యలను పరిష్కరించే విషయంలోనూ అంతే కటువుగా ఉంటే మంచిది. సమస్యలను సమస్యలుగా చూడడం బిజెపి అలవాటు చేసుకోవాలి. పెట్రో, గ్యాస్ ధరలు సామాన్యులకు అందుబాటులోకి రావాలి. నదీజలాలు ప్రజలకు అందాలి. ఈ విధానం అవలంబించ కుంటే దేశం మరింతగా వెనక్కిపోతుందని గుర్తించాలి. విభజన సమస్యలు,నీటి పంపకాలు, విద్యుత్ సంకెళ్లు ఇలా చెప్పుకుంటూ పోతే బిజెపి నేతలు అమోఘమైన తెలివి తేటలతో రాజ్యం ఏలుతున్నారు. ఇంతగా దోఖా చేస్తున్న వీరు తెలుగు రాష్ట్రాల్లో పాగా వేయాలన్న లక్ష్యంతో దూకుడు పెంచారు. మరి వీరు సమస్యలపై మాట్లాడకుండా ఎదురుదాడితో వస్తున్నారు. కేవలం రాష్ట్రాల పాలనపై దుమ్మెత్తి పోయడం ద్వారా అధికారంలోకి రావడమే వీరి ప్రధాన ఎజెండగా మారింది. పెట్రోల్, గ్యాస్ ధరలను పెంచడమే కాదు...దేశంలో నీటి సమస్యలను, విద్యుత్ సమస్యలను తీర్చడంలో మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యింది. వేసవి వస్తోందంటే ఏటా నీటికి కటకటలు తప్పడం లేదు. మంచినీటికి దిక్కు ఉండడం లేదు. ఈ యేడాది భారీగా వర్షాలు కురిసినా ఇప్పుడు పల్లెలు, పట్టణాల్లో మళ్లీనీటి కొరతకు సంబంధించిన ఆందోళనలు కానవస్తున్నాయి. నదీజలాల విషయంలో జాతీయ విధానం తీసుకుని వస్తామని చెప్పిన మోడీ అందులో పూర్తిగా విఫలమయ్యారు. దేశంలోని నదీజలాల లభ్యత, పంపకాలను పరిశీలిస్తే జాతీయ జలవిధానం అవసరమన్న విషయాన్ని కేంద్రం గుర్తించడం లేదు. ఈ దేశంలో ఉన్న జలాలపై దేశ ప్రజలందరికి సమాన హక్కులు ఉండాలి. రైతులకు సమాన వాటా రావాలి. ఎగువ రాష్ట్రాలే నీటిని ఒడిసి పట్టుకుని దిగువ రాష్ట్రాలకు మొండిచేయి చూపే విధానం పోవాలి. లేకుంటే భవిష్యత్‌లో మరిన్ని సమస్యలు రాగలవు. అలాగే నీటిని ఒడిసి పట్టే విధానాలు విస్మరించడం వల్ల ఏటా మంచినీటి కొరతలు వేధిస్తున్నాయి. దీంతో సాగు,తాగునీటికి ఏటా కటకట తప్పడం లేదు. జాతీయ జలవిధానం రూపొందించి నదీ జలాల సమగ్ర వినియోగం జరిగివుంటే దేశంలో కరవు తాండవించేది కాదు. ఇప్పటికే కావేరీ జలాల విషయమై కర్ణాటక, తమిళనాడు సిగపట్లు పడుతున్నాయి. ఈ సమస్య రాగానే ఉభయారాష్ట్రాలు భగ్గుమంటున్నాయి. కృష్ణా నదీ జలాల పంపిణీలో ఉభయ తెలుగు రాష్ట్రాలకూ అన్యాయం జరిగింది. కర్నాటక పైన ఆల్మట్టి, నారాయణ పూర్ రిజర్వాయర్లు కట్టడంతో కిందికి చుక్కనీరు రాని పరిస్థితి ఏర్పడింది. దీనికితోడు అప్పర్ భద్రకు అనుమతి ఇవ్వడంతో ఇప్పుడు రాయలసీమ ఎడారి అవుతుందన్న ఆందోళన వస్తోంది. అప్పర్ భద్రకు నిధులు కూడా కేటాయించారు. ఈ క్రమంలో ఎగువన కృష్ణాకు వరదలు వస్తే తప్ప దిగువున ఉన్న తెలుగు రాష్ట్రాలకు నీరు రాని దుస్థితి ఏర్పడింది. తాజాగా ఇప్పుడు కృష్ణాలో తాగునీటి అసవరాలకు కూడా నీరు అందని దుస్థితి ఏర్పడింది. ఈ రకమైన వివాదాల్ని ముమ్మందు నివారించే దిశగా కేంద్రం, ట్రిబ్యునళ్లు సహకరించాలి. తుదితీర్పు వచ్చేలోగా తెలుగు రాష్ట్రాలు సమర్థవంతమైన వాదనతో తమ న్యాయమైన హక్కుల్ని కాపాడుకోవాల్సిన అవసరముంది. ఇవన్నీ పరిష్కారం కావాల్సిన సమయంలో కేంద్రం కూడా సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేయడం లేదు. ఆల్మట్టి,నారాయణపూర్‌లను కట్టుకుని నీటిని వాడుకుంటున్న కర్నాటక తీరువల్ల కిందికి చుక్కనీరు రాని పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతానికి అమల్లో ఉన్న బచావత్ కేటాయింపులను ప్రాజెక్టులవారీగా, రాష్ట్రాల వారీగా పుఃనపంపిణీ చేయాలని ఏపీ, తెలంగాణలు డిమాండ్ చేస్తున్నాయి. కావేరీ విషయంలో ఇదే జరిగింది. ఇప్పుడు కర్నాటక నీటిని అంతా వాడుకుంటే తమిళనాడు గతేం కానుందన్నది అందరికి తెలిసిందే. ఈ దశలో కేంద్రం నదీజలాల పంపిణీని సీరియస్‌గా తీసుకోవాలి. ఇది జాతీయ సమస్యగా చూడాలి. తక్షణ సమస్యగా పరిగణించాలి. కావేరీ, కృష్ణా వివాదాలు ముదరక ముందే ఓ నిర్ణయం తీసుకుని జాతీయ జలవిధానానికి శ్రీకారం చుట్టాలి. భవిష్యత్ యుద్ధాలకు అడ్డుకట్ట వేయాలి. నదీజలాల లభ్యతను దృష్టిలో పెట్టుకుని నదుల అనుసంధానానికి పూనుకోవాలి. ఆయా రాష్ట్రాల్లో ఉన్న ప్రాజెక్టును కేంద్రం పరిశీలించి జాతీయ జలవిధానం అనుసరించాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం నిల్వ ఉన్న కృష్ణానీటిని వాడుకునే సందర్భంగా ఇటీవల కృష్ణా యాజమాన్య బోర్డు తీర్పుతో అటు తెలంగాణ, ఇటు ఎపి కొంత అసహనం వ్యక్తం చేశాయి. ఉమ్మడి రాష్ట్రంలో నీరు ఎటు ఎంత పోతున్నదన్న ప్రశ్న ఉత్పన్నం కాలేదు. కానీ విభజన తరవాత ఇప్పుడు లెక్కలు పక్కాగా తీయడంతో తెలంగాణ వాటా దక్కించుకునే స్థితి వచ్చింది. రెండు రాష్ట్రాలుగా విడిపోయిన పిమ్మట సమస్యమరింత జటిలం అయ్యింది. కొత్త రాష్ట్రం ఏర్పడి, నదీజలాల్లో కొత్త వాటాదారు వచ్చినపుడు నదీ జలాల వాటాదారులందరికీ దామాషాగా తిరిగి తమతమ హక్కులెంతవరకో పునర్నిర్వచించాల్సి ఉంది. అయితే ఇక్కడ ఆ న్యాయన్ని పాటించకుండా పాత రాష్ట్రంలో ఉన్న వాటాను ఇద్దరు పంచుకోవాలని చెప్పడం సరికాదు. ఎగువ రాష్ట్రాలను విడిచిపెట్టి, దిగువ రాష్ట్రాలను పాత లెక్కల్లోనే తేల్చుకోమనడం అన్యాయం కాక మరోటి కాదు. దీనిని పంచుకోవాల్సి వస్తే ట్రిబ్యునల్ అవసరమే లేదు. నిజానికి ఈ పంచాయితీలను కేంద్రం తెంచాలి. కానీ కేంద్రం గోడవాటం పిల్లిలాగా వ్యవహరిస్తోంది.

# 'హస్తం'లోకి 'ఆత్రం'?

**గెలుపు గుర్రాలకు కాంగ్రెస్ గాలం**

**'ఘర్ వాపసీ' పేరిట 'సక్కు'కు ఆహ్వానం**

**ఎంపీ టికెట్ పైనే అంతా డిపెండ్**

పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ నుంచి డబుల్ డిజిట్ సీట్లు సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్న కాంగ్రెస్.. చేరికలకు ప్రాధాన్యతనిస్తోంది. అందులో భాగంగా గతంలో పార్టీ నుంచి వెళ్లిపోయిన నేతలకు 'ఘర్ వాసపీ' పేరిట ఆహ్వానం పలుకుతోంది. బీజేపీ సిట్టింగ్, బీఆర్ఎస్ బలంగా ఉన్న ఆదిలాబాద్ స్థానాన్ని కైవసం చేసుకోవాలంటే బలమైన నేతను బరిలో దింపాలని భావిస్తున్నది. ఇందులో భాగంగా ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కును రాష్ట్ర నాయకత్వం సంప్రదించినట్లు తెలిసింది. అయితే 'ఎంపీ టికెట్ ఇస్తేనే' అనే షరతును ఆత్రం సక్కు పెట్టినట్లు సమాచారం.

ఆదివాసీల్లో బలమైన నేతగా గుర్తింపు ఆత్రం సక్కుకు ఆదివాసీల్లో బలమైన నేతగా గుర్తింపు ఉన్నది. ఆసిఫాబాద్ నియోజకవర్గం నుంచి ఆయన 2004-09, 2018-23 పీరియడ్లలో రెండు సార్లు ఎమ్మెల్యేగా వ్యవహరించారు. తెలంగాణ రాక ముందు ఒకసారి, తెలంగాణ వచ్చాక మరోసారి కాంగ్రెస్ తరపునే ఎన్నికయ్యారు. సౌమ్యుడిగా ఆయనకు పేరున్నది. సమస్యలపరిష్కారానికి, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తారని ఆదివాసీల్లో గుర్తింపు ఉన్నది.

**గత ఎన్నికల్లో టికెట్ నిరాకరించిన బీఆర్ఎస్...**

2018 ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున ఎమ్మెల్యేగా గెలిచిన ఆత్రం సక్కు ఆ తరువాత రాజకీయ పరిణామాలతో ఆ పార్టీని వీడారు. అభివృద్ధి పేరుతో బీఆర్ ఎస్ లో చేరారు. అయితే అప్పుడు ఆత్రం సక్కు చేతిలో ఓడిపోయిన కోవ లక్ష్మిని అధిష్టానం జడ్పీ చైర్మన్ ను చేసింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున ఆత్రం సక్కునే పోటీలో ఉంటారని అంతా భావి ంచారు. అయితే అధిష్టానం కోవలక్ష్మికి టికెట్ కేటాయించింది. ఆ సమయంలో ఎంపీ టికెట్ ఇస్తారని ఆయనకు హామీ ఇచ్చారనే చర్చ జరిగింది. ఆ ఎన్నికల్లో కోవలక్ష్మి గెలుపు కోసం ఆత్రం సక్కు కృషి చేశారు.

**బలమైన నేత కోసం కాంగ్రెస్ గాలింపు..**

రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి రావడంతో కాంగ్రెస్ ఆదిలాబాద్ ఎంపీ టికెట్ కోసం తీవ్ర పోటీ ఉన్నది. రాజకీయ నాయకులతోపాటు ఆఫీసర్లు, రియల్టర్లు, డాక్టర్లు, లాయర్లు అంతా పోటీ పడుతున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ సైతం బలమైన నేత కోసం వెతుకుతున్నది. ఎంపీ సెగ్మెంట్ లో మొత్తం ఏడు అసెంబ్లీ స్థానాలున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఇక్కడ ఓట్ల పరంగా చూస్తే కాంగ్రెస్ మూడో స్థానంలో ఉన్నది. దీంతో బలమైన నేతను బరిలో దింపితే తప్ప ఆదిలాబాద్ స్థానాన్ని కైవసం చేసుకోలేమని భావిస్తున్నది. ఈ పరిస్థితుల్లోనే పార్టీ రాష్ట్ర నాయకత్వం ఆత్రం సక్కును సంప్రదించినట్లు ప్రచారం జరుగుతున్నది.

**ఈ సారి 'బోథ్' ఫార్ములా**

గత అసెంబ్లీ ఎన్నికల్లో బోథ్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అనుసరించిన ఫార్ములాను ఈ సారి తాము అవలంభించాలని కాంగ్రెస్ భావిస్తున్నది. నేరడిగొండ జడ్పీటీసీగా ఉన్న బీఆర్ఎస్ నేత అనీల్ జాదవ్ ను కాంగ్రెస్ నుంచి బోథ్ నియోజకవర్గంలో బరిలో దింపాలని కాంగ్రెస్ భావించింది. ఈ విషయాన్ని గ్రహించిన బీఆర్ఎస్ అధిష్టానం సిట్టింగ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావును సైతం పక్కన పెట్టి అనీల్ జాదవ్ కు టికెట్ ఇచ్చింది. దీంతో కాంగ్రెస్ ఇతర నేతలను వెతుక్కొని బరిలో నిలపాల్సి వచ్చింది. ఆ ఎన్నికల్లో అనీల్ జాదవ్ విజయం సాధించగా, కాంగ్రెస్ మూడో స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఇప్పుడు బీఆర్ఎస్ ఆత్రం సక్కును ఎంపీ బరిలో నిలపాలని భావిస్తున్నది. ఆయనకు విజయావకాశాలు కనిపిస్తుండడంతో.. ఆత్రం సక్కును తమ పార్టీలోకి తీసుకొని బరిలో నిలిపితే ఎలా ఉంటుందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం ఆలోచిస్తున్నట్లు తెలిసింది. ఓ సారి సర్వే నిర్వహించిన తర్వాత.. విజయావకాశాలను బట్టి నిర్ణయం తీసుకోవాలని భావిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతున్నది.

టికెట్ కన్ఫర్మేషన్ పైనే డిపెండ్ టికెట్ కన్ఫామ్ చేస్తేనే కాంగ్రెస్ లోకి వస్తానని ఆత్రం సక్కు కాంగ్రెస్ రాష్ట్రనాయకత్వానికి స్పష్టం చేసినట్లు తెలిసింది. అయితే ముందుగా పార్టీలోకి రావాలని, ఆ తర్వాత సర్వేలు, విజయావకాశాలను బట్టి టికెట్ కేటాయింపు అంశాన్ని పరిగణనలోకి తీసుకుంటామని ఆత్రం సక్కుకు కాంగ్రెస్ చెప్పినట్లు సమాచారం. ఎంపీ టికెట్ ఇవ్వకపోయినా.. ఇతర అనేక అవకాశాలు ఉన్నాయని.. పార్టీలోకి రావాలని సూచించినట్లు తెలిసింది. అయితే ముందుగా టికెట్ పై స్పష్టత వస్తేనే.. చేరాలా వద్దా అనే దానిపై డిసిషన్ తీసుకోవచ్చని ఆత్రం సక్కు కాంగ్రెస్ కు చెప్పినట్లు సమాచారం.

-ఫిరోజ్ ఖాన్, సీనియర్ ఫ్రీలాన్ జర్నలిస్ట్,
9640466464



# వ్యాఖ్యలు వక్రీకరించి వీడియో పోస్ట్

**ఖర్గే, జైరామ్‌లకు గడ్కరీ లీగల్ నోటీసులు**

న్యూఢిల్లీ : తాను మాట్లాడిన మాటలను వక్రీకరించి, సామాజిక మాధ్యమాల్లో పెట్టిన పోస్టుపై కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, జనరల్ సెక్రటరీ జైరాం రమేశ్‌కు లీగల్ నోటీసులు పంపారు. 'గ్రామస్థులు, పేదలు, రైతులు, కూలీలు సంతోషంగా లేరు. గ్రామాల్లో మంచి రోడ్లు లేవు. తాగునీరు, మంచి ఆసుపత్రులు, పాఠశాలలు అందుబాటు లో లేవు' అంటూ గడ్కరీ మాట్లాడినట్టుగా ఉన్న వీడియోను కాంగ్రెస్ పోస్టు చేసింది. ఈ ప్రభుత్వ హయాంలో తీసుకుంటున్న చర్యల గురించి తాను చేసిన ప్రసంగాన్ని వక్రీకరించి ఈ పోస్టు పెట్టిందంటూ మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ సందర్భం ఉద్దేశాన్ని బయటపెట్టకుండా, అర్థం మారేలా ఆ క్లిప్పింగ్‌లో మార్పులు చేశారు. ప్రజల్లో గందరగోళం సృష్టించేందుకు, నన్ను కించపరిచేందుకు కాంగ్రెస్ నేతలు చేసిన ప్రయత్నమిది. భారతీయ జనతా పార్టీలో సైద్ధాంతిక చీలికను సృష్టించేందుకు, సభ్యులను రెచ్చగొట్టే దురుద్దేశపూర్వక చర్యే ఇది' అని తన నోటీసులో గడ్కరీ విమర్శించారు.నోటీసు అందించిన 24 గంటల్లో ఆ పోస్టును తొలగించాలని డిమాండ్ చేశారు. అలాగే మూడు రోజుల్లోగా రాతపూర్వక క్షమాపణలు చెప్పాలని అందులో పేర్కొన్నారు. తనపై కాంగ్రెస్ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ. వీడియో క్లిపింగ్ ద్వారా తనపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, జనరల్ సెక్రటరీ జయరామ్ రమేష్ కు లీగల్ నోటీసులు పంపించారు. ఈరోజు గ్రామాలల్లో కూలీలు, రైతులు సంతోషంగా లేరు. గ్రామాలకు రోడ్లు, తాగునీరు, మంచి ఆసుపత్రులు, పాఠశాలలు లేవని నితిన్ గడ్కరీ అన్నట్లు ఓ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ క్రమంలో గడ్కరీ న్యాయవాది బాలెందు శేఖర్ మాట్లాడుతూ.. ఓ ఛానల్ కు నితీష్ ఇచ్చిన ఇంటర్వ్యూను ఉద్దేశపూర్వకంగా కాంగ్రెస్ వక్రీకరించి, సందర్భానుసారంగా అర్థం లేని వీడియోను అప్‌లోడ్ చేసి దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. గడ్కరీ ఇంటర్వ్యూకు సంబంధించిన 19 సెకన్ల వీడియో క్లిప్‌ను.. బీజేపీ ప్రభుత్వాన్ని విమర్శించినట్లుగా ఆయన మాటలను క్రియేట్ చేశారని తెలిపారు. ఆ వీడియో క్లిప్ ను కాంగ్రెస్ నాయకులు ఖర్గే, జయరామ్ లు సామాజిక మాధ్యామాల్లో షేర్ చేసి... నితిష్ పై తప్పుడు ప్రచార చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. నితన్ పరువుకు నష్టం కలిగించేలా ప్రవర్తించిన కాంగ్రెస్ నాయకులకు లీగల్ నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. ఆయనపై తప్పుడు ప్రచారం ఆపి.. క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నట్లు నితిష్ తరుపు లాయర్ చెప్పారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో ప్రజల విశ్వాసాన్ని చూరగొనేందుకు సిద్ధంగా ఉన్న భారతీయ జనతా పార్టీలో చీలికలు సృష్టించేందుకు ఇలాంటి తప్పుడు వార్తలను కాంగ్రెస్ ప్రచారం చేస్తున్నట్లు బీజేపీ నాయకులు మండిపడుతున్నారు.

# మాస్ కాపీయింగ్‌కు సహకారం

**ఇద్దరు లెక్చరర్లతోపాటు ఎగ్జామ్ సెంటర్ అధికారుల సస్పెన్షన్**

కామారెడ్డి : కామారెడ్డి జిల్లా సదాశివ్‌నగర్ జూనియర్ కాలేజీలో ఇంటర్ ఎగ్జామ్స్ సందర్భంగా మాస్ కాపీయింగ్‌కు సహకరించారని ఇద్దరు లెక్చరర్లతో పాటు, ఎగ్జామ్ సెంటర్ చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్ లను సస్పెండ్ చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం సదాశివ్‌నగర్ జూనియర్ కాలేజీలో ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షల సందర్భంగా సెంటర్ బయట బ్యాగుతో ఓ వ్యక్తి అనుమానాస్పదంగా పోలీసులకు కనిపించాడు. వారిని చూసిన వెంటనే బ్యాగ్ వదిలి పారిపోబోగా పట్టుకున్నారు. అతడిని పట్టుకుని ఎంక్వైరీ చేయగా తన పేరు ఎండీ ఇష్రత్‌అని కాలేజీలో హిందీ లెక్చరర్‌నని చెప్పాడు. బ్యాగులో చెక్‌చేయగా హిందీ ఎగ్జామ్‌కు సంబంధించిన చిట్టీలు కనిపించాయి. చిట్టీలను సెంటర్‌లో ఉన్న లెక్చరర్‌రంజిత్‌కు ఇచ్చేందుకు వచ్చానని చెప్పాడు. దీంతో లెక్చరర్లు ఇశ్రత్, రంజిత్‌పై మాల్‌ప్రాక్టీస్ కింద కేసు నమోదు చేశారు. దీంతో స్పందించిన ఇంటర్?బోర్డు లెక్చరర్లు ఇశ్రత్, బి.రంజిత్?తో పాటు ఎగ్జామినేషన్?సెంటర్‌చీఫ్‌సూపరింటెండెంట్ ÷-ప్రతాప్‌లింగం, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్ రాజాగౌడ్‌లను సస్పెండ్ చేశారు. సెంటర్‌లో కాపీయింగ్ జరగలేదని ఇంటర్మీడియట్ కామారెడ్డి జిల్లా నోడల్ ఆఫీసర్ షేక్ సలాం తెలిపారు. ఇకపోతే రాష్ట్రంలో మరో నలుగురు ఇంటర్ విద్యార్థులపై మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయి. శుక్రవారం ఫస్టియర్ స్టూడెంట్లకు ఇంగ్లిష్ ఎగ్జామ్ జరిగగా..కరీంనగర్ లో ముగ్గురు, నిజామాబాద్ లో ఒక స్టూడెంట్ డిబార్ అయ్యారు. వారిపై అధికారులు మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు చేశారు. స్టేట్ ఆబ్జర్వర్లు ఆదిలాబాద్, రంగారెడ్డి, కామారెడ్డి, వనపర్తి, మేడ్చెల్ జిల్లాల్లోని పలు సెంటర్లను తనిఖీ చేశారు. ఇంగ్లిష్ ఎగ్జామ్ కు 5,00,936 మంది అటెండ్ కావాల్సి ఉండగా, 4,80,542 మంది హాజరయ్యారు. మరో 20,394 మంది గైర్హాజరయ్యారు.

# వేయిస్తంభాల గుడిలో శివరాత్రి వేడుకలు

**అధికారుల సమీక్షించిన అదనపు కలెక్టర్**

హనుమకొండ : హనుమకొండ లోని చారిత్రక వేయి స్తంభాల దేవాలయం, మడికొండలోని శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి దేవాలయాల్లో ఈనెల 7వ తేదీ నుండి 11వ తేదీ వరకు జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాదాయ, మున్సిపల్ కార్పొరేషన్, పోలీసు , సాంస్కృతిక శాఖ, విద్యుత్తు, వైద్య ఆరోగ్యశాఖ, కుడా, రోడ్లు భవనాలు, తదితర శాఖల అధికారులతో ఏర్పాట్ల విషయమై అదనపు కలెక్టర్ చర్చించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాధిక గుప్తా మాట్లాడుతూ మహాశివరాత్రి ని పురస్కరించుకొని లక్షలాది మంది భక్తులు ఆలయానికి దర్శనం కోసం వస్తారు కనుక అందుకు అనుగుణంగా ఆలయంలో ఏర్పాట్లను చేయాలన్నారు. దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులు ఇబ్బందులు పడకుండా పటిష్ట మైన భారీకేడ్లను ఏర్పాటు చేయాలన్నారు. ఎక్కడ కూడా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా రహదారిలో ట్రాఫిక్ ను మళ్ళిం చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులకు తాగునీటిని అందించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రధానంగా క్యూలైన్లు, లడ్డు ప్రసాదం, తాగునీరు, పార్కింగ్, పారిశుద్ధ్య నిర్వహణ పై దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. మెడికల్ క్యాంపు లను ఏర్పాటు చేయాలని, ఆలయాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం బస్సులనే ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. అధికారులు పకడ్బందీ ప్రణాళికతో భక్తి భావంతో విధులు నిర్వర్తించి మహా శివ రాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ రాధిక గుప్తా పేర్కొన్నారు. ఈ సమా వేశంలో ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్ల, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ట్రైనీ ఐపీఎస్ శుభం నాగరాలే, డిఆర్ఓ వై.వి గణెశిష్, వేయి స్తంభాల దేవాలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ, మెట్టు రామలింగేశ్వర స్వామి ఆలయ అర్చకులు అభిలాష్, విష్ణు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇడ్లీ ఆర్డర్ ఇచ్చి బాంబ్ పెట్టి వెళ్లిన ఆగంతకుడు

**రామేశ్వరం పేలుడు కేసుపై సిఎం వెల్లడి**




బెంగళూరు : కర్ణాటక రాజధాని బెంగళూరులోని ప్రముఖ రామేశ్వరం కేఫ్ లో పేలుడు సంచలనం సృష్టిస్తోంది. ఈ ఘటనలో నిందితుడు ప్రెజర్ కుక్కర్ బాంబు వాడాడని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వెల్లడించారు. దీనిపై భాజపా రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. ఈ విషయంలో భాజపా రాజకీయాలు చేస్తోంది. వారి హయాంలో కూడా బాంబు పేలుళ్లు జరిగాయి. అప్పుడు వారు బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడ్డారా..? నేను ఉగ్రవాద చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను. దీనిపై రాజకీయాలు చేయకూ డదని అన్నారు. అలాగే ఘటనాస్థలానికి వెళ్లనున్నట్లు చెప్పారు. అలాగే ఈ కేసు గురించి మాట్లాడారు. మాస్క్, క్యాప్ ధరించిన ఓ వ్యక్తి బస్సులో ప్రయాణించి కేఫ్‌కు వచ్చాడు. రవ్వఇడ్లీని ఆర్డర్ చేసుకొని ఒక దగ్గర కూర్చున్నాడు. తర్వాత బాంబుకు టైమర్ సెట్ చేసి, వెళ్లిపోయాడు. అతడు ఎవరో తెలీదు. ఫొటోలు వచ్చాయి. సాధ్యమైనంత త్వరగా నిందితుడిని అదుపులోకి తీసుకుంటాం. పేలుడులో గాయపడిన వ్యక్తులు ప్రస్తుతం కోలుకుంటున్నారని తెలిపారు. ఈ ఘటనకు సంబంధించ పోలీసు అధికారులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించనున్నారు. ఈ ఘటనపై కర్ణాటక పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ పేలుడులో మొత్తం 10 మంది గాయపడినట్లు చెప్పారు. ఆ నిందితుడి కదలికలు సీసీటీవీ కెమెరాల్లో రికార్డయ్యాయి. ఇదిలా ఉంటే.. 2022 నవంబర్‌లో మంగళూరులో ఇదే తరహాలో కుక్కర్ బాంబు పేలింది. ఈ రెండు ఘటనల మధ్య ఏదైనా సంబంధం ఉందా..? అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.


# ఒక నిమిషం నిబంధన ఎత్తి వేయాలి.

ప్రతి విద్యార్థికి ఇంటర్ విద్య కీలకం. ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు వివిధ పాఠశాలలో చదివినటువంటి విద్యార్థులు ఇంటర్మీడియట్ కి వచ్చేసరికి బాగా చదువుకొని మంచి ర్యాంకు తెచ్చుకోవాలని కన్నవారి కలలు నిజం చేయాలనే ఆకాంక్ష ఉంటుంది. ఇంటర్మీడియట్ స్థాయిలో వారికి కొంత మానసిక పరిపక్వత ఉండటం వల్ల తల్లిదండ్రులు బంధువుల సలహాలు సూచనలు మేరకు మంచి నాణ్యమైన విద్యను అందించే కళాశాలలో చేరడం పరిపాటిగా మారింది. ఇందులో భాగంగా ఆర్థికంగా ఉన్నటువంటి వారు హైదరాబాదులోని కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఇంటర్మీడియట్ చదవడానికి ఎక్కువగా మొగ్గు చూపుతూ వున్నారు. మామూలు విద్యార్థులు ఆయా జిల్లా కేంద్రాల్లో కాలేజిలో చేరడం చదువులు కొనసాగించడం అనేటువంటిది జరుగుతుంది. కానీ ఇంటర్ బోర్డు వార్షిక పరీక్షల సమయంలో విధించిన ఒక నిమిషం నిబంధనల వల్ల అనేకమంది ఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్షలు రాయలేకపోవడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తుంది. తాజాగా ఆదిలాబాద్ జిల్లాలో ఒక నిమిషం ఆలస్యంగా వచ్చినందుకు పరీక్షా కేంద్రంలోనికి అనుమతించము అన్న నిబంధన మేరకు పరీక్ష కేంద్రానికి వెళ్లినటువంటి శివకుమార్ అనే వ్యక్తి పరీక్ష రాయలేక సమీపంలో ఉన్న జైనథ్ మండలం మాంగూర్ల దగ్గర ఉన్న సాత్నాల ప్రాజెక్టులో దూకి ఆత్మహత్య చేసుకోవడం రాష్ట్రవ్యాప్తంగా విషాదం నింపింది. ఇంటర్ బోర్డు విద్యార్థులు పరీక్షా కేంద్రానికి ఒక గంట ముందుకానే చేరుకోవాలని నిబంధన విధించడం వల్ల సంవత్సరం పాటు పుస్తకాలతో కుస్తీపట్టి ఎంతో బంగారు భవిష్యత్తు ఉన్న విద్యార్థులు పరీక్ష రాయకుండా తిరిగి వెనక్కి వెళ్లిపోవడం వల్ల వారికి సంవత్సరం పాటు చదువుకున్న చదువు వృధా అవుతుంది. ఇంటర్మీడి యట్ బోర్డు ఇకనైనా పునరాలోచించి ఇంటర్ వార్షిక పరీక్షల సమయంలో ఒక నిమిషం నిబంధనను సడలించి కనీసం అరగంట పాటు విద్యార్థులకు పరీక్ష హాల్లోకి అనుమతించే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కూడా సకాలంలో ఇంటర్ పరీక్షా కేంద్రాలకు హాజరై పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు సాధించాలని ఆత్మహత్యలు పరిష్కారం కావని జీవితంలో పోరాడి దేన్నైనా సాధించాలి.

కామిడి సతీశ్ రెడ్డి
జయశంకర్ భూపాలపల్లి
జిల్లా తెలంగాణ సామాజిక రచయితల సంఘం
రాష్ట్ర అధ్యక్షుడు

# వినయం హనుమ ఆభరణం !

తిరుమల : వినయంలో హనుమంతుడిని మించిన వారు లేరు. అందుకే ఆయన రాముడికి ప్రియభక్తుడయ్యాడు. అందుకే హనుమ పాదాలు పట్టుకుంటే బుద్ధి, వినయం లభిస్తాయంటారు. వినయం వల్ల విజయాలు దక్కుతాయి. వైఫల్యాలూ వనరుల్లాంటివి. వాటిని సానుకూల దృక్పథంతో జీవన పురోభివృద్ధికి వినియోగించాలి. సుందరకాండలో సీతమ్మ హనుమని పిలిచి..'అంతమంది వానరులొచ్చి అటుపక్కన సముద్రపు ఒడ్డున ఉండిపోయారు కదా, నువ్వొకడివే కదా ఇక్కడికి వచ్చావు, రేపు రామ, రావణ యుద్ధం జరిగితే ఎంతమంది వానరులు వస్తారు' అని సందేహం వ్యక్తం చేసారు. దానికి హనుమ అంటాడు 'అమ్మా! నీకు తెలుసుకదా, రాణివాసంలోని మహారాణి దగ్గరకు ఎవర్నయినా పంపాల్సి వచ్చినప్పుడు ప్రభువులు తమ దగ్గరున్న సేవకుల్లో అందరికన్నా పనికిమాలిన వాడెవడో వాడిని పంపిస్తారు. అమ్మా, సుగ్రీవుడు నన్ను పంపించాడంటే నాతో సమానులు, నాకన్నా అధికులున్నారు కానీ, నాకన్నా తక్కువ వాళ్ళు అక్కడ లేరమ్మా అన్నాడు. అదీ వినయం. సమస్యలు ఉత్పన్నం కావడానికి దారితీసిన అంశాలే పరిష్కార మార్గాలకూ కొత్తదారులు చూపుతాయి. అవరోధాలు, అపజయాలు, కష్టాలు మనసుపై కొంత ప్రతికూల ప్రభావం చూపుతాయి. తద్వారా మనిషి ఆరోగ్యాన్ని పాడుచెయ్యజూస్తాయి. ఒక్కోసారి అదీ మంచికేనని ఆలోచించే స్థాయికి మనిషి ఎదగాలి. శరీరం వ్యాధిగ్రస్తం అయినప్పుడు తెల్ల రక్తకణాలు పుట్టుకొచ్చి శత్రుకారకాలతో పోరాడతాయి. అదే రీతిన మనసు బాగా లేనప్పుడు 'తెలివి' రంగంలోకి దూకి మనిషిని అప్రమత్తం చేస్తుంది. ఇదంతా సహజాతి సహజంగా జరిగే ప్రాకృతిక ప్రామాణిక చర్య. ఇవన్నీ తెలియాలంటే మనిషి మనసు స్థిమితంగా ఉంచుకుని, సూక్ష్మస్థాయిలో జరుగుతున్నదాన్ని గమనించడం అలవరచుకోవాలి. ఆధ్యాత్మిక సత్యాలు, వైజ్ఞానిక వాస్తవాలు కేవలం గమనింపు ద్వారానే బయటపడతాయి. హనుమంతుడిలాగా వినయంగా ఆలోచిస్తే..అన్నీ చక్కబడతాయిన గుర్తించాలి.



ఆధ్యాత్మికం

# నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం







- **రెండు కోట్ల రూపాయలతో చేపట్టిన సిసి రోడ్డు, మంజీరా పైప్లైన్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద**
- **నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే.**

**కుత్బుల్లాపూర్, మార్చి 2 (నినాదం న్యూస్):** నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 2వ డివిజన్ లో దాదాపు రెండు కోట్ల రూపాయల నిధులతో చేపట్టిన సిసి రోడ్డు, మంజీరా పైప్ లైన్ పనులను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద, స్థానిక డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్ చిట్ల దివాకర్ తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన నగరాభివృద్ధి మన చేతుల్లోనే ఉందని, రానున్న రోజుల్లో మౌలిక వసతుల కల్పనకు మరిన్ని నిధులు కేటాయిస్తూ కుత్బుల్లాపూర్ లోని అన్ని ప్రాంతాలను వేగవంతంగా అభివృద్ధి చేస్తామన్నారు. అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా 99 లక్షల వ్యయంతో విజయ దుర్గ కాలనీ జిపిఆర్ లేఅవుట్ లో సీసీ రోడ్, 62లక్షల వ్యయంతో హెచ్ఎండబ్ల్యుఎస్ మంజీర వాటర్ పైప్ లైన్, 18లక్షల వ్యయంతో సింహపురి కాలనీ మెయిన్ రోడ్ గల టైల్కో నుండి సూర్య రెసిడెన్స్ వరకు సీసీ రోడ్, 47లక్షల వ్యయంతో రుద్ర కుటీర్ నుండి ప్లాట్ నె.20 రాయల్ విలేజ్ %ఢ% లోహిత అపార్ట్మెంట్స్ వెనుకాల వరకు సీసీ రోడ్, 26లక్షల వ్యయంతో ఎస్విఎల్ఎన్ అపార్ట్మెంట్స్ నుండి సుమన్ నిలయం వరకు మరియు సాయి ఎలైట్ రెసిడెన్సీ నుండి ప్లాట్ నె.4,5 నుండి శ్రీ చైతన్య రెయిన్ బో క్యాంపస్ కాంపౌండ్ వాల్ వరకు సీసీ రోడ్ వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభోత్సవాలు నిర్వహించడం జరిగింది. అదేవిధంగా మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం నూతన భవన నిర్మాణం కోసం 10 లక్షల రూపాయలతో చేపట్టనున్న పనులకు స్థానిక మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ తో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో కమిషనర్ రామకృష్ణారావు, దుండిగల్ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ, సీనియర్ నాయకులు శ్రీ కోలన్ గోపాల్ రెడ్డి గారు, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, నిజాంపేట్ బిఆర్ఎస్ అధ్యక్షులు,ఆయా డివిజన్ అధ్యక్షులు, మరియు అనుబంధ కమిటీల సభ్యులు,సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో హనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్, మార్చి 2 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మునిసిపాలిటీ, గండి మైసమ్మ,శంకర్‌నగర్, 10వ వార్డులో శ్రీహరిహర క్షేత్ర విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజ స్తంభ మహోత్సవంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ బొంగు నూరి ప్రభాకర్ రెడ్డి, 10వ వార్డ్ కౌన్సిలర్ నవిత శ్రీనివాస్ రెడ్డి,ఆలయ కమిటీసభ్యులు పాల్గొన్నారు.

## గుడిబండలో నూతన మసీదు ప్రారంభం...





**కోదాడ,మార్చి 2(నినాదం న్యూస్):** కోదాడ మండలం గుడిబండ గ్రామం లో శనివారం నూతన మసీదును ముస్లిం పెద్దలు హజ్రత్ మౌలానా ముఫ్తి తజ్ముహల్ హుస్సేన్ కాశ్మీ, హజ్రత్ మౌలానా అబ్దుల్ ఖాదర్ రషీద్,అలహజ్ మహమ్మద్ జాన్ షరీఫ్,ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ముస్లిం సోదరులు సామూహిక ప్రార్ధన చేసుకోవడానికి ఈ నూతన మసీదు ద్రోహదపడుతుందన్నారు. మసీదులో మౌలిక వసతులు కల్పనకు ప్రభుత్వాలు కృషి చేయాలని ఈ సందర్భంగా మత పెద్దలు కోరారు. హలీం మౌలానా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఈఓ సలీం షరీఫ్, అల్తాఫ్ హుస్సేన్, గ్రామ తాజా మాజీ సర్పంచ్ లంకెల అలివేలు మంగమ్మ, బహుద్దిన్ , హసన్ వలి ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## పంచాయత్ రాజ్ సంఘటన్ సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**మల్కాజిగిరి, మర్చి 2(నినాదం న్యూస్):** శంషాబాద్ లోని మల్లికా కాన్వెన్సన్ లో శనివారం జరిగిన రాజీవ్ గాంధీ పంచాయత్ రాజ్ సంఘటన్ రాష్ట్రస్థాయి సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షులు మోమిన్ బాషా, నరసింహ గౌడ్, ఆశ, కీర్తి, గణేష్, వెంకటేష్ గౌడ్, తదితరులు తరలి వెళ్లారు.

## పలు సమస్యలపై అధికారులతో పర్యటించిన కార్పొరేటర్ శవణ్






**మల్కాజిగిరి, మార్చి2(నినాదం న్యూస్):** మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని సఫిల్ గూడ, బలరాంనగర్, ఆనందబాగ్, విష్ణుపురి కాలనీ తదితర ఏరియా లలో శనివారం ట్రాఫిక్, ఇంజనీరింగ్, టెలీకామ్, శానిటైజషన్, రాంకీ తదితర సమస్యలపై కార్పొరేటర్ శ్రవణ్ అధికారులతో కలిసి పర్యటించారు.కార్పొరేటర్ మాట్లాడుతూ సఫిల్ గూడ చౌరస్తాలో ఉన్న రాళ్లను, గోడను తొలిగించి రోడ్డును వెడల్పు చేయడం జరిగినది. టెలీకామ్, ఇంజనీరింగ్ సిబ్బందికి ఆనందబాగ్ చౌరస్తాలో టెలికామ్ బాక్స్ జరపాలని, రోడ్ ప్యాచ్ వర్క్స్ చేయాలని, బలరాంనగర్‌లో కాలనీ వాసులతో, శానిటైజషన్ సిబ్బంది తో కలిసి శానిటైజషన్ డ్రైవ్ చేశారు. సేవరేజ్ పైప్ లైన్ పనులు చెప్పటాలని వాటర్ వర్క్స్ మేనేజర్ కు సూచిం చారు. సఫిల్ గూడ ట్యాంకబండ్ విస్తరణ, ఆధునికరణకు చర్యలు, ప్రతిపాధనలను తయారు చెయ్యాలని అధికారులను కోరారు. చెత్త రోడ్ పై లేకున్నా కృషి చేసిన శానిటైజషన్ సిబ్బందిని అభినందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సి.ఐ శివ శంకర్, జి.హెచ్.ఎం.సి అధికారులు రమేష్, దీపక్, శానిటైజషన్ శ్రీనివాస్, బాలమణి, గిరి, ఊర్మిళ, సురేందర్ రెడ్డి, దేవేందర్, గోపాల్, సూరజ్ సింగ్, సునీల్ యాదవ్, ఆధ్వట్ కుమార్, నాగరాజ్ శ్రీనివాస్ పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## కొడవటంచ ఆలయ చైర్మన్‌గా బిక్షపతి...?!

**15 మంది సభ్యులతో కమిటీ ప్రతిపాదనలు పంపిన అధికారులు**

**రెండు రోజుల్లో అభివృద్ధి కమిటీ ఏర్పాటు**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మార్చి 02 నినాదం న్యూస్ ఃః:** రేగొండ మండలంలోని కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి ఆలయ చైర్మన్ పదవి అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ముల్కనూరు బిక్షపతికి దక్కనుంది. ఇప్పటికే 15 మంది ధర్మకర్తలతో అధికారులు ప్రతిపాదన పంపినట్లు తెలిసింది. ఈనెల 19 నుంచి కొడవటంచ ఆలయంలో లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. అయితే ఈ జాతరకు అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆదేశాల మేరకు చైర్మన్ తో పాటు 14 మంది ధర్మకర్తల లిస్టును దేవాదాయ శాఖకు పంపినట్లు సమాచారం. మడతపల్లి, గూడేపల్లి, లింగాల, కోడవటంచ గ్రామాలకు చెందిన వారిని ధర్మకర్తలుగా తీసుకున్నట్లు తెలిసింది. రెండు రోజుల్లో ఈ కమిటీని అధికారులు అధికారికంగా ప్రకటించనున్నట్లు విశ్వాసనీయ సమాచారం.

## కలియుగ దైవం శ్రీనివాసుడి దయతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి





### ఎమ్మెల్యే కేపీ.వివేకానంద

**కుత్బుల్లాపూర్, మార్చి 2 (నినాదం న్యూస్):** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి గోకరాజు రంగరాజు కాలేజీ రోడ్డులోని పెద్దమ్మ తల్లి దేవాలయంలో ఎమ్మెల్యే కేపీ. వివేకానంద స్థానిక మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ దన్‌రాజ్ యాదవ్‌తో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్ప్రింగ్ విల్లే కాలనీలోని శ్రీ వేంకటేశ్వర శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ శివ నందీశ్వర గణపతి సుబ్రహ్మణ్య సాయినాథ దేవాలయంలో కాలనీవాసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రథమ బ్రహ్మోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దైవచింతనతో మానసిక ప్రశాంతత లభించడమే కాకుండా చేపట్టిన పనుల్లో విజయం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక 30వ డివిజన్ కార్పొరేటర్ కోలన్ మీన సునీల్ రెడ్డి గారు, పలువురు కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ అధ్యక్షులు, ఆయా డివిజన్ అధ్యక్షులు, అనుబంధ కమిటీల సభ్యులు,సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు,స్ప్రింగ్ విల్లే కాలనీ అసోసియేషన్ సభ్యులు,ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### కంకోల్ జెడ్పిహెచ్ఎస్1998-99 బ్యాచ్


### గత స్మృతులు నెమరు వేసుకున్న విద్యార్థులు



**మునిపల్లి మార్చ్ 2 (నినాదం న్యూస్ ):** సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం కంకోల్ గ్రామంలో గల లక్ష్మీ కన్వెన్షన్ హాల్లో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1998 - 99 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా 1998 -99 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులందరూ కలసి పూర్వ అధ్యాపకులు బెంజిమెన్, వాసు, రామచంద్రయ్య, ఇతర అధ్యాపకులను ప్రత్యేకంగా ఆహ్వానించి వారిని ఘనంగా సన్మానించారు. వారితో కలిసి గత స్మృతులను, అనుబంధాలను పంచుకున్నారు. ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు తమ కుటుంబాలతో కలిసి రావడం తో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ కుటుంబ సభ్యులతో కలిసి పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి తమ ఆనందాన్ని పంచుకున్నారు. కంకోల్ గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థులు జనార్ధన్, శ్రీశైలం, రాజేశ్వర్, సంతోష్, అరుణ, అంజలి, గౌరిష, సుమిత్ర లు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

# ఉద్దేశపూర్వకంగా కుట్ర చేసి నన్ను సస్పెండ్ చేశారు

### చింతల దామోదర్ రెడ్డి



**చౌటుప్పల్ మర్చి 2(నినాదం న్యూస్ )** చౌటుప్పల్ సింగిల్ విండో చైర్మన్ పదవి తొలగించడం పై ప్రెస్ మీట్ నిర్వహించిన చింతల దామోదర్ రెడ్డి వారు మాట్లాడుతూ బిల్డింగ్ తీర్మానం,కమిటీ మిస్ గైడ్, రోజు వారి సిబ్బంది నియమించిన వాటిపై నాకు నోటీసులు ఇవ్వడం జరిగింది.ప్రతి అంశం పై అందరి సభ్యులతో తీర్మానం చేయడం జరిగిందన్నారు.దాతల సహాయం తో ఆడిటోరియం 67లక్షలతో తీర్మానం చేయడం చేసి కమిటీ చేయడం జరిగింది.మొత్తం 13 మంది కమిటీ ద్వారా ఈ సొసైటీ జరిగింది అన్నారు.అదనపు సిబ్బంది కి డీసీసీబీ అకౌంట్ ద్వారా వారికీ చెలింపు చేయడం జరిగింది.ఉద్దేశం పూర్వకంగా నా పై కుట్ర చేయడం జరిగింది అని అన్నారు.రాజకీయ కారణంగా నన్ను సస్పెండ్ చేశారు.8 కొట్లా నుండి 10 కొట్లా సొసైటీ ని విస్తరణ చేయడం జరిగిందన్నారు.కాంగ్రెస్ పార్టీ లోకి రాకపోవడంతో ఇలాంటి అభియోగాలు మోపారు.దీని పై అధికారులు పిర్యాదు చేస్తాను.13 మంది సభ్యులు ఉన్నారు సొసైటీ లో12 మంది సభ్యులు నాతో వున్నారు.అధికారం యొక్క పలుకుబడితో నాకు నోటీసులు ఇచ్చారన్నారు. అభివృద్ధి కోసం పాటు బడిన నన్ను ఇలా చేయడం భావ్యం కాదు.నా మీద మోపిన ఆరోపణలు సంబందించిన అంశాలు పై అధికారులు కు వివరణ ఇచ్చాను.అందరికి నిజం తొందరలో తెలుస్తుంది అని అన్నారు.

# ఘనంగా యువతేజం జన్మదిన వేడుకలు

### అంబరాన్నంటేలా సంబరాలు...ప్రతి గ్రామంలో అన్నదానాలు

### అన్నకోసం తముళ్ల ప్రేమాభిమతం.. పుష్పగుచ్చాలు, సన్మానాలతో రవితేజ విషేస్





**సంగారెడ్డి ప్రతినిధి, మార్చ్ 2(నినాదంన్యూస్)** యువ కెరటం, ఆపదలో ఆపన్న హస్తుడు ఫసల్వాదీ గ్రామ ఉప సర్పంచ్‌గా పట్నం రవితేజ జన్మదిన వేడుకల్లో అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా గ్రామాల్లో కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కులసంఘాల నాయకులు, యువత పుష్పగుచ్చాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఊరూవాడా కేకులు కట్ చేసి తమ యువనేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ సామాజిక మాధ్యమాలలో పోస్టులతో హోరెత్తించారు. తండ్రి అధికారంతో ప్రజలకు సేవ చేస్తూ ముందుకెళుతున్నాడు. తండ్రి పెద్ద పదవిలో ఉన్నాడన్న అనే గర్వాన్ని ఏ మాత్రం తలకెక్కించుకోకుండా సామాన్యుడిలా వ్యవహరిస్తూ, సామాన్యుల సమస్యలని పరిష్కరిస్తున్నారు.ప్రతి రోజు తన దృష్టికొచ్చిన ఏ సమస్యని పక్కనబెట్టకుండా వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ఇంతలా సేవలు చేస్తున్నాడు యువనాయకుడు పట్నం రవితేజ. ఇటీవల వర్షాభావం వల్ల నెలకొన్న సమస్యలను గ్రామాల్లో కు స్వయంగా తిరిగి బాధితులకు భరోసానిచ్చారు. అందుకెనేమో రవితేజకు అంత ఆదరణ. ప్రేమానురాగాలతో ఆయన జన్మదినాన్ని ఘనంగా నిర్వమించి తమ అభిమాతాన్ని చాటుకున్నారు.



**రవితేజ అంటే ఎంతకంత స్పెషల్...**

చిన్నప్పట్నుంచి తండ్రి రాజకీయాలకు, ప్రజలకు సేవ చేసే తత్వాన్ని బాగా దగ్గరగా చూసిన రవి తేజ నాయకుడంటే తండ్రిలా ఉండాలె అని చిన్నతనం నుంచే ఓ నిర్వచనానికి వచ్చాడు. ఎదిగినా కొద్దీ తండ్రి వ్యవహార దక్షత, ప్రజా సేవ పట్ల మరింత ఆకర్షితడవుతూ వచ్చాడు. తండ్రి అడుగు జాడల్లో నడుస్తూనే తనకంటూ ఓ ప్రత్యేక ముద్రను వేసుకునేందుకు ఎప్పుడూ ముందుండేవాడు. తండ్రి అంచెలంచెలుగా ఎదుగుతున్న క్రమంలో రవితేజకు నియోజకవర్గ ప్రజలతో మరింత దగ్గరయ్యే అవకాశం దొరికింది. ఏ ఆపద ఎవరికొచ్చినా%ొా% పిలిస్తే పలికే నాయకుడిగా తనే ముందుంటూ వారికి భరోసాగా నిలుస్తున్నాడు. ఎవరు తనువు చాలించినా%ొా% వారి అంత్యక్రియల్లో పాల్గొని ఆ కుటుంబాలకు పెద్దన్నగా గుండె ధైర్యాన్ని నింపుతున్నాడు. ఇతోధికంగా సహాయం చేస్తూ అండగా నిలుస్తున్నాడు.ఎవరికేమీ ఆపద వచ్చినా నేనున్నాననే అభయాన్నిచ్చి ప్రజలకు కొత్త ఆశాకిరణంగా రవితేజ ఇప్పుడు పరిపక్వత చెందిన నాయకుడిగా రూపుదిద్దుకున్నాడు. విద్యావంతుడు, సమస్యలపై సత్వరం స్పందించే గుణం పట్నం రవితేజది.

**నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో..**

ఆయన సోషల్ మీడియాలో బాగా యాక్టివ్ గా ఉంటూ...నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. త్రాగునీరు, డ్రైనేజ్, రోడ్లు, దోమలు, డంపింగ్ యార్డ్ ఇలాంటి అనేక సమస్యలకు చెక్ పెట్టి ప్రజల మన్ననలని పొందుతున్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని దోచుకుంటున్న తనయులకు బుద్ధి చెప్పేలా వారసుడు అంటే ఇలా ఉండాలని అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారు. అలాగే తన సొంత గ్రామం ఫసల్‌వాదికి గ్రామ సర్పంచ్ అయినా తన తల్లితో పాటు ఉప సర్పంచ్‌గా విధులు నిర్వహిస్తూనే సామాజిక సేవల్లో కూడా పాలుపంచుకొని నియోజకవర్గ వ్యాప్తంగా సేవలను అందిస్తున్నాడు. గ్రామాన్ని ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడంతో పట్నం రవితేజ పాత్ర ఎంతో కీలకం. అందుకే రవితేజ జన్మదినాన్ని ప్రతి గ్రామంలో ఒక పండుగలా నిర్వహించుకున్నారు.

# గాదె శ్రీనివాస్ రెడ్డి ఆశయాలను సాధించాలి

### వర్ధంతి సభలో జూలకంటి



**మిర్యాలగూడ, మార్చి 2(నినాదం న్యూస్ ):** గాద శ్రీనివాస్ రెడ్డి ఆశయాలను సాధించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. గాదె శ్రీనివాసరెడ్డి వర్ధంతి సందర్భంగా శనివారం పట్టణంలోని రామచంద్రపురం గాదె శ్రీనివాస్ రెడ్డి స్థూపం వద్ద పూలమాలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ డివిజన్ ప్రాంతంలో ఎర్రజెండా నాయకత్వంలో పేదల పక్షాన అనేక పోరాటాలు సాగించాలని గుర్తు చేశారు. పార్టీ నిర్మాణం కోసం కృషి చేశారని చెప్పారు. పేదలకు భూ పంపిణీ చేయాలని అనేక ఉద్యమాలు సాగించి ఎంతో మంది పేదలకు ఇండస్థలాలు ఇప్పించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. నిరంతరం పేద ప్రజల పక్షాన ఉద్యమాలు జరిపి పార్టీ బలోపేతం కు పాటుపడ్డారన్నారు. ఆయన చేసిన ఉద్యమాలను ఆదర్శంగా తీసుకొని కార్యకర్తలు ప్రజా సమస్యలపై బలమైన పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు మూడవత్ రవి నాయక్, భవాండ్ల పాండు, రాగిరెడ్డి మంగా రెడ్డి, పరుశురాములు, తిరుపతి రామ్మూర్తి, వినోద్ నాయక్, గాదె పద్మ, కోటి రెడ్డి, పగిడోజు రామ్మూర్తి, కోడి రెక్క మల్లయ్య, గోవర్ధనా, వెంకట్ రెడ్డి, గోవింద్ రెడ్డి, రామారావు,పాపా నాయక్, బిక్షం, కె.రమేష్, కృష్ణయ్య,నాగేంద్ర ప్రసాద్, పులమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 'గృహజ్యోతి' పథకం పేదలకు ఒక వరం

- 30 రోజులకి 200 యూనిట్లు వస్తే ఉచితం..
- విద్యుత్ అధికారులు అందుబాటులో ఉండాలి
- ధరణిలోపాలపై దళారులను ఆశ్రయించవద్దు
- సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి దయానంద్




**సత్తుపల్లి మార్చ్ 2 (నినాదం న్యూస్):** వంద రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో భాగంగా శనివారం నాడు సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ చేతుల మీదుగా గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డు ఉన్న ఇంటి యజమాని కి 200 యూనిట్ల వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత కరెంటు అందిస్తుందని, సరాసరి రోజుకు ఆరు యూనిట్లు వాడుకుంటే ఉచితం లభిస్తుందని ప్రజలు విద్యుత్ ను ఆదా చేసి ఈ పథకం ద్వారా లబ్ధి పొందాలని విజ్ఞప్తి చేశారు. సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా యాభై ఒక్క వేల 279 మంది లబ్ధిదారులు ఈ పథకాన్ని వినియోగించుకుంటున్నారని తెలిపారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన వారు అందరూ అర్హులని, నియోజకవర్గ వ్యాప్తంగా ఇంకా 15 వేలమంది తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్నారని వారు కూడా ఎం.డి.ఓ, మున్సిపల్ కార్యాలయాలలో దర ఖాస్తు చేసుకోవాలని కోరారు. అద్దెకు ఉంటున్న వారు కూడా తెల్ల రేషన్ కార్డు కలిగి ఉంటే వారు కూడా అర్హులేనని తెలిపారు. నియోజక వర్గ వ్యాప్తంగా 61 శాతం మంది గృహజ్యోతి ద్వారా లబ్ధి పొందుతున్నారని తెలియజేశారు. మహిళలు 200 యూనిట్లు కంటే తక్కువ విద్యుత్ వాడుకొని ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీని పొందాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ద్వారా స్కూలు, కాలేజీలు, ప్రభుత్వ రంగ, ప్రవేటు ఉద్యోగాలకు వెళ్లే మహిళలు లబ్ధి పొందుతున్నారని అదేవిధంగా గృహజ్యోతి ద్వారా కూడా లబ్ధి పొందాలని తెలిపారు. ఈ క్రమంలో విద్యుత్ శాఖ అధికారులు కూడా ప్రజలతో సమన్వయం కావాలని, వారి అవసరా లను గుర్తించి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ మాట్లాడుతూ గృహజ్యోతి పథకం ద్వారా లబ్ధిదారులకు సబ్సిడీ అందాలంటే 30 రోజుల్లోనే బిల్లులు తీయాలని, సామాన్య ప్రజలకు విద్యుత్ శాఖ అధికారులు అందుబాటులో ఉండాలని కోరారు. కొంపల్లి కాలనీ, జంగాల కాలనీలు కొత్తగా ఏర్పడ్డాయని అవి ఏ పంచాయతీలో కూడా విలీనం కానందున విద్యుత్ సౌకర్యం లేక అక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విద్యుత్ అధికారులు వారి కాలనీలలు సందర్శించి విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని కోరారు. రాబోయే వేసవి కాలంలో రైతులకు కరెంట్ అవసరం అధికంగా ఉంటుందని విద్యుత్ అధికారులు ప్రజలు ఎవరు ఫోన్ చేసినా వెంటనే స్పందించాలని, విద్యుత్తు లైన్ల మరమ్మతులు ఏమైనా ఉంటే ఎమ్మెల్యే ఫండ్ ద్వారా సరిచేయాలని సూచించారు. ధరణి లోపాలను సరి చేసుకోవటానికి రైతులు దళారులకు లంచాలు ఇవ్వద్దని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సత్తుపల్లి పట్టణంలోని గృహజ్యోతి లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి గృహజ్యోతి పథకం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు, మున్సిపల్ కమిషనర్, గృహజ్యోతి లబ్ధిదారులు, దొడ్డ శ్రీనివాసరావు, చల్లగుండ్ల నరసింహారావు, గాదె చెన్నారావు, కమల్ పాషా, ఉడతనేని అప్పారావు, గ్రాండ్ మౌలాలి, సత్తుపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 88 శాతం ఉత్పత్తి



**ఇల్లందు,మార్చి2(నినాదం న్యూస్):** సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాకు ఫిబ్రవరి నెలకు నిర్దేశించిన 5.17 లక్షల టన్నులకు గాను 4.51 లక్షల టన్నులతో 88 శాతం ఉత్పత్తి సాధించడం జరిగిందని ఏరియా జియం జాన్ ఆనంద్ తెలిపారు. శనివారం స్థానిక విలేకరులకు ఉత్పత్తి వివరాలను వెల్లడించారు. 1.74 లక్షల టన్నుల బొగ్గును రైల్వే మార్గం ద్వారా,0.67 లక్షల టన్నుల బొగ్గును రోడ్డు మార్గం ద్వారా,ఆర్సిహెచ్పి ద్వారా 1.33 లక్షల టన్నులు మొత్తం 3.74 లక్షల టన్నుల బొగ్గును బట్వాడా చేయడం జరిగిందన్నారు. ఫిబ్రవరి నెలలో 47 రేకుల ద్వారా బొగ్గు రవాణా చేశామని తెలిపారు.రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేసిన సంబంధిత అధికారులు,సూపర్వైజరర్లు, ఉద్యోగులకు జియం ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## మావోయిస్టులు హింసను వీడి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి

### ఎస్సై రతీష్



**ఆళ్లపల్లి మార్చి 2 నినాదం న్యూస్:** మావోయిస్టులు హింసను వీడి జనంలో కలిసి అభివృద్ధిలో భాగం కావాలని స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్సై రతీష్ పిలుపునిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు ఎస్ఐ శనివారం ఆళ్ళపల్లితో పాటు మర్కోడు,అనంతోగు, పెద్ద వెంకటాపురం తదితర గ్రామాల్లో ప్రధాన కూడళ్లలో మావోలకు అవగాహనకై ఫ్లెక్సీలు పెట్టించారు. ఎస్సై మాట్లాడుతూ..మావోయిస్టులారా! మీ కోసం ఎప్పటికీ మీ కుటుంబం ఎదురుచూస్తుందని, మీ ఊరు రమ్మంటుందనే విషయాన్ని దృష్టిలో ఉంచుకుని హింసా మార్గం వీడాలన్నారు. మీ స్వేచ్ఛకు, అభివృద్ధికి భరోసా తెలంగాణ ప్రభుత్వమని, కాలం చెల్లిన సిద్ధాంతాలు వీడి, పోతే తిరిగి రాని అమూల్యమైన జీవితాన్ని కాపాడుకోవడం మీ చేతుల్లోనే ఉందని చెప్పారు. పోలీసుల వద్దకు వచ్చి వెంటనే మీ ఇంటికి క్షేమంగా వెళ్లొచ్చని హామీ ఇచ్చారు. మీకు తెలంగాణ ప్రభుత్వం సైతం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కె.ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

### రూరల్ సిఐ సర్వయ్య



**కేసముద్రం మార్చి 2 (నినాదం న్యూస్):** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఈ నెల 16న నిర్వహించే లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య కోరారు. కేసముద్రంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ లోక్ అదాలత్ లో మహబూబాబాద్ రూరల్ సర్కిల్ పరిధిలోని కేసముద్రం, మహబూబాబాద్ రూరల్, కురవి మండలాలకు చెందిన పెండింగ్ లో ఉన్న కేసులకు సంబంధించిన వారు ఇరువర్గాలు రాజీ పడే అవకాశం ఉందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆయన వెంట ఎస్సై ఎం.వంశీధర్ ఉన్నారు.

## మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం



ముదిగొండ 2 (నినాదం న్యూస్) మండల కేంద్రంలో మండల నాయకులు యాంద్రాతి నాగరాజు మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ సంస్మరణ సభలో ఎం ఎస్ పి మండల కో కన్వీనర్ పడిశాల నాగేశ్వరరావు మాదిగ, మండల సీనియర్ నాయకులు కట్టకూరి సురేష్ మాదిగ లు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లడుతూ మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం యావత్తు మాదిగ జాతి వారి అమరత్వం మరువలేనిదని, జాతి అస్థిత్వం కోసం, ఆత్మగౌరవం కోసం, హక్కుల కోసం దండోరా పోరులో భాగమై తమ విలువైన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన మాదిగ అమరులు వీరులు, వారు ఎల్లపుడూ మాదిగ ప్రజల గుండెల్లో నిలిచే ఉంటారనీ వారి త్యాగాలను స్మరిస్తూ మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. అలాగే మాదిగ అమరుల ఆశయ సాధన కోసం మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో జాతి యావత్తు పునరంకితమై ముందుకు సాగాలి. జాతి కోసం సమాజ బాగు కోసం సామాజిక న్యాయ నినాదమై ఉద్యమించాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఇరుకు రమేష్ మాదిగ, గ్రామ నాయకులు కట్టకూరి ఉమా రావు, బలంత్ కిరణ్, బలంతు వీరబాబు, దున్న నాగబిక్షం, చింత మాల్సుర్, గుంజులూరి వెంకటేష్, బొడ్డు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అరుదైన వ్యాధులపై వైద్యులు అవగాహన కలిగి ఉండాలి



**ఖమ్మం, మార్చి, 2:( నినాదం న్యూస్):** అరుదైన వ్యాధులపై అవగాహన కలిగివుండాలని ఇండియన్ ఆర్గనైజేషన్ ఫర్ రేర్ డీసీజేస్ అధ్యక్షులు, సిఇఓ ప్రొ. ముత్యాల రామయ్య అన్నారు. నేడు (ఆదివారం) స్థానిక ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్ (ఐఎంఏ) లో అరుదైన వ్యాధులపై అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సదస్సు ఉ. 9.30 నుండి మ. 1.30 వరకు జరుగుతుందని ఆయన అన్నారు. ఇట్టి సదస్సును రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభిస్తారని, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, వైద్యాధికారులు, నిపుణులు ఈ సదస్సు లో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ సదస్సులో పాల్గొని, నిపుణులతో అరుదైన వ్యాధులపై ఆలోచనలు పంచుకోవడానికి, వనరులు, సహాయక సేవల గురించి తెలుసుకోవడానికి మంచి అవకాశం లభిస్తుందని, ఈ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని ప్రొ. ముత్యాల రామయ్య అన్నారు.

## చదువుతోనే సామాన్యుడు శక్తివంతంగా మారవచ్చు


### విద్య తోనే సమాజంలో గౌరవం, ముందడుగు సాధ్యం



**వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 2 (నినాదం న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ 19వ డివిజన్ కాశీబుగ్గ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నరేంద్ర నగర్ (గుడిబడి) పాఠశాలలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రవణ్ కుమార్ అధ్యక్షతన, ఆరోగ్య మిత్ర, స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో భారతి చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో జరిగిన ప్రేరణ కార్యక్రమ%శీ% లో డాక్టర్ పరికిపండ్ల అశోక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆరోగ్య మిత్ర, స్వచ్ఛంద సంస్థ, గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థు లకు ఉచిత ప్రేరణ సదస్సులు నిర్వహించడం అభినంద నియమన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థుల పరీక్ష ఫలితాలను పెంపొందించుట కొరకు పరీక్షల్లో విజయం సాధించాలంటే, ఉచితంగా ప్రేరణ సదస్సులు, సైకాలజిస్ట సంఘం సహకారంతో నిర్వహిస్తున్నామని, విద్యార్థులు, సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు సద్వినియోగ పరచుకోవాలని, వివరాలకు ఫోన్ నెంబర్ 9989310141 లలో సంప్రదించాలని తెలిపారు.విద్యార్థులు లక్ష్యాలు ఏర్పాటు,చదువుకునే పద్ధతులు, జ్ఞాపకశక్తి మెలకువలు, టెన్షన్ అధిగమించే మార్గాలను సోదాహ రణంగా విద్యార్థులకు వివరించారు.తాత్కాలికమైన సమస్యల వల్ల శాశ్వతమైన జీవితానికి చరమాంక%శీ% పాడ వద్దని, ఆత్మహత్యలకు చేరువ కావద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ ఆడెపు రాజేంద్రప్రసాద్, ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజ, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు అజయ్ బాబు, యాకూబ్ పాషా, సంపత్, సౌకతలి, శ్రీవాణి, సునీత దేవి, సరోజినీ దేవి, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సకల జనుల్లో కారుణ్య శాంతి పెరగాలి

- మనసు శిలను చెక్కేది శిలువ కరుణే.
- ఖమ్మం ఆర్సిఎం పీఠాధిపతి బిషప్ ఉడుముల బాల.
- బిషప్‌ను గజమాలతో సన్మానించిన కరుణగిరి డైరెక్టర్ మాథ్యూ వరప్రసాద్ రాజు,మత గురువులు.
- వేడుకల్లో హెూరెత్తిన నృత్యాలు, కోలాటం ప్రదర్శనలు..



**ఖమ్మం , మార్చి 2, ( నినాదం న్యూస్):** లోకంలోని సకలజనుల్లో కారుణ్య శాంతి పెరిగినప్పుడే కరుణామయుని నుంచి నిత్య రక్షణ లభిస్తుందని ఖమ్మం ఆర్ సీఎం పీఠాధిపతి బిషప్ ఉడుముల బాల పేర్కొన్నారు. కరుణగిరి ఉత్సవాల్లో శనివారం జరిగిన ముగింపు వేడుకలు కరుణగిరి డైరెక్టర్ మాథ్యూ వరప్రసాద్ రాజు అధ్యక్షతన జరుగగా ఈ వేడుకలకు బిషప్ ఉడుముల బాల ముఖ్యఅతిథిగా హాజరై భక్తులకు దైవ సందేశాన్ని అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనులకు శాంతి, కరుణ, సమాధానం, విశ్వశాంతి లోక రక్షకుడైన ఏసుప్రభు ద్వారానే అందుతుందని తెలిపారు. భక్తుల మనసు శిలను చెక్కేడం సిలువపై వేలాడి తన కరుణను, రక్షణను అందించిన ఏసుప్రభు ద్వారా సంభవిస్తుందన్నారు. పవిత్రమైన కరుణగిరి ఉత్సవాలకు హాజరైన భక్తులందరికీ కరుణగిరినాథుని బోధనలు దిశా నిర్దేశం చేస్తున్నాయన్నారు. ప్రతి మనిషి సాటివారి గురించి సానుకూలంగా ఆలోచించి అందరి రక్షణ గురించి కృషి చేయాల్సిన అవసరం భక్తులపై ఉందన్నారు. ప్రకృతిని కాపాడడం అంటే దేవుడికి సహాయం చేయడమేనని వివరించారు. కరుణగిరి డైరెక్టర్ మాథ్యూ వరప్రసాద్ రాజు మాట్లాడుతూ గత నాలుగు రోజులనుంచి జరిగిన కరుణగిరి ఉత్సవాల్లో రెండు రాష్ట్రాల నుంచి లక్షలాదిగా భక్తులు తరలివచ్చి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొనడం జరిగిందన్నారు. ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసేలా జరిగిన ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భక్తులు స్వచ్ఛందంగా అంకితభావంతో పాల్గొన్నారని పేర్కొన్నారు. దివ్య పూజ అనంతరం బిషప్ ఉడుముల బాల ను కరుణగిరి డైరెక్టర్ మాథ్యూ వరప్రసాద్ రాజు , అంతర్జాతీయ దైవ సందేశకులు పసుపులేటి యుగల్ కుమార్, రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చిన మత గురువులు అంతా కలిసి గజమాలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. పాల్వంచ కళాబృందం ఆలపించిన గేయాలు అందరిని అలరించాయి. చివరి రోజు జరిగిన వేడుకల్లో ప్రదర్శించిన నృత్యాలు , కోలాటం పోటీలు ఉర్రూతలూగించాయి. అనంతరం పోటీల విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమాల్లో కరుణగిరి డైరెక్టర్ మాథ్యూ వరప్రసాద్ రాజు , సహాయ గురువు కొమ్ము నవీన్, మాదాను రాజు, సిస్టర్ అమూల్య,వివిధ ప్రాంతాల మత గురువులు, ఫాదర్ లు, బ్రదర్స్, సిస్టర్స్, నిర్వహణ కమిటీ ,యూత్ కమిటీ సభ్యులు, ట్రాఫిక్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని కడవరకు మోసిన మోకాళ్ల వెంకన్న

### మోకాళ్ల వెంకన్న సంస్మరణ సభలో వక్తలు



**కారేపల్లి, మార్చి 2 (నినాదం న్యూస్):** కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని కడవరకు మోసిన నిఖారైనా కార్యకర్త మోకాళ్ల వెంకన్న అని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు అన్నారు. కారేపల్లి మండలం ఎర్రబోడు గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ సభ్యుడు మోకాళ్ల వెంకన్న (62) ఇటీవల మూత్రపిండాల వ్యాధితో మృతి చెందాడు. ఆయన సంస్మరణ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన గిరిజన సంఘం, సీపీఎం నాయకులు మోకాళ్ల వెంకన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వజ్జా రామారావు మాట్లాడుతూ సీపీఎం సిద్ధాంతానికి కట్టుబడిన నికార్సైనా కార్యకర్త అని కొనియాడారు. మాణిక్యారం, ఎర్రబోడు ప్రాంతాల్లో అనేక పోరాటాలలో భార్య మోకాళ్ల కౌసల్యతో కలిసి పని చేసిన మార్గదర్శకుడన్నారు. వెంకన్న సంస్మరణ కార్యక్రమానికి సీపీఎం నాయకులు పండగ కొండయ్య, కుర్సం శ్రీను, బజెట్ల గోవిందరావు, పూనెం బాబు, కుందనపల్లి పవన్, చరప వీరస్వామి తదితరులు పాల్గొన్నారు..

## గృహజ్యోతి పథకం ప్రారంభం:

### ఎంపీడీవో రమాదేవి



**ఆళ్లపల్లి మార్చి 2 నినాదం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహ జ్యోతి పథకాన్ని మండల కేంద్రంలోని ఎంపీడీవో రమాదేవి ప్రారంభించారు ఈ పథకం ద్వారా తెల్ల రేషన్ కార్డు కలిగి అర్హులైన కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తుందని ఆమె తెలిపారు ఒకవేళ ఎవరికైనా ఏదైనా కారణాలవల్ల జీరో కరెంట్ బిల్లు రాకపోతే ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అట్టివారు మరల తెల్ల రేషన్ కార్డు ఆధార్ కార్డు తీసుకొని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న తర్వాత ఈనెల కరెంట్ బిల్లు ను మార్చి ఫోన్ నెంబర్ కి సందేశం పంపడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రేస్ ఎల్లయ్య,లైన్మెన్ జగన్, పవన్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు

## మంత్రి కొండ సురేఖకు పాలాభిషేకం చేసిన మహిళామణులు



**వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 02 (నినాదం న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ 42 వ డివిజన్ రంగసాయి పేట, వరంగల్ తూర్పు లో మంత్రి కొండా కు పాలాభిషేకం చేసిన 42 వ డివిజన్ మహిళా మణులు. తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రటించిన ఆరు గ్యారంటీల అమలులో భాగంగా 200 యూనిట్ల లోపు ఉన్న లబ్దిదారులకు ఉచితంగా కరెంటు ఇచ్చే అమలులో వరంగల్ తూర్పు నియోజకవర్గం 19 వ డివిజన్ భగత్ సింగ్ నగర్ లో జీరోకరెంటు బిల్ రషీదు ను లబ్దిదారులకు అందజేసిన రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయా శాఖ మంత్రి కొండా సురేఖ, మురళీధర్ రావు కు, రాష్ట్ర రధ సారధి ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రి లకు శనివారం వరంగల్ తూర్పు నియోజకవర్గం 42 డివిజన్ మహిళా నాయకురాలు సోమ లక్ష్మి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ డివిజన్ నాయకురాలు సోమ లక్ష్మి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధికి సాధ్యపడుతుందని, గత ప్రభుత్వం పేద, బడుగు బలహీన వర్గాలకు చేసిందేమి లేదని, బి ఆర్ ఎస్ ప్రభుత్వం వల్ల తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి లో 10 సంవత్సరాలు వెనుక పడి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు, అంబేడ్కర్ యువజన కాలనీ వాసులు చాగంటి నాగరాజు (రెబెల్), అనూష, రజిత, నిరోషా, ప్రియాంక, అఫ్రిన్, ముసరత్, సోనాం, యాకుబీ, మానస, సుజాత, కవిత తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

**ఖమ్మం, మార్చి 2:( నినాదం న్యూస్):** ఆదివారం నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో పల్స్ పోలియో కు సంబంధించి పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదేళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు ఖచ్చితంగా వేయించాలని అన్నారు. నేడు (మార్చి 3, ఆదివారం) జిల్లా వ్యాప్తంగా పోలియో చుక్కల కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. 4, 5 తేదీల్లో కూడా మాపప్ కార్యక్రమం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో 1,30,747 మంది ఐదేళ్లలోపు పిల్లలను గుర్తించినట్లు, వారందరికీ చుక్కలు వేసేందుకు ఏర్పాటు చేశామన్నారు. 950 పోలియో బూత్‌లు, రైల్వే, బస్ స్టేషన్ల వద్ద 30 బూత్‌లు ఏర్పాటు చేశామని అన్నారు. 30 మొబైల్ బృందాలు, 3800 మంది సిబ్బంది, 95 మంది సూపర్‌వైజర్లలతో పల్స్ పోలియోకు ఏర్పాట్లు చేసినట్లు ఆయన అన్నారు. వంద శాతం 0-5 పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు అందేలా పక్కా కార్యాచరణ చేసినట్లు కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా. సుబ్బారావు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణి డా. ప్రమీల, జిల్లా పౌరసంబంధాల అధికారి ఎం.ఏ. గౌస్, డెమోలు కాశీనాథ్, సాంబశివరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో తాగునీటి ఇబ్బంది రాకుండా చూడాలి





- గ్రామ కార్యదర్శులు ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురండి
- ఏగ్రామంలోనైనా భగీరథ నీళ్లు వస్తున్నాయా అధికారులు ప్రశ్నించిన ఎమ్మెల్యే
- మిర్యాలగూడ మండల పరిషత్ సమావేశంలో ఎమ్మెల్యే బత్తుల

**మిర్యాలగూడ మార్చి 2 (నినాదం న్యూస్ )** వేసవి కాలంలో గ్రామాలలో తాగునీటి ఇబ్బంది రాకుండా చూడాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అధికారులను గ్రామ కార్యదర్శులను ఆదేశించారు. శనివారం మిర్యాలగూడ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ నూకల సరళ హనుమంత రెడ్డి అధ్యక్షతన జరిగింది. సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ వేసవికాలంలో ఏ గ్రామంలో కూడా తాగునీటి సమస్య రాకుండా చూడవలసిన బాధ్యత ఆర్డబ్ల్యూఎస్ ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శులు పైనే ఉందన్నారు. ప్రతిగ్రామంలో తాగునీటి డ్రైనేజీ సమస్యలు పై ప్రజలు ఇబ్బంది పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. గ్రామ కార్యదర్శులకు మండల వారీగా వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి ఏ సమస్య ఉన్న అందులో తెలియజేస్తే వెంటనే పరిష్కరిం చేందుకు తగు చర్యలు తీసుకోవాలని అధికారు లను కోరారు. కార్యదర్శులు సమస్య ఉన్నట్లు యితే నేరుగా తన దృష్టికి తీసుకురావా లని సమస్యను పరిష్కరిం చేందుకు కృషి చేస్తాన న్నారు. ఎంపీడీవోలు ప్రతిరోజు రెండు గంటలు ఉదయం 8 గంటల నుంచి పది గంటల వరకు మానిటరింగ్ చేయాలని గ్రామల వారిగా ఏదైనా సమస్య ఉంటే తనకు తెలియజేయాలని ఎమ్మెల్యే కోరారు. గ్రామ కార్యదర్శులు ప్రతిరోజు గ్రామంలో ప్రజలందరికి అందుబాటులో ఉండాల న్నారు. మిషన్ భగీరథ నీళ్ల సరఫరాపై ఏఈలు వెంకట రెడ్డి, జయంత్ రెడ్డిలను ప్రశ్నించగా గ్రామాలలో సరఫరా జరుగుతుందని పేర్కొన దంతో ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ మిర్యాలగూడ మండలంలోని 46 గ్రామపం చాయతీలలో ఏ గ్రామంలో కూడా భగీరథ నీళ్లు ప్రజలకు అందడం లేదని, ఈ విషయంపైగ్రామ కార్యదర్శులతో నీళ్లు అందుతున్నట్లు సంతకాలు తీసుకోవడం తగదన్నారు. ఇకనుంచి గ్రామ కార్యదర్శులు మిషన్ భగీరథ నీళ్లు అందుతు న్నట్లు ఎట్టి పరిస్థితిలో సంతకాలు వారి రికార్డు లలో పెట్టరాదని ఆదేశించారు. నీళ్లు అందుతు న్నట్లు సంతకాలు పెట్టడం వల్ల ఏ ఈలు ఉన్నత అధికారులకు అందజేసి గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్య ఉన్నత అధికారుల దృష్టికి రాకుండా చేస్తున్నారని మండిపడ్డారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈలు మౌనిక ఉమాలు ప్రతిరోజు గ్రామాలలో తాగునీటి సమస్య రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మానిటరింగ్ చేయాలని సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని ఈ సమస్య వచ్చినా అది ఉన్నత అధికారుల దృష్టికి తన దృష్టికి తీసుకురావాలని కోరారు.

ఈ సమావేశంలో ఎంపీడీవో శేషగిరి శర్మ తహసిల్దార్ హరిబాబు వైసీపీ సైదులు, మండల పరిషత్ కార్యాలయ సూపర్డెంట్, అడవిదేవుల పల్లి ఇంచార్జ్ ఎంపీడీవో కర్ణాకర్ రావు, మండల విద్యాధికారి మాలోతు బాలాజీ నాయక్ పంచాయతీరాజ్ చిల్లంచర్ల ఆదినారాయణ, మిర్యాలగూడ అడవిదేవులపల్లి మండల గ్రామ కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ నిధులతో సోలార్ లైట్ల ఏర్పాట్లు

### మాజీ సర్పంచ్ భూక్యా రమరెడ్యానాయక్



**డోర్నకల్ మార్చ్ 2(నినాదం న్యూస్):** ఎంపీ మాలోత్ కవిత డెవలప్మెంట్ నిధుల నుండి సుమారు 5 లక్షల రూపాయల నిధులతో మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం డి ఎస్ అర్ జెండాల తండా గ్రామపంచాయతీలో సోలార్ లైట్లు ఏర్పాటు చేశారని మాజీ సర్పంచ్ భూక్యా రమ రెడ్యానాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర మాజీ సీఎం కెసిఆర్ తండాలను గ్రామ పంచాయతీలుగా చేసి స్వయం పాలన చేసుకునే అధికారం కలిపించి గ్రామపంచాయతీలను అభివృద్ధి చేసుకునే అవకాశాన్ని కల్పించారని తండాల రూపు రేఖలు మార్చిన ఘనత మాజీ సీఎం కెసిఆర్ కి దక్కుతుందన్నారు.అధికారం ఉన్నా లేకున్నా నిరంతరం డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రజల పక్షాన నిలబడే నాయకుడు మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అని అన్నారు. సోలార్ లైట్ల ఏర్పాటుకు సహకరించిన మాజీ ఎమ్మెల్యే కు,మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావుకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని అన్నారు.ఎంపీ మాలోత్ కవితకు జండాల తండా గ్రామపంచాయతీ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

## శ్రీపాదరావు సేవలు మరువలేనివి

### అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్



**నల్గొండ బ్యూరో, మార్చి 2(నినాదం న్యూస్)**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ స్పీకర్ కీర్తిశేషులు దుద్దిల్ల శ్రీపాదరావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేసిన సేవలు మరువలేనివని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ శాసన సభ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు జయంతిని పురస్కరించుకొని శనివారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన శ్రీపాద రావు జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై డి.శ్రీ పాదరావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్వర్గీయ శ్రీపాదరావు చేసిన సేవలు మరువలేనని అన్నారు. సర్పంచ్ స్థాయి నుండి అంచలంచెలుగా ఎదిగి రాష్ట్ర శాసన సభ స్పీకర్ స్థానాన్ని నిర్వహించిన గొప్ప వ్యక్తి శ్రీపాద రావు అని కొనియాడారు. గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ రాజ్ కుమార్ ,డిపిఆర్ఓ వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ కార్యాలయా ఏవో మోతిలాల్, ఇతర అధికారులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీపాద రావు కు ఘనంగా నివాళులర్పించారు.

## సింగిల్ విండో చైర్మన్ గా ఎన్నికైన చెన్నగోని అంజయ్య గౌడ్





**చౌటుప్పల్ మార్చి 2(నినాదం న్యూస్ )**గతంలో ఉన్నటువంటి చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి పలు అవినీతి కార్యక్రమాలకు పాల్పడడంతో అట్టి అవినీతి పై వైస్ చైర్మన్ అంజయ్య గౌడ్ డీసీకి ఫిర్యాదు చేయడంతో అవినీతి రుజువు కావడంతో చైర్మన్ పదవి నుండి చింతల దామోదర్ రెడ్డిని తొలగించి వైస్ చైర్మన్ అయినా చెన్నగొని అంజయ్య గౌడ్‌కి చైర్మన్ పూర్తిబాధ్యతలు అప్పగించారు. మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి ప్రధాత శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నాయకత్వంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో చౌటుప్పల మండలం కేంద్రం సింగిల్ విండో చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన చెన్నగోని అంజయ్య గౌడ్ ఈ కార్యక్రమంలో నాయకులు వైస్ ఎంపిపి ఉప్పు భద్రయ్య,ఆకుల ఇంద్రసేన రెడ్డి, బోయ దేవేందర్,సుర్వి నరసింహ,పబ్బు రాజు, ఉబ్బువెంకటయ్య, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ కొయ్యడ సైదులు, బొబ్బిళ్ళ మురళి, మొగుదాల రమేష్, రావుల స్వామి, అంతటి బాలరాజు, సందగళ్ల సతీష్, మాధవన్ శేఖర్ గౌడ్, రాచకొండ భార్గవ్,తడక కిరణ్,ఆవుల యేసు,చింతల సాయిలు,ఎజాస్, కొండూరు వెంకన్న, గుండు మల్లయ్య, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 6న జాతీయ మెగా లోక్అదాలత్: సిఐ రవి రాజా



**పరకాల మార్చి 2 (నినాదం న్యూస్) :** జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాలను అనుసరించి ఈనెల 16న పరకాల కోర్టు బెంచ్ నందు నిర్వహించ బోయే జాతీయ మెగాలోక్ అదాలత్‌లో పరకాల పోలీస్ స్టేషన్ పరిధిలో కేసులు ఉన్న నిందితులు కేసు పెట్టిన వారితో రాజీ కుదిర్చుకొని కేసులు కొట్టి వేయించుకునేందుకు రాజీ పడితేనే రాజా మార్గం అని పరకాల సీఐ రవి రాజా అన్నారు. వారు మాట్లాడుతూ ఈ జాతీయ లోక్ అదాలత్‌లో రాజీపడదగు క్రిమినల్, సివిల్ కేసులు, భూతగాదాల కేసులు, మోటార్ వెహికిల్ యాక్సిడెంట్ కేసులు, వివాహ మరియు కుటుంబ తగాదా కేసులు, బ్యాంకు, చెక్ బౌన్స్, ఎలక్ట్రిసిటీ, చిట్ ఫండ్, డిజాస్టర్ మేనేజ్మెం ట్ కేసులు, ఇన్సూరెన్స్ కేసులు, ఎక్సైజ్ కేసులు, విద్యుత్ చోరీ, కన్స్యూమర్ ఫోరమ్ కేసులు, ట్రాఫిక్ ఈ-ఛాలన్ కేసులు ప్రీ-లిటిగేషన్ కేసులు, ఇతర రాజీపడదగు కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కక్షిదారులు హాజరై, తమ తమ కేసులను పరిష్కరించుకునేలా సిద్ధం కావాలని కోరారు. రాజీపడదగు కక్షిదారులు తమ తమ కేసుల వివరాలను సంబంధిత కోర్టులలో తెలియపరిచి,రాజీ కుదుర్చుకుని, కోర్టుల చుట్టూ తిరగకుండా ప్రశాంతమైన జీవనాన్ని కొనసాగించాలని సిఐ రవి రాజా తెలియజేశారు.

## సీఐ రవి రాజాను సన్మానించిన వయో వృద్ధుల సంక్షేమ సంఘం



**పరకాల మార్చి 2 (నినాదం న్యూస్) :** పరకాల వయోవృద్ధుల సంక్షేమ సంఘం నాయకులు పరకాల స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా నూతనంగా విధుల్లోకి చేరిన సిఐ రవిరాజును మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు .ఈ సందర్భంగా బయోవృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు రేపల్లె నరసింహారావు మాట్లాడుతూ వృద్ధులకు ఎదురైన సమస్యలతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయుటకు వచ్చిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అంతేకాకుండా పోలీస్ స్టేషన్లో పరిధిలో వృద్ధ మిత్ర కమిటీలను ఏర్పాటు చేయాలని వారు కోరారు.సిఐని శాలువాతో సన్మానించి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షులు బూసి ప్రభాకర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి కోడెపాక సమ్మయ్య ట్రెజరర్ సుధాకర్ ప్రచార కార్యదర్శి ఎస్ రామన్న లతో పోరండ్ల కైలాసం బాణాల మొగిలి టీ పౌల్ రేగురి రాఘవరెడ్డి పిట్ట వీరస్వామి తదితరులు పాల్గొన్నారు..

## వయోవృద్ధులకు అండగా అధికారులు నిలవాలి.... ఆర్డీవోకు వినతి పత్రం



**పరకాల మార్చి 2 (నినాదం న్యూస్) :**తల్లిదండ్రులు వృద్ధుల పోషణ సంరక్షణ చట్టం 2007ను పురస్కరించుకొని చట్టపరంగా చర్యలు తీసుకుని వయోవృద్ధులకు అధికారులు అండగా నిలవాలని కోరుతూ పరకాల ఆర్డిఓ సత్యనారాయణకు వయోవృద్ధుల సంక్షేమ సంఘం సభ్యులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మార్చి 4 సోమవారం జరిగే వయో వృద్ధుల అవగాహన సదస్సుకు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరుతూ ప్రచురించిన కరపత్రాన్ని ఆర్డిఓ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పరకాల వయోవృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు రేపాల నరసింహా రాములు మాట్లాడుతూ వయోవృద్ధుల సమస్యల పట్ల వచ్చేటటువంటి ఫిర్యాదులను పరిష్కరించేందుకు ఆర్డిఓ పరిధిలో ట్రిబ్యునల్ ని ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.కార్యక్రమంలో వయోవృద్ధుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు బూసి ప్రభాకర్. రెడ్డి ప్రధాన కార్యదర్శి కోడెపాక సమ్మయ్య. ట్రెజరర్ ఎడ్ల సుధాకర్. ప్రచార కార్యదర్శి సుంకర రామన్న .సహాయ కార్యదర్శులు బాణాల మొగులయ్య. పోరండ్ల కైలాసం రాఘవరెడ్డి. ముదురుకోళ్ల సంపత్ .పాల్ వీరస్వామి. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీపాదరావు 87వ జయంతి వేడుకలు





**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మార్చి 02 నినాదం న్యూస్:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు జిల్లా వ్యాప్తంగా జయంతి కార్యక్రమాలు పాల్గొన్న జిల్లా మండల అధికారులు ప్రజా ప్రతినిధులు నాయకులు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అన్ని మండలాల్లో దివంగత నేత మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు 87 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జయంతి ఉత్సవాలను నిర్వహించాలని ఆదేశించడంతో జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల్లో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నారు కాటారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పంతకాని సమ్మయ్య అధ్యక్షతన నిర్వహించిన జయంతి ఉత్సవాల కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు హాజరయ్యారు అదేవిధంగా ధన్వాడ గ్రామంలో శ్రీపాద రావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని చింతకానిక్రాస్ వద్ద శ్రీపాదరావు విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించుకున్నారు. శంకరంపల్లిలో తాజా మాజీ సర్పంచ్ అంగజాల అశోక్ కుమార్ ఆధ్వర్యంలో జయంతి వేడుకల్లో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు . కాలేశ్వరం గ్రామంలోని బస్టాండ్ కూడలి వద్ద దివంగత నేత మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి ఉత్సవాలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించుకున్నారు. మహాముత్తారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పక్కల సడవలి ఆధ్వర్యంలో, మలహర్రావు మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రభుత్వ కార్యాలయాల్లో శ్రీపాదరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. మండలంలోని కొయ్యూరు కూడలిలో శ్రీపాదరావు విగ్రహం వద్ద జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితల రాజయ్య ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.కార్యక్రమాలలో జిల్లా మండల గ్రామస్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాలను సందర్శించిన అదనపు ఎస్పీ



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మార్చి 2 నినాదం న్యూస్):** భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఇంటర్ పరీక్షా కేంద్రాలను శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అడిషనల్ ఎస్పీ ఏ. నరేష్ కుమార్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షలు నిర్వహిస్తున్న కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తుతో పాటు పరీక్షలు సజావుగా జరిగేందుకు అధికారులు తీసుకుంటున్న చర్యలపై అదనపు ఎస్పీ పర్యవేక్షించారు.ఎగ్జామ్ జరుగుతున్న పరీక్షా కేంద్రాల పరిసరాలపై పోలీసులతో పాటు, ఇన్విజిలెటర్లు దృష్టి పెట్టాలని, ఎలాంటి కాపీయింగ్ కు తావు లేకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని, 144 సెక్షన్ అమలు లో ఉన్నందున పరీక్షా కేంద్రాల పరిసరాల్లో ప్రజలు గుంపులు ఉండకుండా జాగ్రత్త పడాలని ముఖ్యంగా పరీక్షలు జరుగుతున్న సమయంలో పరీక్షా కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ వస్తువులు, మరియు సెల్ ఫోన్లకు అనుమతి లేదని, విద్యార్థులు, సిబ్బంది, పరీక్షా నిర్వాహకులు సెల్ ఫోన్ తీసుకెళ్ళవద్దని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని అదనపు ఎస్పీ హెచ్చరించారు. ఈ పరీక్షా కేంద్రాల సందర్శనలో భూపాలపల్లి సీఐ నరేష్ కుమార్ పాల్గొన్నారు.


## ఎమ్మెల్యే కట్కూరి జన్మదిన వేడుకలు



**పరకాల మార్చి 2 (నినాదం న్యూస్)** పరకాల మండలం నాగారం గ్రామ ముద్దుబిడ్డ ఆపదలో ఉన్న వారికి అన్నగా ఆదుకునే బహుబలుడు పరకాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా జన్మదిన వేడుకలు ఏర్పాటు చేయడం జరిగింది పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల సమక్షంలో ఘనంగా జన్మదిన వేడుకలు జరిగాయి. స్వీట్ పంపిణీ చేసుకుని పెద్ద ఎత్తున టపాకాయల శబ్దలతో సంబరాలు జరుపకున్నారు. కట్కురికి పలువురు ప్రజా ప్రతినిధులు తోటి మిత్రులు గ్రామ ప్రజలు అంగన్వాడీ టీచర్స్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. .

## సూర్యగర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం సద్వినియోగం చేసుకోవాలి

### అనంత రామ్ నాయక్..



**పరకాల మార్చి 2 (నినాదం న్యూస్) :** పరకాల తపాలాశాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న (ప్రధానమంత్రి సూర్యగర్ ముఫ్ తూ బిజిలి యోజన పథకాన్ని సద్వినియోగం చేసు చేసుకోవాలని పోస్టల్ శాఖ పరకాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి. జాహత్ అనంతరామ్ నాయక్ పత్రిక ముఖంగా తెలపారు. శుక్రువారం మండల కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ కార్యాలయాన్ని వారు సందర్శించారు. వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్మఘర్ ముక్త బీజిలీ యోజన లబ్దిదారుల ఎంపిక బాధ్యతను కేంద్ర ప్రభుత్వం తపాలాశాఖకు అప్పగించిందని ఈ ఈ స్కీంలలో దేశవ్యాప్తంగా ఇళ్లకు సోలార్ రూఫ్ ప్లాంట్లు ను 40 శాతం సబ్సిడితో నిర్మించి ఇచ్చి నెలకు 300 యూనిట్ల వరకు ఉచితంగా అందించడమే పథక ఉద్దేశమన్నారు. రోజురోజుకు పెరిగిపోతున్న కాలుష్యాన్ని తగ్గించడానికి సహజ వనరులను కాపాడడంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. ఈ పథకం ద్వారా దేశంలో కోటి ఇండ్ల పై సోలార్ ప్లేట్లను అమర్చడమే లక్ష్యంగా పథకాన్ని చేపట్టడం జరిగిందని , దీంతో పౌర విద్యుత్తు వినియోగం మరింతగా విస్తరించి సామానం ప్రజలపై కరెంటు ఛార్జీల భారం తగ్గుతుందన్నాడు. దీంతో ప్రవుత్వానికి ఏడాదుకి రూ 75 వేల కోట్లు రూపాయల విద్యుత్ ఖర్చు ఆదా అవుతుందని వారు తెలిసారు. సిబ్బంది సహకారంతో ఈ పథకంలో లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ తపాలా శాఖ సిబ్బంది ప్రారంభించడం జరిగిందని, ప్రజలు ప్రస్తుత తమ విద్యుత్తు బిల్లు చరవాణి నెంబర్ తదితర వివరాలను తపాలా సిబ్బందికి అందిస్తే ఆ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేస్తారన్నారు. పథకానికి అత్యధిక సంఖ్యలో ప్రజలు నమోదు. చేసుకోవాలని సూచించారు.

## మూడు ఉద్యోగాలకు ఎంపిక



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 2( నినాదం న్యూస్):** నిరంతరం శ్రమిస్తే తప్ప ఈరోజుల్లో ప్రభుత్వ ఉద్యోగం సాధించడం సాధ్యం కాదని అలాంటి అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ అందరి మన్ననలను పొందాడు సూర్యాపేట పట్టణానికి చెందిన కోటం రాజు సాయికుమార్ . గురుకులాలలో ఇటీవల వెలువడిన ఉద్యోగ ఫలితాలలో టిజిటి, పిజిటి, జూనియర్ లెక్చరర్ గా ఉద్యోగాలను సాధించాడు . మహాత్మా గాంధీ యూనివర్సిటీ మొదటి బ్యాచ్ లో ఎంఏ ఇంగ్లీష్ పూర్తిచేసిన ఆయన ఆ విభాగంలో బంగారు పతకాన్ని సాధించాడు .సూర్యాపేట పట్టణంలోని ఎస్.వి.డిగ్రీ కళాశాలలో ఇంగ్లీష్ అధ్యాపకుడిగా పనిచేస్తూ ఏక కాలంలో మూడు ఉద్యోగాలు సాధించడం పట్ల బంధువులు, స్నేహితులు, తోటి అధ్యాపకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గ్రామాలకు విద్యుత్‌ను పరిచయం చేసిన మహనీయుడు శ్రీపాదరావు



**కోదాడ,మార్చి 2(నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్పీకర్ దివంగత దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి ఉత్సవాలను శనివారం కోదాడ పట్టణం లోని ఆర్డీవో కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆర్డిఓ సూర్యనారాయణ శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. తాండూర్ మండలం కిష్టం పేట గ్రామ పంచాయతీలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్పీకర్‌గా సేవలందించి, పల్లె ప్రాంతాలకు ప్రగతి ప్రదాత అని పేర్కొన్నారు. అనేక మారుమూల గ్రామాలకు విద్యుత్తును పరిచయం చేసిన మహానేత అని ఆయన సేవలను కొనియాడారు.

## తహసిల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 2( నినాదం న్యూస్):** సూర్యాపేట పట్టణం లోని తాహసిల్దార్ కార్యాలయాన్ని శనివారం జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు ఆకస్మిక తనిఖీని నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధరణి స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు వాటి వివరాలను తహసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ధరణి దరఖాస్తులు మార్చి ఆరవ తేదీ వరకు పూర్తి చేయాలని ఆదేశించారు .

## కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టు




**జమ్మికుంట, మార్చి 2 (నినాదం న్యూస్)**
జమ్మికుంట పట్టణంలో కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ కుమార్ ప్రజాహిత యాత్ర కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్డుకుంటారు అనే నిపంతో పోలీసులు కాంగ్రెస్ నాయకులను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో ఉంచారు. శనివారం ఎంపీ బండి సంజయ్ కుమార్, ప్రజాహిత యాత్ర జమ్మికుంట మండలంలో పట్టణంలో నిర్వహిస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ యాత్రను అడ్డుకునే అవకాశాలు ఉన్నాయని నేపంతో స్థానిక కాంగ్రెస్ నాయకులను శనివారం ఉదయం 11 గంటల నుండి శనివారం రాత్రి 7 గంటల వరకు అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్లో ఉంచినట్లు కరీంనగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సాయిని రవి తెలిపారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ బండి సంజయ్ ప్రజాహిత యాత్రను అడ్డుకుంటారనే నెపంతో స్థానిక కాంగ్రెస్ నాయకులను జమ్మికుంట పోలీసులు అడ్డుకోవడం విడ్డూరంగా ఉందని ఆయన తెలిపారు. బండి సంజయ్ ప్రజా యాత్ర ముగిసిన తర్వాత పోలీసులు విడిచిపెడతామని తెలిపినట్లు వారు సందర్భంగా తెలిపారు.

## విద్యార్థులకు పరీక్షా కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**వనపర్తి జిల్లా ప్రతినిధి, మార్చి 2 (నినాదం న్యూస్)**
వనపర్తి జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అన్నారు శనివారం పానగల్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.పరీక్షల నిర్వహణ తీరును, పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు కల్పించిన మౌలిక వసతులను పరిశీలించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్ష జరుగుతున్న తీరుపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొత్తం ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారు, ఎంతమంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరు అయ్యారని చీఫ్ సూపరింటెండెంట్ వెంకటేష్ ని అడిగి ప్రశ్నించగా..ఆయన స్పందిస్తూ 78 మంది విద్యార్థులకు గాను ఎవరూ గైర్హాజర్ కాలేదని చెప్పారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల ఆకస్మిక సందర్శన పానగల్ మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాటశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ప్రాథమిక పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం జరుగుతుండడంతో కలెక్టర్ విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. మధ్యాహ్న భోజన మెనూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎం.ఈ.ఒ లక్ష్మణ్ నాయక్, ప్రధానోపాధ్యాయులు కలెక్టర్ వెంట ఉన్నారు. ఉన్నారు.

## గౌడ కులస్తుల ఆధ్వర్యంలో మంత్రి పొన్నం సన్మానానికి ఏర్పాట్లు

- కరపత్రం ఆవిష్కరించిన గౌడ సంఘం నాయకులు



**జమ్మికుంట, మార్చి 2 (నినాదం న్యూస్)**
జమ్మికుంట పట్టణంలోనీ ఎల్లమ్మ గుడి వద్ద గౌడ సోదరులందరం సమావేశమై ఈనెల 10వ తారీకు మధ్యాహ్నం 12 గంటలకు వి కన్వర్షన్ కరీంనగర్లో గౌడ జాతి ముద్దుబిడ్డ తెలంగాణ రాష్ట్ర పోరాట యోధుడు తెలంగాణ ఉద్యమ నేత తెలంగాణ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పోన్నం ప్రభాకర్ గౌడ్ కి సన్మాన కార్యక్రమం కరపత్రాలు జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ నుండి ముఖ్య అతిథులుగా లిజగన్ గౌడ్ పంజాల రాజన్న గౌడ్ తాళ్ల పెల్లి సంపత్ గౌడ్ జమ్మికుంట నుండి దేశిని స్వప్న కోటి వైస్ చైర్ పర్సన్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ఈ ప్రాంత గౌడ సోదరులందరూ పార్టీలకు అతీతంగా స్వచ్ఛందంగా గౌడ సోదరులు ఐక్యతగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బొంగోని వీరన్న, శ్రీపతి నరేష్ , దేశిని రాధా సదానందం, గౌడ సంఘ రాష్ట్ర నాయకులు బుచ్చన్న గౌడ్ , పంజాల వెంకన్నగౌడ్ , నరసయ్య గౌడ్, దాసరి రామ్మూర్తి గౌడ్ , సుదర్శన్ గౌడ్, స్థానిక గౌడ సంఘ నాయకులు పూదరి విజయ్ , గట్టు శ్రీనివాస్, పూదరి శ్రీనివాస్ , అనిల్ గౌడ్ , బొంగోని సదానందం , బుర్ర సంపత్, గౌడ సోదరులు పాల్గొన్నారు.

# చిన్నన్న కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలు సృష్టించొద్దు

- గతంలో పార్టీకి వెన్నుపోటు పొడిచిన వారిని బిఆర్ఎస్ అనుచరులకు బుద్ధి చెప్పాలి
- పార్టీ కోసం పనిచేసిన వారిని గుర్తించాలి
- రాయలసీమ సంస్కృతికి స్వస్తి చెబుదాం
- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డికే కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానం పలుకుదాం
- మాజీ మంత్రి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నాన్నకు విజ్ఞప్తి
- మాజీమార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్



**వనపర్తి జిల్లా ప్రతినిధి, మార్చి 2 (నినాదం న్యూస్)**
కాంగ్రెస్ పార్టీ పదేళ్ల కాలంలో ఎంతో కష్టపడి కార్యకర్తల కృషి వల్ల పార్టీ అధికారంలోకి వచ్చిందని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ అన్నారు శనివారం వనపర్తి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నంది హిల్స్ లో పట్టణ అధ్యక్షుడుచీర్లచందర్అధ్యక్షతనఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనపర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందా లేదా అని కార్యకర్తలు ఒక ఆలోచనలో ఉన్నారని ఆయన పేర్కొన్నారు ఏఐసీసీ కార్యదర్శి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ రాష్ట్ర ప్రణాళిక సంఘంఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి క్యాబినెట్ పదవి ఇచ్చినందుకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు చిన్నారెడ్డి గత 35 సంవత్సరాలు రాజకీయ సేవ చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు చిన్నన్న ఈ సందర్భంగా రాష్ట్రంలో గాని కేంద్రంలో గాని మీకు మంచి పేరు ఉంది గతంలో బిఆర్ఎస్ లో ఉండే నాయకులు మిమ్మల్ని ఎంతో ఇబ్బందులు పెట్టిన కూడా మేము అండగా ఉన్నాము ఇప్పుడు అదే బిఆర్ఎస్ నాయకులకు మీరు కాంగ్రెస్ కండువా కప్పుతుంటే మా కళ్ళల్లో నీళ్లు తిరుగుతున్నాయి గతంలో మేము వ్యతిరేకించిన ఎందుకు వ్యతిరేకించినమంటే మేము ఎన్నో సంవత్సరాల నుంచి పని చేసిన సీనియర్లు మాకు అవసరం లేదు కొత్తలతోనా పనిచేయించుకుంటాము అని తరుణ్ ఫంక్షన్ హాల్లో మీరు అన్నారు అందుకే మేము మిమ్మల్ని వ్యతిరేకించాం చిన్నన్న భుజాన పెట్టుకొని మోసం మమ్ములను బాధ పెట్టినందుకే మిమ్మల్ని వ్యతిరేకించాం తప్ప వనపర్తి నియోజకవర్గం మొత్తం చిన్నన్న ఉంటే గెలవరు చిన్నన్న ఉంటే గెలవరు అని ప్రతి ఒక్కరు పౌరుడు ప్రతి ఒక్క ఓటర్ అన్నందుకే కొత్త వ్యక్తులను తీసుకొచ్చి గెలిపించినట్లు తెలిపారు నియోజకవర్గంలో శాశ్వతమైన పనులు చేయండి కానీ కార్యకర్తల మధ్యల అలజడి పెట్టి వర్గాలను పోషించి గత పది ఏళ్లు కార్యకర్తలు చాలా ఇబ్బందులు పడ్డారు బిఆర్ఎస్ పార్టీ పెట్టిన కేసుల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు చాలా ఇబ్బంది పడ్డారు కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని అలాగే ఉన్నారు మీరు చేస్తున్న బిఆర్ఎస్ నాయకులను తీసుకొచ్చి కాంగ్రెస్ లో కలుపుతున్నావు కాంగ్రెస్ ను వ్యతిరేకించిన వాళ్లకే కండువాలు కప్పుతున్నావు 119 నియోజకవర్గాలు ఉన్నాయి నీవే క్రమశిక్షణ కమిటీ చైర్మన్ నీవే ఇలాగా చేస్తే మిగతా 119 నియోజకవర్గాలు అక్కడ కూడా వర్గాలు తయారైతే భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ బతకాలని చూస్తున్నారా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంకా 20 ఏళ్లు కాంగ్రెస్ పార్టీని తీసుకురావాలని చూస్తున్నారు గత హయాంలో మోసం చేసిన టిఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్లో చేర్చుకోవద్దని రాజకీయ కక్ష సాధింపు చర్యలు చేపట్టకుండా ఒంటెద్దు పోకడలు తో పాటు కాకుండా నియోజకవర్గ అసెంబ్లీ ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డిని కలుపుకొని అభివృద్ధితోపాటు కార్యకర్తల సమన్వయంతో పార్టీని నడిపించాలని పార్టీకి 10 కాలాల పాటు పనిచేసిన నాయకులకు కార్యకర్తలకు అవకాశం కల్పించి ఆదుకోవాలని కోరారు రాబోవు రోజుల్లో పార్టీ అధిష్టానం ఎమ్మెల్యే సమక్షంలోనే కిందిస్థాయి పదవులు ఇవ్వాలన్న బి ఫామ్ లు అందించి న్యాయం చేయాలన్న ప్రజలతో ఎన్నుకోబడిన ఎమ్మెల్యేకు సర్వాధికారాలు ఉంటాయని గుర్తు చేశారు క్యాబినెట్ హెూదా ఉన్న మీకు వనపర్తి అభివృద్ధి కోసం కలిసి పని చేయాలని ఎమ్మెల్యేను కలుపుకొని నాయకులకు వనపర్తి అభివృద్ధి కోసం కలిసి ముందుకు నడిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీకు రోజే కాంగ్రెస్ ప్రభుత్వం జీతాలు వేయడం జరిగింది రేవంత్ రెడ్డి మీరు సలహాలు సూచనలు ఇవ్వాలి కానీ మీరు వనపర్తి లో వర్గాలను సృష్టించొద్దు చిన్నన్న దయచేసి విజ్ఞప్తి చేస్తున్న చిన్నన్న రాష్ట్రంలో గాని కేంద్రంలో గాని మంచి రాజకీయ అనుభవం వ్యక్తి ఉన్నవారు అని మీకు ఎంతో గౌరవం ఉన్నది అందుకే రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా క్యాబినెట్ హెూదా ప్రభుత్వం కల్పించింది చిన్నన్న నాయకులకు కార్యకర్తలకు న్యాయం చేయాలి అన్న అని అన్నారు. వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ మాట్లాడుతూ మాజీ మంత్రివర్యులు రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ ఏఐసీసీ కార్యదర్శి తెలంగాణ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు గా ప్రకటించిన సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ తరఫునుంచి శుభాకాంక్షలు తెలిపారు వనపర్తి నియోజకవర్గం లో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి క్యాబినెట్ పదవి ఇచ్చిన తర్వాత వనపర్తి నియోజకవర్గంలో చిన్నారెడ్డి ఒక వర్గాన్ని ఏర్పాటు చేసుకుంటూ కాంగ్రెస్ పార్టీ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఉన్నారు అని మర్చిపోతున్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉంది అని మర్చిపోతున్నారు రాజకీయ కక్ష పూరిత ముందుకు పోతావున్నాడు ఇది మంచిది కాదు గత పది సంవత్సరాలుగా ప్రభుత్వం లేనప్పుడు ఎండనక వాననక ఒకరికి ఒకరు తోడై కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన పార్టీ అభివృద్ధి కొరకు కష్టకాలంలో అందరం ఒకరికొకరు తోడై పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి ఎంతో కష్టపడ్డాము కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్నోళ్లు చాలామంది ఉన్నారు అందరికీ సమన్వయం చేయాలి చిన్నారెడ్డి వనపర్తి నియోజకవర్గం లో ఒక పెద్ద మనిషిగా ఉన్నావు అందర్నీ ఒక తాటిపై తీసుకురావాల్సిన మీరే తప్పుదోవ పట్టిస్తూ గ్రూపులు చేస్తూ మొన్నటివరకు బిఆర్ఎస్ పార్టీలో ఉన్నవారు ఎవరికి చెప్పకుండా ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పడం కరెక్ట్ కాదు ఎమ్మెల్యేకి చెప్పకుండా నాయకులకు చెప్పకుండా మీరు బిఆర్ఎస్ పార్టీ నాయకులను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకోవడం కరెక్ట్ కాదు కాంగ్రెస్ పార్టీ కోసం ఎంతో కష్టపడ్డాం ఇప్పుడు అధికారంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో అందరికీ సమన్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ లక్కాకుల సతీష్ కౌన్సిలర్స్ బి వెంకటేశ్వర్లు బ్రహ్మచారి సత్యం జయసుధ మధు గౌడ్ సుమిత్ర యాదగిరి విభూతి నారాయణ బండారు రాధాకృష్ణ మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్ ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ రఘు యాదవ్ పీడీ జయనందం తిరుపతయ్య శ్రీనివాసులు చంద్రయ్య ఈరపోగు శ్రీను ఏ సురేష్ కిరణ్ శశాంక్ సాగర్ శేఖర్ రెడ్డి వినోద్ లతీఫ్ అస్లాం మన్సూర్ ర్యాలీ ఎండి రఫీక్ జాంగిర్ సమీర్ టిల్లు సోఫీ నవీన్ పజిల్ ఆరిఫ్ కాజా బాబు భాష ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# సెక్స్ వర్కర్ పట్ల చిన్నచూపు చూడకూడదు

- జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్న గారి విఠల్ రావు



**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 2 (నినాదం న్యూస్)**
పొట్టకూటి కోసం (జోగిని) సెక్స్ వర్కర్ వృత్తిని ఎంచుకున్న వారిని చిన్న చూపు చూడకూడదని దేవుడి బిడ్డలుగా ఆదరించాలని జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్న గారి విఠల్ రావు అన్నారు. ఆర్థిక స్థితిగతులు, ఇతర పరిస్థితిల కారణాలవల్ల ఈ వృత్తిని ఎంచుకోవడం జరుగుతుందని , వారికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో మహిళ అంతర్జాతీయ సెక్స్ వర్కర్ ల హక్కుల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ చైర్మన్ దాదాన్న గారి విఠల్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోగిని వ్యవస్థ అనేది ఉండేదని కాలక్రమేనా సెక్స్ వర్కర్లుగా పేరు మార్పిడి చేయడం జరిగిందని తెలిపారు. కానీ ఆ పదం సరైనది కాదని ఎవరు లేకపోవడంతో తప్పని పరిస్థితుల్లో కుటుంబ పోషణార్థం ఈ వృత్తిని ఎంచుకోవడం జరుగుతుందే తప్ప ఇతర కారణాలు ఉండవని వారు తెలిపారు. సమాజంలో వారికి కూడా హక్కులున్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.. తమ దృష్టికి ఎలాంటి సమస్యలు తీసుకొచ్చిన తనవంతు బాధ్యతగా ఎలాంటి సహాయ సహకారాలు అందిస్తామని అయన హామీ ఇచ్చారు.. కుటుంబ పోషణ అని కాకుండా తమ ఆరోగ్యం పట్ల కూడా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు , స్నేహ సొసైటీ ప్రాజెక్టు ఆధ్వర్యంలో కొనసాగుతున్న స్నేహ సొసైటీ టార్గెటేడ్ ఇంటర్వెన్షన్ ప్రాజెక్టు అధికారులు,సిబ్బంది సూచిస్తున్న సూచనలు తప్పక పాటించాలని సూచించారు. స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్.సిద్దయ్య 2006 నుండి ఈ వృత్తిపై ఆధారపడి అనారోగ్యాల బారిన పడకుండా ఉండేందుకు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. వారి కృషికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తునని చెప్పారు. వారి ఆశయ సాధనలో భాగంగా మీ తర్వాత తరం ఈ వృత్తిని ఎంచుకోకుండా మంచి విద్యావంతులుగా ఎదిగేందుకు మీ పిల్లలను సైతం బడిబాట పట్టించరాని చెప్పారు.. వారి ఆశయ సాధనకు మీ వంతు సహకారం ఉండాలని తెలిపారు.. సుప్రీంకోర్టు సైతం హక్కులు కల్పించిన మీరు హక్కులను సద్విని యోగం చేసుకోవాలి అలాగే మీరు మీ ఆరోగ్యాన్ని చూసుకుంటూ మీ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మంచి వృత్తిలోకి అడుగు పెట్టాలని హితవు పలికారు.. ఈ సమావేశంలో స్నేహ సొసైటీ టార్గెటేడ్ ఇంటర్వెన్షన్ ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్. సిద్దయ్య, స్నేహ సొసైటీ దివ్యాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి మాట్లాడుతూ దేవుడి బిడ్డలుగా పేర్కొంటున్న సెక్స్ వర్కర్ల సమస్యలను వారి అభ్యున్నతి కోసం వారి తర్వాత తరం పిల్లల భవిష్యత్తు కోసం ఎప్పటికప్పుడు గౌరవ న్యాయమూర్తి , కలెక్టర్ , జిల్లా సాయి అధికారుల దృష్టికి, స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఐవి ప్రోగ్రాం డీపీఎం సుధాకర్, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, స్నేహ సొసైటీ సభ్యులు తాటి వీరేశం, సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ భానుప్రియ, స్నేహ సొసైటీ టార్గెటేడ్ ఇంటర్వెన్షన్ ప్రాజెక్టు మేనేజర్ మోయిజ్, తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియోపై అవగాహన ర్యాలీ



**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 2 (నినాదం న్యూస్)**
ఈ నెల 3, 4, 5 తేదీలలో నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వీలుగా జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. పాత కలెక్టరేట్ మైదానం నుండి ప్రధాన వీధుల మీదుగా మెడికల్ కళాశాల వరకు ఈ ర్యాలీ కొనసాగింది. జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ సుదర్శనం జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అవసరమైన సిబ్బందిని నియమిస్తూ, 2.40 లక్షల పోలియో డోస్ లను వారికి సమకూర్చడం జరిగిందని డీ.ఎం.హెచ్.ఓ వివరించారు. తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ ఐదేళ్ల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కల మందు వేయించాలని కోరారు. పల్స్ పోలియో అవగాహన ర్యాలీలో వైద్యారోగ్య శాఖ అధికారులు, ఏ.ఎం.ఎంలు, ఆశ వర్కర్లు, నర్సింగ్ విద్యార్థినులు పాల్గొన్నారు.

## మహెూన్నత వ్యక్తి శ్రీపాదరావు

- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష
- ఘనంగా శ్రీపాద రావు జయంతి



**జగిత్యాల, మార్చి 2 (నినాదం న్యూస్)**
ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల కోసం పాటుపడిన వ్యక్తి శ్రీపాదరావు అని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. స్వర్గీయ శ్రీపాద రావు 87 వ జన్మదిన వేడుకను జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారికంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి జ్యోతీ ప్రజ్వలన చేసి, పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మారుమూల గ్రామంలో జన్మించి ఎన్నో ఒడిదుడుకులు తట్టుకుని ప్రజల కోసం ప్రజల మనిషిగా పని చేసి రాష్ట్ర శాసన సభకు స్పీకర్ గా పని చేసిన మహెూన్నత వ్యక్తి అని అన్నారు. సర్పంచ్ గా, మూడు సార్లు ఎమ్మెల్యే గా గెలుపొంది ఆ ప్రాంత ప్రజలకు సేవలందించారు తెలిపారు. పార్టీలకు అతీతంగా పనిచేశారని వివరించారు. ఆయన వారసులు దుద్దిల్ల శ్రీధర్ బాబు మంత్రిగా ఉండి ప్రజలకు సేవలందిస్తూ, జిల్లా ప్రగతి కోసం ఎల్లప్పుడూ సహాయకారిగా ఉంటు, జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. అదనపు కలెక్టర్ బి.ఎస్.లత మాట్లాడుతూ, శ్రీపాద రావు ప్రజలతో మమేకమైన వ్యక్తి అని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి శ్రేయస్సు కోసం పాటుపడేవారని పేర్కొన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర మాట్లాడుతూ, మారుమూల, అటవీ ప్రాంతంలో జన్మించారని, అక్కడి ప్రజల కోసం కష్టపడే వారణయి తెలిపారు. ఆయన జీవితం మార్గదర్శ నీయమని అన్నారు. మంథని నియోజక వర్గంలో శాసన సభ్యులుగా ఎన్నిక అయునారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు

**కరీంనగర్, మార్చి 2 (నినాదం న్యూస్)**
కష్టపడితే సాధించ లేనిది ఏది లేదని నిరూపించిన అజాతశత్రువు దుద్దిల్ల శ్రీపాదరావు అని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి వేడుకలు జరపాలని అధికారికంగా ప్రకటించడంతో శనివారం రోజు కరీంనగర్ నగరపాలక సంస్థ ఆద్వర్యంలో దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. నగరపాలక సంస్థ కార్యాలయంలో నగర ప్రథమ పౌరులు మేయర్ యాదగిరి సునీల్ రావు, కమీషనర్ బోనగిరి శ్రీనివాస్ మరియు పలువురు కార్పోరేటర్లు శ్రీపాదరావు జయంతి వేడుకలను ఘనంగా జరిపించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి మేయర్ యాదగిరి సునీల్ రావు, కమీషనర్ బోనగిరి శ్రీనివాస్ నివాళులు అర్పించారు. గొప్ప రాజకీయ నాయకునిగా ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. మరో వైపు నగరంలోని బస్టాండ్ చౌరస్తాలో గల శ్రీపాదరావు విగ్రహానికి కూడ మేయర్, కమీషనర్, పలువురు కార్పోరేటర్లు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ, సర్గీయ మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతిని అధికారికంగా జరపాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం చాలా హర్షనీయం అన్నారు. ఈ నేపథ్యంలో నగరపాలక సంస్థ కార్యాలయంలో శ్రీపాదరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నామని తెలిపారు. గొప్ప రాజనితిజ్ఞులను గుర్తు చేసుకోవడం. వారు చేసిన సేవలను మననం చేస్కోవడం.వారు చూపిన బాటలో నడిచే ప్రయత్నం చేయడం మనందరి బాధ్యత అన్నారు. దేశ ప్రధానిగా పి. వి నరసింహారావు, రాష్ట శాసన సభ స్పీకర్ గా శ్రీపాదరావు లాంటి గొప్ప రాజనితిజ్ఞులను అందించిన జిల్లా ఉమ్మడి కరీంనగర్ జిల్లా అని గుర్తు చేశారు. శ్రీపాదరావు 1934 లో జన్మించి చాలా చిన్న వయస్సులోనే రెండు పర్యాయాలు గ్రామ సర్పంచిగా పని చేసి తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారని అన్నారు. గ్రామ సర్పంచిగా గ్రామ ప్రజలకు సేవలు అందించి ప్రజల మన్ననలు పొందిన గొప్ప నాయకులు శ్రీపాదరావు అన్నారు. రాజకీయ రంగంలో శత్రువులు అనే వారు లేకుండ అజాతశత్రువు గా దుద్దిల్ల శ్రీపాదరావు నిలిచారని అన్నారు. ఇలాంటి వారి జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం పట్ల జిల్లా వాసులుగా మేము హర్షం వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. కరీంనగర్ నగరపాలక సంస్థ ఆద్వర్యంలో శ్రీపాదరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి వారి సేవలు స్మరించుకున్నట్లు తెలిపారు. ఈ జయంతి వేడుకల్లో కార్పోరేటర్లు గంట కళ్యాణీ శ్రీనివాస్, ఐలేంధర్ యాదవ్, గందె మధావి మహేష్, తోట రాములు, సల్ల శారద రవీంధర్, దిండిగాల మహేష్, బుచ్చిరెడ్డి, నేతికుంట యాదయ్య, సరిల్ల ప్రసాద్, నక్క పద్మ కృష్ణ, నాంపెల్లి శ్రీనివాస్, కుర్ర తిరుపతి, అదనపు కమీషనర్ స్వరూప రాణీ, ఆర్వో అంజనేయులు, నగరపాలక సంస్థ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# "బండి" ప్రజాహిత యాత్రకు అనూహ్య స్పందన...

- గ్రామ గ్రామాన ప్రధాని మోదీ నినాదమే..
- యువత మహిళల ఓట్లే లక్ష్యంగా సంజయ్ ప్రసంగం
- మంగళ హారతులు గజమాలతో భారీగా స్వాగతం
- ఆరు గ్యారెంటీలు అమలు చేసే వరకు ప్రభుత్వాన్ని నిలదీస్తాం..
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్

**జమ్మికుంట, మార్చి 2 (నినాదం న్యూస్)**
బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి , కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ప్రజా హిత యాత్రకు జమ్మికుంట ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది. జమ్మికుంట రూరల్, పట్టణ ప్రాంతాల్లో బండి సంజయ్ కుమార్ యాత్రకు ప్రజలు అడుగడుగునా పూల వర్షం కురిపిస్తూ నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా ఎంపీ బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజల నుండి స్పందన చూస్తుంటే దేశవ్యాప్తంగా బీజేపీకి 350కిపైగా ఎంపీ సీట్లు వస్తాయన్నారు. తెలంగాణలో 17కు 17 ఎంపీ సీట్లు గెలుచుకుంటామనే నమ్మకం ఉందని అన్నారు. ఈనెల 4, 5 తేదీల్లో ప్రధానమంత్రి సభలో పాల్గొనేందుకు వెళుతున్నానని, 8, 9 తేదీల్లో శివరాత్రి సందర్భంగా ప్రజాహిత యాత్రకు విరామం ఉంటుందని తెలిపారు. ఇచ్చిన మాట మేరకు వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు





చేసి తీరాల్సిన బాధ్యత కాంగ్రెస్ పై ఉందని అన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్నా...రూ.500లకు గ్యాస్ సిలిండర్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలులో కోత పెడుతున్నారని మండిపడ్డారు. 90 లక్షల రేషన్ కార్డు కుటుంబాలుంటే... 50 లక్షల కుటుంబాలకు కోత పెట్టడం అన్యాయంగా ఉందన్నారు. ప్రతినెలా ఉద్యోగులకు జీతాలివ్వకుంటే వాళ్లతో కలిసి సర్కార్ ను నిలదీస్తూనే ఉంటామని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కై దొంగాట ఆడుతూ ప్రజలను మభ్యపెడుతున్నయని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి, అక్రమాలు జరిగాయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, కాగ్, విజిలెన్స్ సంస్థలు తేల్చినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు బీఆర్ఎస్ సైతం 6 గ్యారంటీల హామీల అమలు కోసం నిలదీయలేకపోతోందని అన్నారు. హైదరాబాద్ నుండి కరీంనగర్, రామగుండం రహదారిపై ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి కేంద్రం రక్షణ భూములివ్వడం హర్షణీయం అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాజకీయాలను పక్కనపెట్టి అభివృద్ధిపై దృష్టి పెడితే కేంద్రం ఏ విధంగా సహకరిస్తుందో అనడానికి ఇదే నిదర్శనం అని అన్నారు. గత బీఆర్ఎస్ సర్కార్ కేంద్రాన్ని తిట్టడానికే పరిమితమైందే తప్ప ఏనాడూ అభివృద్ధిపై దృష్టి పెట్టలేదని అన్నారు. ఇకనైనా కేంద్రాన్ని, మోదీని తిట్టడం మానుకుని ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. గత ప్రభుత్వం మాదిరిగా కాంగ్రెస్ ఆరోపణలకే పరిమితమైతే తెలంగాణ ప్రజలు నష్టపోతారని అన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం పూర్తిగా సహకరించేందుకు సిద్ధంగా ఉందన్నారు. 10 ఏళ్లలో తెలంగాణలో దాదాపు రూ.10 లక్షల కోట్లకుపైగా నిధులు ఇవ్వడం జరిగిందని అన్నారు. కేంద్రంలో మోదీని మళ్లీ ప్రధానిని చేస్తే శక్తివంతమైన భారత్ రూపుదిద్దుకుంటుంది అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కోరితే కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరిపించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని అన్నారు. విచారణ పేరుతో కాంగ్రెస్ జాప్యం చేస్తూ 6 గ్యారంటీల అమలు అంశాన్ని పక్కదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు.

## ఆరుగ్యారెంటీలను అమలు చేయాలి



**కరీంనగర్, మార్చి 2 (నినాదం న్యూస్)**
ఆచరణకు సాధ్యం కానీ..అబద్ధాల హామీల పునాదులపై కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైందని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను అమలు చేయడంతో పాటు యాసంగి పంటకు ఏప్రిల్, మే మాసాల్లో క్వింటాలుకు 500ల బోనస్ ఇవ్వాలని కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు.చొప్పదండి నియోజకవర్గములోని బోయినపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామంలో మండల బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొండయ్య ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం 500లకు సిలిండర్, మహిళలకు2500ల సాయం, 200ల యూనిట్ల ఉచిత కరెంటు, కళ్యాణలక్ష్మితో పాటు తులం బంగారం, క్వింటాలుకు500ల బోనస్, రైతుభరోసా ద్వారా15000, వంటి హామీలు ఇచ్చారని..ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల్లో అమలు చేయాలని పేర్కొన్నారు.తెలంగాణ రాక ముందు నీళ్ల, విద్యుత్ కోసం రైతులు ఇబ్బంది పడేవారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక 7778 మెగావాట్లు ఉన్న విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్నీ 26వేలకు పెంచడం జరిగిందన్నారు.తెలంగాణ రాక ముందు ఎక్కడ చూసిన రక్తపాతాలు జరిగేవని,యువకులను నక్సలైట్ల పేరుతో కాల్చి చంపేవారన్నారు. సాగునీళ్ల లేక రైతులు ఆత్మహత్యలు చేసుకునేవారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి ఉమాకొండయ్య, వైస్ ఎంపీపీ నాగయ్య, మాజీ జడ్పీటీసి లచ్చిరెడ్డి, అమిత్ రావు, మాజీ ఎంపీపీలు భాగ్యలత ,మాధవ్,ఏఎంసీ మాజీ చైర్మన్లు సత్యనారాయణ రెడ్డి, లక్ష్మీరాములు, ఎంపీటీసీలు గీతారెడ్డి, మమత,రాజేశ్వరీ, బుచ్చమ్మ, శ్రీనివాస్ రెడ్డి, గుంటి శంకర్ అమిత్ రావు, అంజన్ రావు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఏసీపీని మర్యాదపూర్వకంగా కలిసిన బీసీ సంఘం నాయకులు



**జమ్మికుంట, మార్చి 2 (నినాదం న్యూస్)**
హుజురాబాద్ ఏసీపీగా శ్రీనివాస్ జీ ఇటీవల బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో శనివారం బీసీ సంక్షేమ సంఘం నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. హుజురాబాద్ ఏసిపి కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. జమ్మికుంటలో సీఐగా పనిచేసిన గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి టంగుటూరి రాజకుమార్, జమ్మికుంట మండల అధ్యక్షులు ఏబూసి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు ముద్రగడ నవీన్ కుమార్, నాయకులు బాపూరావు, పోతుగంటి సదానందం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి వేడుకలు

**జమ్మికుంట, మార్చి 2 (నినాదం న్యూస్)**
జమ్మికుంట పట్టణంలోని 12వ వార్డులో కౌన్సిలర్ మొలుగు ప్రణీత ఆధ్వర్యంలో మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ప్రణీత నాయకులు దిలీప్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రీపాద రావు జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేయగా వారి ఆదేశాల ప్రకారం ప్రకారం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మారుమూల ప్రాంతమైన మంథని నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో స్పీకర్గా పనిచేసిన దివంగత నేత దుద్దిల్ల శ్రీపాదరావు సేవలు మర్చిపోలేని ఈ రోజున ఆయన లేని లోటు కనబడుతుందని ఆయన జయంతి సందర్భంగా సుభాష్ చంద్రబోస్ విగ్రహం దగ్గర కేక్ కట్ చేసి పండ్లు మిఠాయిలు మంచి పెట్టడం జరిగిందని వారు తెలిపారు. స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు మచ్చలేని నాయకుడిగా తన కర్తవ్యాన్ని నిర్వర్తించి ఎంతోమంది నాయకులకు ఆదర్శంగా నిలిచారని ఆయన అడుగుజాడల్లోనే ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ముందుకు సాగుతూ ప్రజలతో మమేకమై భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని తన తండ్రి ఆశీస్సులతో భవిష్యత్ తరాలకు శ్రీధర్ బాబు మార్గదర్శకుడు




కావాలని ఆయన వారు కోరారు. అనంతరం మహిళలకు వృద్ధులకు అభిమానులకు పండ్లు పంపించేశారు. ఈ కార్యక్రమంలో మొలుగు దిలీప్ పద్మశాలి సంఘం నాయకులు కుడుత రమేష్ అడిగొప్పుల సత్యం తండ్ల ప్రదేశ్ నాగపురి శ్రీనివాస్ గాగే నరేందర్ కొండ రాజు కూన మల్లేష్ బూడిద విజయ మంచు ప్రమా కొక్కుల సరోజ గుడ్డేటి సంపత్ దాసరి రాజు బూడిదశంకర్ చుక్కలపుమని భక్తుల వంశీ బోయిన సురేష్ ఇప్పలపల్లి వేణు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి కార్మికుల పెండింగ్ జీతాలు చెల్లించాలి

- పెండింగ్ జీతాల కోసం సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా



**కరీంనగర్, మార్చి 2 (నినాదం న్యూస్)**
ఈరోజు ప్రభుత్వ ఆస్పటల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం అధ్యక్షులు పి. అరుణ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి టియుసిసి జాతీయ కమిటీ సభ్యులు ఆసుపత్రి యూనియన్ జిల్లా అధ్యక్షులు బండారి శేఖర్ హాజరై మాట్లాడుతూ, తెలంగాణ ముఖ్యమంత్రి ఉద్యోగస్తులు అందరికీ ఒకటో తారీఖున జీతాలు వేస్తున్నమని చెప్తున్నారు కానీ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులకు గత మూడు నుండి నాలుగు నెలల వరకు జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరీంనగర్ ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేస్తున్న కార్మికులకు 3 నెలలు, హుజురాబాద్ ఆసుపత్రి కార్మికులకు నాలుగు నెలల నుండి జీతాలు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. పెండింగ్ లో ఉన్న జీతాలు చెల్లించాలని సోమవారం రోజున కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ధర్నా చేస్తున్నట్లు సూపర్డెంట్కి కూడా వినతిపత్రం ఇచ్చామని అన్నారు. శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ గార్డ్ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ హాస్పిటల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పి.అరుణ్, ప్రధాన కార్యదర్శి టి. కళావతి, ఉపాధ్యక్షులు .శారదా కార్మికులు అలిమ్ , శంకరమ్మ, నరేష్, రాకేష్, శ్రీను, రవి, ప్రసాద్, నాగరాజు వీరితో పాటు 40 మంది కార్మికులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమం ్యతం చేయడంలో కళాకారుల పాత్ర కీలకం

- కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్

**కరీంనగర్, మార్చి 2 (నినాదం న్యూస్)**
తెలంగాణ ఉద్యమాన్ని ఊరూరా ఉద్యృతం చేయడంతో పాటు, కాలికి గజ్జె కట్టి ధూందాం కార్యక్రమాల ద్వారా ప్రత్యేక రాష్ట్రం కోసం కళాకారులు కీలక పాత్ర పోశించారని కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు.మానకొండూర్ మండలం సదాశివపల్లి లోని మీనాక్షి ఫంక్షన్ హాల్ లో కళాకారుల ఆత్మీయ సమావేశానికి మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణ రావు తో కలిసి హాజరయ్యారు. సమాజంపై కళాకారుల పాత్ర ఎక్కువగా ఉంటుందని...ప్రజలను చైతన్యం చేయడంలో కళాకారులు కీలకంగా వ్యవహరించాలని అన్నారు. పద్నాలుగేళ్ళు తెలంగాణ రాష్ట్రం కోసం ఎండనక వాననకుండా కళాకారులు ఉద్యమం కోసం ప్రజాగొంతుక అయ్యారని తెలంగాణ రాష్ట్రం వచ్చాక సాంస్కృతిక సారథి ద్వారా 5వందల



పైచిలుకు మంది కళాకారులకు ఉద్యోగాలు కల్పించడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వొల్లాల వాణి, జక్కుల నాగరాజు యాదవ్, సాయికృష్ణ, ఓంకార్, ఏల శేఖర్ బాబు, సాతరాజు యాదగిరి, నెల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ లేఅవుట్లను తొలగించిన మున్సిపల్ కమిషనర్



**జమ్మికుంట, మార్చి 2 (నినాదం న్యూస్)**
లేఅవుట్లు లేని ప్లాట్లు కోనుగోలు చేయకూడదని మునిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ తెలిపారు. శనివారం ధర్మారం, రామన్నపల్లి, అయ్యప్ప టెంపుల్ ఎదురుగా పరిధిలోని సర్వే నెంబర్ 785 లలో లేఅవుట్ అనుమతులు లేకుండా భూమిని చదును చేసి ప్లాట్లుగా విక్రయిస్తున్నారని సమాచారం అందడంతో మున్సిపల్ అధికారులు వాటిని తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ %వీణ% ఆయాజ్ మాట్లాడుతూ ప్లాట్లు విక్రయించేవారు మున్సిపల్ అధికారుల నుండి లే అవుట్ అనుమతులు తీసుకున్న తదుపరి మాత్రమే వాటిని విక్రయించాలని లేనిచో వారికి భవిష్యత్తులో త్రాగునీటి విషయంలో, ఇంటి అనుమతుల విషయంలో, బ్యాంకు లోన్ ల విషయంలో, రోడ్ల విషయంలో, డ్రైనేజీ కాలువల విషయంలో సమస్యలు తలెత్తుతాయన్నారు. మున్సిపల్ పరిధిలో ఎక్కడ కూడా లేఅవుట్లు లేకుండా వెంచర్లు చేసి ప్లాట్లు విక్రయించినట్టయితే చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. లేఅవుట్ లేని ప్లాట్లను కొన్నచో, వాటికీ మున్సిపల్ అనుమతి రాదని, బ్యాంకు లోన్ ఇవ్వరని అయన అన్నారు. పట్టణంలో ఫ్లాట్లు గాని వెంచర్లు కానీ ఉన్నట్లయితే వాటిని మున్సిపల్ ఆధ్వర్యంలో కూల్చి వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీఓ శ్రీధర్, టీపీస్ ప్రదీప్ కుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ స్పీకర్ శ్రీపాద రావు జయంతి వేడుకలు

**కరీంనగర్, మార్చి 2 (నినాదం న్యూస్)**
మాజీ స్పీకర్ అజాత శత్రువు శ్రీపాద రావు జయంతి వేడుకలు నగరంలో ఘనంగా నిర్వహించారు.అధికారికంగా కలెక్టర్ ప్రమేల సత్పతి శ్రీపాద రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం మానకొండూర్ ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కాంగ్రెస్ శ్రేణులు జిల్లా,నగర కాంగ్రెస్ కార్యాలయాల్లో మరియు బస్టాండ్ కూడలి వద్ద గల శ్రీపాద రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.ఈ కార్యక్రమాలలో అంజన్ కుమార్,సమద్ నవాబ్,ఎండి తాజ్,కొరివి అరుణ్ కుమార్,శ్రవణ్ నాయక్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,చర్ల పద్మ,అఖిల్,దన్న సింగ్,జీడి రమేష్,ఎండి చాంద్,లయక్,అస్తపురం రమేష్,వంగళ విద్యా సాగర్,ముక్క




భాస్కర్,మాసుమ్ ఖాన్,కొట్టే ప్రభాకర్,షబానా మహమ్మద్,మహమ్మద్ భారీ, బషీర్,కీర్తి కుమార్,జమీల్,ఖలీల్,మామిడి సత్యనారాయణ రెడ్డి,మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీపాదరావు రాజకీయ జీవితం నేటి తరానికి ఆదర్శం

**కరీంనగర్, మార్చి 2 (నినాదం న్యూస్)**
మాజీ శాసనసభ స్పీకర్ స్వర్గీయ దుదిళ్ల శ్రీపాద రావు జయంతి



సందర్భంగా జిల్లా నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో కరీంనగర్ డిసిసి కార్యాలయంతో పాటు నగరంలోని బస్టాండ్ సర్కిల్ వద్ద ఉన్నటువంటి శ్రీపాద రావు విగ్రహం వద్ద వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. మొదట డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మానకొండూరు ఎమ్మెల్యే కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గారు హాజరై జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో పాటు పలువురు నాయకులతో కలిసి శ్రీపాద రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం నగరంలోని బస్టాండ్ వద్ద ఉన్న శ్రీపాదరావు విగ్రహానికి మొదటిసారిగా అధికారికంగా నిర్వహిస్తున్నటువంటి శ్రీపాద రావు జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ పమేల సత్పతి తో కలిసి మానకొండూరు ఎమ్మెల్యే ఖమ్మంపల్లి సత్యనారాయణ నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. శ్రీపాద రావు జయంతిని పురస్కరించుకొని నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. కార్యక్రమంలో పీసీసీ నాయకులు వైద్యుల అంజన్ కుమార్ సమద్ నవాబ్ చర్ల పద్మ ఎండి తాజ్ శ్రావణ్ నాయక్ కొరివి అరుణ్ కుమార్ సిరాజ్ హుస్సేన్ గుండాటి శ్రీనివాస్ రెడ్డి సయ్యద్ అఖిల్ కుర్రపోచయ ములకల ప్రవీణ్ బొబ్బిలి విక్టర్ గడ్డం విలాస్ రెడ్డి సలీముద్దీన్ నిహాల్ షబానా మహమ్మద్ హనీఫ్ తాళ్లపల్లి సంపత్ గౌడ్ దండి రవీందర్ దన్నా సింగ్ కుంభాల రాజకుమార్, ముక్క భాస్కర్ తదితరులు పాలొగొన్నారు.

# పీఎం సూర్యగర్ ముఫ్త్ బిజ్లి యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

- సోలార్ రూఫ్ టాప్ పథకం తో ఉచిత కరెంట్
- పోస్ట్ ఆఫీస్ లో ఆన్ లైన్ దరఖాస్తులు
- పోస్టల్ సూపరింటెండెంట్ పసునూరి ప్రభాకర్

**జమ్మికుంట, మార్చి 2 (నినాదం న్యూస్)**
దేశంలో కరెంట్ ఉత్పత్తిని పెంపొందించడానికి ప్రజలకు కరెంట్ బిల్లుల భారాన్ని తగ్గించడానికి, రోజు రోజుకి పెరిగిపోతున్న కాలుష్యాన్ని తగ్గించడానికి, సహజ వనరులను కాపాడుకోవడానికి భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని ప్రోత్సహించడంపై సబ్సిడీని అందిస్తుదని దీనిని అందరూ వినియోగించుకోవాలని పెద్దపల్లి డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ పసునూరి ప్రభాకర్ తెలిపారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే సోలార్ రూఫ్ టాప్ పథకాన్ని దేశవ్యాప్తంగా ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు..ఇందులో భాగంగా వినియోగదారులు పక్కా ఇల్లు గ్రౌండ్ ఫ్లోర్ గలవారు, ఒకటవ, రెండు అంతస్తులు గలవారు ఇంటి పైకప్పులపై సోలార్ ప్లేట్లను అమర్చనున్నారని, దీనిద్వారా వారికి సౌర విద్యుత్తును వినియోగించుకోవడంతో పాటు కరెంటు బిల్లుల భారం కూడా తగ్గుతుందన్నారు.. సౌర విద్యుత్ వినియోగాన్ని మరింత విస్తరించి సామాన్య పౌరులపై కరెంట్ ఛార్జీల భారం తగ్గించడం కోసం కేంద్ర ప్రభుత్వం "పీఎం సూర్యగర్ ముఫ్త్ బిజ్లి యోజన" పథకానికి శ్రీకారం చుట్టినదని అన్నారు.. ఈ స్కీమ్ దేశవ్యాప్తంగా ఇళ్లకు సబ్సిడి తో సోలార్ రూఫ్ ప్లాంట్లను నిర్మించి ఇచ్చి, నెలకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తూ గరిష్టంగా రూ. 78,000ల రాయితీ కూడా పొందుకోవచ్చు అన్నారు. 1 కిలోవాట్ల ప్లాంట్ ఏర్పాటు చేసుకున్నవారికి రూ.30 వేలు, 2 కిలోవాట్ల ప్లాంట్ ఏర్పాటు చేసుకున్నవారికి రూ.60 వేలు, 3 కి.మీ లేదా అంతకన్నా




ఎక్కువ ప్లాంట్ ఏర్పాటు చేసుకున్నవారికి రూ.78 వేలు గరిష్ఠ రాయితీ అందు తుందని చెప్పారు...ఈ పథకానికి పోస్టాఫీసు ఆధ్వర్యం లో రిజిస్ట్రేషన్ లు ప్రారంభించమన్నారు.ఆసక్తి కలిగిన వినియోగ దారులు పోస్టల్ సిబ్బందికి తమ వివరాలను అనగా "మీ ఇంటి నెంబర్, కరంటు బిల్ నకలు" అందజేస్తే వారి ఆ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేస్తారని, నమోదైన తరువాత సంబంధిత అధికారులు సోలార్ ప్లాంట్ లను దరఖాస్తుదారుల ఇంటికే వచ్చి ఇన్స్టాల్ చేస్తారని తెలిపారు.. ప్రజలు అత్యధిక సంఖ్య లో దరఖాస్తు చేసుకోని లబ్దిపొందలని సూచించారు. మరిన్ని వివరాలకు మీ దగ్గరలోని పోస్ట్ ఆఫీస్ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజరాబాద్ పోస్ట్ మాస్టర్ ఊకంటి మహేందర్ పాల్గొన్నారు.

## ఎన్నికల్లో పోటీ చేయడం లేదు: యువరాజ్




వచ్చే లోక్‌సభ ఎన్నికల్లోతాను పోటీ చేయనున్నట్టు మీడియాలో వచ్చిన వార్తలను భారత స్టార్ క్రికెటర్ యువరాజ్ సింగ్ ఖండించారు. పంజాబ్‌లోని గురుదాస్‌పూర్ నియోజకవర్గం నుండి బీజేపీ తరపున పోటీదారుగా యువరాజ్ పేరు ఉన్నట్టు ఇటీవల వార్తలు వ్యాపించారు. అయితే రెండుసార్లు ప్రపంచ కప్ విజేత అయిన యువరాజ్.. ఈ వార్తలను ఖండించారు. యువరాజ్ తన యువికెన్ ఫౌండేషన్ ద్వారా సేవలు కొనసాగిస్తానని చెప్పాడు. "మీడియా నివేదికలకు విరుద్ధంగా, నేను గురుదాస్‌పూర్ నుండి ఎన్నికల్లో పోటీ చేయడం లేదు" అని యువరాజ్ పోస్ట్‌లో రాశాడు. రాజకీయాల కన్నా ప్రజలకు సాయం చేయడమే తనకు ఇష్టం అని, 'యువీకెన్?' ఫౌండేషన్? ద్వారా.. తన దాతృత్వ ప్రయత్నాలను కొనసాగించేందుకు కట్టుబడి ఉన్నట్టు పునరుద్ఘటించాడు. భారత మాజీ క్రికెటర్ యువరాజ్? సింగ్, తన తల్లి షబ్నమ్ సింగ్?తో కలిసి ఇటీవలే కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిశారు. అప్పటి నుంచి ఆయన రాజకీయ ప్రవేశంపై విపరీతంగా చర్చలు జరిగాయి. గురుదాస్?పూర్? నుంచి ఆయన పోటీ చేస్తారనే ఊహాగానాలు జోరుగా సాగాయి.

## రాజకీయాల నుంచి తప్పుకుంటున్నా: గంభీర్



తాను రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు బీజేపీ ఎంపీ, భారత మాజీ క్రికెటర్ గౌతమ్ గంభీర్ తెలిపారు. ఈ మేరకు బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డాను ట్యాగ్ చేస్తూ ఆయన ఎక్స్ ట్వీట్ చేశారు. 'క్రికెట్ పైల పూర్తిస్థాయిలో దృష్టి పెట్టేందుకే రాజకీయాలకు దూరమవుతున్నా. ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన మోదీ , అమిత్ షాకుకృతజ్ఞతలు' అని ఆయన పేర్కొన్నారు. కాగా గంభీర్ ప్రస్తుతం తూర్పు ఢిల్లీ ఎంపీగా కొనసాగుతున్నారు. గౌతమ్ గంభీర్ 2019 మార్చి 22న భారతీయ జనతా పార్టీలో చేరి 2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికలలో బీజేపీ అభ్యర్థిగా తూర్పు ఢిల్లీ నుండి పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి అర్విందర్ సింగ్ లవ్లీపై 3,90,391 ఓట్ల మెజారిటీతో తొలిసారి లోక్‌సభ సభ్యుడిగా గెలిచారు.

# టెస్టుల్లో చరిత్ర సృష్టించిన ఐర్లాండ్




పసికూన ఐర్లాండ్ కొత్త చరిత్ర సృష్టించింది. టెస్టుల్లో తొలి విజయాన్ని నమోదు చేసింది. దుబాయ్ వేదికగా అఫ్గానిస్తాన్ తో జరిగిన ఏకైక టెస్టులో ఐర్లాండ్ 6 వికెట్లతో ఘన విజయం సాధించింది. 2018లో టెస్ట్ హెూదా పొందిన ఐర్లాండ్.. ఆరేళ్ల నిరీక్షణకు తెరదించి తొలి విజయాన్ని సాధించింది. ఈ మ్యాచ్లో ఆఫ్గాస్ పై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. 111 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన పసికూన ఐర్లాండ్ 31.3 ఓవర్లలో 4 వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఆండీ బాల్ బిర్నీ (58 నాటౌట్‌బీ 96 బంతుల్లో 5 ఫోర్లు) చివరి వరకు ఉండి తమ జట్టును విజయతీరాలకు చేర్చాడు. అతనికి లోర్కాన్ టక్కర్ (27 నాటౌట్) మంచి సహకారం అందించాడు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన అఫ్గానిస్తాన్ రెండో ఇన్నింగ్స్ 218 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ హష్మతుల్లా షాహిదీ (55), గుర్బాజ్ (46), నూర్ ఆలీ జద్రాన్ (32) రాణించారు. ఇక తొలి ఇన్నింగ్స్ లో అఫ్గాన్ 155 పరుగులకే కుప్పకూలగా.. తర్వాత ఐర్లాండ్ తమ మొదటి ఇన్నింగ్స్‌లో 263 పరుగులకు ఆలౌటైంది. దీంతో ఐరిష్ జట్టుకు 108 పరుగుల ఆధిక్యం లభించింది. ఇక ఈ మ్యాచ్లో 8 వికెట్లతో సత్తా చాటిన ఐర్లాండ్ బౌలర్ మార్క్ అడైర్కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు వరించింది.

# తేలనున్న రిషబ్ పంత్ భవితవ్యం

టీమిండియా స్టార్ వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ రిషబ్ పంత్ 2022 నుంచి క్రికెట్ ఫీల్డ్‌కు దూరంగా ఉంటున్నాడు. కారు ప్రమాదం తర్వాత త్వరగా కోలుకున్న రిషబ్ పంత్, ఇప్పుడు రాబోయే 2024 సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ తరపున ఆడబోతున్నాడు. దీని కోసం అభిమానులతో పాటు టీమ్ మేనేజ్‌మెంట్ కూడా ఎదురుచూస్తున్నారు. అయితే దీనికి ముందు, ఢిల్లీ క్యాపిటల్స్ క్రికెట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న సౌరవ్ గంగూలీ కీలక అప్‌డేట్ ఇచ్చారు.

టైమ్స్ ఆఫ్ ఇండియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఢిల్లీ క్యాపిటల్స్ డైరెక్టర్ సౌరవ్ గంగూలీ మాట్లాడుతూ.. తాను ఫిట్‌గా ఉన్నట్లు ప్రకటించుకోవడానికి అన్ని ప్రయత్నాలు చేశాడు. అందుకే నేషనల్ క్రికెట్ అకాడమీ అతనికి ఫిట్‌నెస్ క్లియరెన్స్ ఇస్తుంది. రిషబ్ పంత్ ఫిట్‌నెస్ పరీక్ష మార్చి 5న (అంటే 48 గంటల తర్వాత) జరగనుంది. దీని తర్వాత మాత్రమే మేం పంత్ కెప్టెన్సీ కోసం బ్యాకప్ ఎంపికను పరిశీలిస్తాం. కాబట్టి మేం పెద్దగా హైప్ సృష్టించడం లేదు. అతని ఫిట్‌నెస్ క్లియరెన్స్ కోసం ఎదురు చూస్తున్నాం' అంటూ చెప్పుకొచ్చాడు.సౌరవ్ గంగూలీ ఇంకా మాట్లాడుతూ.. మరి పంత్ ఎలా చేస్తాడో చూడాలి. అతను ఫిట్‌నెస్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన తర్వాత మాత్రమే అతను ఢిల్లీ క్యాపిటల్స్ క్యాంపులో చేరగలడు. అందువల్ల మనం పెద్దగా అంచనా వేయలేం. వికెట్ కీపింగ్ విషయానికి వస్తే, మాకు కుమార్ కుషాగ్రా, రికీ భుయ్, షాయ్ హోప్, ట్రిస్టన్ స్టబ్స్ వంటి అద్భుతమైన ఎంపికలు కూడా ఉన్నాయంటూ చెప్పుకొచ్చాడు.

రిషబ్ పంత్ 2022 సంవత్సరం చివరిలో డిసెంబర్ నెలలో ఢిల్లీ నుంచి రూర్కీ ఇంటికి వెళ్తుండగా ఘోర కారు ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఘటన నుంచి పంత్ ప్రాణం తృటిలో బయటపడింది. కానీ, ప్రమాదంలో పంత్ తీవ్రంగా గాయపడ్డాడు. అనేక శస్త్రచికిత్సల తర్వాత, అతను మళ్లీ మైదానంలోకి రావాలని ప్లాన్ చేశాడు. పంత్ గత రెండేళ్లుగా క్రికెట్ ఫీల్డ్‌కు దూరంగా ఉన్నాడు. అతని పునరాగమనం కోసం అభిమానులందరూ ఎదురుచూస్తున్నారు. మార్చి 22 నుంచి ప్రారంభమయ్యే 2024 సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ మొదటి మ్యాచ్ మార్చి 23న జరగనుంది. ఈ మ్యాచ్‌లో పంత్ పునరాగమనం చేస్తారని అందరూ ఎదురు చూస్తున్నారు.

# ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ అరుదైన రికార్డు

ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్ అరుదైన ఫీట్ సాధించాడు. కంగారూ జట్టు సారథిగా 100 వికెట్లు పడ గొట్టాడు. న్యూజిలాండ్ తో జరుగుతున్న తొలి టెస్టులో డారిల్ మిచెల్ ను ఔట్ చేసిన కమిన్స్ 100 వికెట్ ఖాతాలో వేసుకున్నాడు. దాంతో ఈ ఘనతకు చేరువైన పదో కెప్టెన్ గా కమిన్స్ రికార్డు సృష్టించాడు. అతడి కంటే ముందు భార త మాజీ కెప్టెన్ కపిల్ దేవ్, దక్షిణాఫ్రికా ఆల్ రౌండర్ షాన్ పొలాక్, పాకిస్థాన్ మాజీ పేసర్ వసీమ్ అక్రమ్, వెస్టిండీస్ ఆల్ రౌండర్ జేసన్ హెూల్డర్లు ఈ ఫీట్ సాధించారు. కెప్టెన్గా వందకు పైగా వికెట్లు తీసిన ఆటగాళ్ల జాబితాలో పాక్ మాజీ సారథి ఇమ్రాన్ ఖాన్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఇమ్రాన్ 71 ఇన్నింగ్స్ లో 187 వికెట్లు తీశాడు. కపిల్ దేవ్ 58 ఇన్నింగ్స్ ల్లో 111 వికెట్లు తీయగా.. షాన్ పొలాక్ 50 ఇన్నింగ్స్ ల్లో 103 వికెట్లు పడగొట్టాడు. కమిన్స్ నాయకత్వంలో ఆసీస్ సంచలన విజయాలు సాధించింది. 2023లో ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఓవల్ వేదికగా జరిగిన ఫైనల్లో భారత జట్టును ఓడించిన కమిన్స్ సేన టెస్టు గదను సొంతం చేసుకుంది. అనంతరం వన్డే వరల్డ్ కప్‌లోనూ టీమిండియను చిత్తు చేసి ఆరోసారి విశ్వ విజేతగా అవతరించింది.




# ఆటలు

### జేమ్స్ అండర్సన్ ముందు

## పలు రికార్డులు!

భారత్-ఇంగ్లండ్ జట్ల మధ్య గురువారం నుంచి 5వ టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది. ధర్మశాలలో జరిగే ఈ మ్యాచ్ లో ఇంగ్లండ్ పేసర్ జేమ్స్ అండర్సన్ రాణిస్తే మూడు రికార్డులు లిఖించే అవకాశం ఉంది. ఆ రికార్డులు ఏంటో ఇప్పుడు చూద్దాం.. ఇంగ్లండ్‌తో జరిగిన 5 మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌ను టీమిండియా 3-1 తేడాతో కైవసం చేసుకుంది. తొలి మ్యాచ్‌లో ఇంగ్లండ్ విజయం సాధించగా, మిగిలిన మూడు మ్యాచ్‌ల్లో భారత్ వరుసగా విజయం సాధించింది. ఇప్పుడు 5వ మ్యాచ్‌కి ఇరు జట్లు ధర్మశాలలో తలపడేందుకు సిద్ధమయ్యాయి.700 వికెట్ల ప్రపంచ రికార్డు: టీమిండియాతో జరిగే ఈ మ్యాచ్‌లో జేమ్స్ అండర్సన్ 2 వికెట్లు తీస్తే టెస్టు క్రికెట్‌లో 700 వికెట్లు తీసిన ప్రపంచ రికార్డు హెూల్డర్‌గా నిలిచాడు జేమ్స్ అండర్సన్. 186 టెస్టు మ్యాచ్‌ల నుంచి మొత్తం 698 వికెట్లతో అండర్సన్ టెస్టు క్రికెట్‌లో అత్యధిక వికెట్లు తీసిన మూడో బౌలర్‌గా నిలుస్తాడు.150 వికెట్ల ఘనత: భారత్‌పై టెస్టు క్రికెట్‌లో 150 వికెట్లు తీయడానికి జేమ్స్ అండర్సన్‌కు కేవలం 3 వికెట్లు మాత్రమే అవసరం. టీమిండి యాపై 38 టెస్టు మ్యాచ్‌లు ఆడిన జిమ్మీ.. ఇప్పటివరకు 147 వికెట్లు పడగొట్టాడు. 250 వికెట్ల రికార్డు: విదేశీ పిచ్‌లపై 250 టెస్టు మ్యాచ్‌లు పూర్తి చేసేందుకు అండర్సన్‌కు ఇంకా 8 వికెట్లు అవసరం. టీమిండియాతో జరుగుతున్న చివరి టెస్టు మ్యాచ్‌లో ఎనిమిది వికెట్లు పడగొట్టితే ప్రత్యేక రికార్డు లిఖించవచ్చు. 41 ఏళ్ల వయసులో కూడా ఫిట్‌గా కనిపిస్తూ ప్రపంచ రికార్డ్‌కు చేరువలో ఉన్నాడు. ధర్మశాలలో భారత్‌తో జరుగుతున్న చివరి టెస్టు మ్యాచ్‌లో 2 వికెట్లు పడగొటితే.. 700 వికెట్లు తీసి ప్రత్యేక ఫీట్ సాధించిన లిస్టులో చేరుతాడు. స్క్వాడ్‌లు: భారత జట్టు: యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ(కెప్టెన్), శుభమన్ గిల్, రజత్ పటీదార్, సర్ఫరాజ్ ఖాన్, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్(కీపర్), రవిచంద్రన్ అశ్విన్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ముఖేష్ కుమార్, అక్షర్ పటేల్, శ్రీకర్ భరత్, వాషింగ్టన్ సుందర్ , దేవదత్ పడిక్కల్, ఆకాష్ దీప్. ఇంగ్లండ్ జట్టు: జాక్ క్రాలీ, బెన్ డకెట్, ఆలీ పోప్, జో రూట్, జానీ బెయిర్‌స్టో, బెన్ స్టోక్స్(కెప్టెన్), బెన్ ఫోక్స్(కీపర్), టామ్ హార్ట్లీ, ఆలీ రాబిన్సన్, జేమ్స్ ఆండర్సన్, షోయబ్ బషీర్, మార్క్ వుడ్, రెహాన్ అహ్మద్, డేనియల్ లారెన్స్ , గుస్ అట్కిన్సన్.




# మార్కెట్

### గూగుల్ ప్లే స్టోర్ నుంచి యాప్స్ తొలగింపుపై

## కేంద్రం సీరియస్..

### స్టార్టప్‌లకు రక్షణ కల్పిస్తామని కుండబద్దలు..!



సర్వీస్ ఫీజు చెల్లించని కొన్ని యాప్స్‌ను గూగుల్ తన ప్లే స్టోర్ నుంచి తొలగించడం సరి కాదని కేంద్ర ఐటీ, టెలికం శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. టెక్నాలజీ, స్టార్టప్ కంపెనీల యాప్స్‌ను గూగుల్ ప్లే స్టోర్ తొలగించింది. దీనిపై ఇరుపక్షాలతో వచ్చేవారం సమావేశమవుతామని అశ్వినీ వైష్ణవ్.. పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. దేశీయ ఆర్థిక వ్యవస్థకు స్టార్టప్ ఎకో సిస్టమ్ గుండె వంటిదని, అటువంటి సంస్థల తల రాతలను ప్రధాన టెక్నాలజీ కంపెనీలు నిర్ణయించరాదన్నారు. ఈ అంశాన్ని తాము తీవ్రంగా పరిగణిస్తున్నామన్నారు.స్టార్టప్, టెక్ కంపెనీల యాప్స్ తొలగించడాన్ని తాము ఎంత మాత్రమూ అంగీకరించే ప్రసక్తే లేదని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ చెప్పారు. స్టార్టప్ సంస్థలకు రక్షణ కల్పించడం ముఖ్యం అన్నారు. ఈ అంశంపై గూగుల్, యాప్ డెవలపర్లతో వచ్చే వారం సమావేశం అవుతామని తెలిపారు. దేశంలో లక్ష స్టార్టప్ సంస్థలు రూపుదిద్దుకోగా, 100 యూనికార్న్‌లు అవతరించాయన్నారు. గూగుల్ ప్లే స్టోర్‌లో లిస్టింగ్ చేసే యాప్స్ యాజమాన్యాల నుంచి 15-30 శాతం చార్జీల వ్యవస్థను తొలగించాలన్న సీసీఐ ఆదేశాలతో గూగుల్ 11-26 శాతం ఫీజు వసూలు చేస్తున్నది. ఈ నిర్ణయాన్ని మాట్రిమోనీ డాట్ కామ్, షాదీ డాట్ కామ్, ఇన్ఫో ఎడ్జ్, అనాకడమీ, ఆహా, డిస్నీం హాట్ స్టార్, ట్రూలీ మ్యాడ్లీ, క్వాక్ క్వాక్, స్టేజ్, కుటుంబ్, టెస్ట్ బుక్ వంటి కంపెనీలు సవాల్ చేస్తున్నాయి. కానీ ఆ పది కంపెనీలు ఫీజులు చెల్లించడం లేదని గూగుల్ పేర్కొంది. దీనిపై జోక్యానికి సుప్రీంకోర్టు నిరాకరించిందని కూడా గుర్తు చేసింది. దీంతో కొన్ని యాప్స్ తన ప్లే స్టోర్ నుంచి తొలగించింది. కేంద్ర ప్రభుత్వ జోక్యంతో కొన్ని యాప్స్ ను గూగుల్ పునరుద్ధరించింది.

# ఆన్‌లైన్ జోరు..

### మొబైల్ యాప్స్‌పైనే షాపింగ్ చేస్తున్న 60 శాతానికిపైగా వినియోగదారులు




ఒకప్పుడు షాపింగ్ అంటే ఉత్సాహం.. అంతకుమించిన సందడి. అయితే ఇప్పుడెక్కడా ఈ పరిస్థితులు లేవు. కారణం.. తీరికలేని యాంత్రిక జీవనం, ట్రాఫిక్ తదితర సమస్యలే. అందుకే సంప్రదాయ కొనుగోళ్లను పక్కనబెట్టి ఆన్‌లైన్ షాపింగ్‌కు తెరతీశారంతా. స్మార్ట్‌ఫోన్లు, ఇంటర్నెట్ సౌకర్యం అందరికీ అందుబాటులోకి రావడంతో ఆన్‌లైన్ మార్కెట్ అంతకంతకూ వ్యాపిస్తున్నది. ఇందుకు తగ్గట్టే ఓ తాజా సర్వే ఫలితం కూడా రావడం గమనార్హం. మొబైల్ యాప్స్ ద్వారానే షాపింగ్‌ను చేసేందుకు దేశంలో 60 శాతా నికిపైగా వినియోగదారులు ఇష్టపడుతున్నట్టు పీడబ్ల్యూసీ ఇండియా నివేదిక ఒకటి చెప్తున్నది. సులువుగా, ఎటువంటి భారం, ఇబ్బం దుల్లేకుండా షాపింగ్ పూర్తవుతుండటమే ఇందుకు కారణమని 'ఆన్‌లైన్‌లో భారతీయ దుకాణాలు ఎలా?: మహానగరాలు, 1-4 శ్రేణి పట్టణాల్లోని వినియోగదారుల ప్రాధాన్యం' పేరుతో విడుదల చేసిన రిపోర్టులో పీడబ్ల్యూసీ ఇండియా పేర్కొన్నది. డిస్కౌంట్లతో.. ఆన్‌లైన్ షాపింగ్‌కు ఎక్కువమంది మొగ్గు చూపడానికి కారణాల్లో కొనుగోలు దారుల సౌకర్యానికితోడు పెద్ద ఎత్తున లభిస్తున్న డిస్కౌంట్లు కూడా ఉన్నాయని పీడబ్ల్యూసీ ఇండియా చెప్తున్నది. అంతేగాక రోడ్ల మీదున్న దుకాణాల్లో పరిమిత ఉత్పత్తులు, తక్కువ వెరైటీలుంటున్నాయని.. అదే ఆన్‌లైన్‌లో అపరిమిత స్థాయిలో ప్రోడక్ట్స్, ఎన్నో రకాలుంటున్నాయని వివరించింది. ఇకపోతే గత కొన్నేండ్లుగా సాగుతున్న దేశీయ ఆన్‌లైన్ షాపింగ్ తీరుతెన్నులను పరిశీలిస్తే.. ద్వితీయ, తృతీయ, నాల్గో శ్రేణి పట్టణాల్లో వినియో గదారులు పెరుగుతున్నట్టు తేలింది. దేశవ్యాప్తంగా రకరకాల మార్గాల్లో, విభిన్న వర్గాలకు చెందిన 2,100 మంది అభిప్రాయాలను ఈ సర్వేలో పీడబ్ల్యూసీ తీసుకున్నది. ఇదిలావుంటే ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ తదితర సామాజిక మాధ్యమాల్లో వచ్చిన ప్రకటనల్ని చూసి కొంటున్నవారూ భారీగానే ఉంటున్నారని సర్వే తేల్చింది. అయితే ఆన్‌లైన్ మోసాల నుంచి తప్పించుకునేందుకు చాలామంది క్యాష్ ఆన్ డెలివరీ ఆప్షన్‌ను ఎంచుకుంటున్నట్టు బయటపడింది.

## సకాలంలో సిబ్బంది వేతనాలు చెల్లించలేం..

### - బైజూ రవీంద్రన్ ఆవేదన..?!



ఆర్థిక సమస్యలతో సతమతం అవుతున్న ప్రముఖ ఎడ్ టెక్ స్టార్టప్ కంపెనీ 'బైజూ'స్ కంపెనీకి మరో కష్టమొచ్చింది. సిబ్బందికి సకాలంలో వేతనాలు చెల్లించలేక పోతున్నానని బైజూ'స్ సీఈఓ బైజూ రవీంద్రన్ తెలిపారు. ఇన్వెస్టర్లు తమ ప్రయోజనాల కోసం నిధులను ఒక ప్రత్యేక ఖాతాలో లాక్ చేశారని ఉద్యోగులకు రాసిన లేఖలో పేర్కొన్నారు. ఈ నెల 10 నాటికి వేతనాల చెల్లింపునకు ప్రయత్నిస్తామన్నారు. 'దురదృష్టవశాత్తు కొందరు ఇన్వెస్టర్ల వల్లే ఈ పరిస్థితి నెలకొన్నది. రైట్స్ ఇష్యూ ద్వారా నిధులు సమీకరించుకున్నా.. ఇన్వెస్టర్ల చర్య వల్ల మీరు పడ్డ కష్టానికి వేతనం చెల్లించలేని పరిస్థితి నెలకొంది. బైజూ'స్‌లో పెట్టుబడుల ద్వారా గణనీయ లాభాలు పొందారు. అందులో ఒకరు తమ పెట్టుబడిపై ఎనిమిది రెట్లు లాభాలు గడించారు. అటువంటి వారు ఇతరుల జీవితాలు, జీవనోపాధితో ఆటలాడుతున్నారు' అని బైజూ రవీంద్రన్ ఆరోపించారు. రైట్స్ ఇష్యూ జారీ ద్వారా సేకరించిన నిధులను 'ఒక ఎస్క్రో' ఖాతాలో జమ చేయాలని బైజూ'స్ యాజమాన్యాన్ని గత నెల 27న నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్సీఎల్టీ) ఆదేశించింది. ఈ కేసు తదుపరి విచారణను వచ్చేనెల నాలుగో తేదీకి వాయిదా వేసింది. కంపెనీ యాజమాన్యం అణచివేత, దుర్వినియోగాన్ని నివారించాలని కోరుతూ నలుగురు ఇన్వెస్టర్లు దాఖలు చేసిన పిటిషన్‌ను ఎన్సీఎల్టీ విచారణకు స్వీకరించింది. గత నెలలో బైజూ'స్ పేరెంట్ సంస్థ థింక్ అండ్ లెర్న్ ప్రైవేట్ లిమిటెడ్.. రైట్స్ ఇష్యూ ద్వారా రూ.1660 కోట్ల (200 మిలియన్ డాలర్లు) నిధులు సేకరించింది. సంస్థ నిర్వహణలో ఇబ్బందులను పరిష్కరించడానికి ఈ నిధులు ఉపకరిస్తాయని కంపెనీ యాజమాన్యం అంచనా వేసింది.

## 4జీబీ ర్యామ్ వేరియంట్‌లో నోకియా జీ42 5జీ..

గతేడాది సెప్టెంబర్‌లో సింగిల్ ర్యామ్ అండ్ స్టోరేజీ ఆప్షన్లలో భారత్ మార్కెట్లో ఎంటరైన నోకియా జీ42 5జీ ఫోన్.. అక్టోబర్ లో మరో కలర్ ఆప్షన్‌లో అందుబాటులోకి వచ్చింది. తాజాగా 4జీబీ ర్యామ్ ఆప్షన్ తో మార్కెట్లోకి వచ్చింది. ఈ నెలాఖరులో సేల్స్ ప్రారంభం అవుతాయి. నోకియా జీ42 5జీ ఫోన్ 4జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.9,999 పలుకుతుంది. 6జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.12,999, 8 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.16,999 పలుకుతుంది. నోకియా జీ42 5జీ ఫోన్ న్యూ వేరియంట్ ఫోన్ అమెజాన్ ద్వారా ఈ నెల ఎనిమిదో తేదీ నుంచి విక్రయిస్తారు. సో గ్రే, సో పింక్, సో పర్పుల్ రంగుల్లో లభిస్తుంది. నోకియా జీ42 5జీ ఫోన్ 6.56 అంగుళాల ఫుల్ హెచ్డీం (720ఐ1612 పిక్సెల్స్) ఎల్సీడీ స్క్రీన్ విత్ 90 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్ కలిగి ఉంటుంది. 560 నిట్స్ పీక్ బ్రైట్ నెస్, కార్నింగ్ గ్లాస్ 3 ప్రొటెక్షన్ తో వస్తుంది. ఒక్టాకోర్ క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 480ం చిప్ సెట్ కలిగి ఉంటుంది. ఆండ్రాయిడ్ 13 వర్షన్‌పై పని చేస్తుందీ ఫోన్. 50-మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ కెమెరా, ఎల్ఈడీ ఫ్లాష్‌తోపాటు రెండు 2-మెగా పిక్సెల్ సెన్సర్లతో కూడిన ట్రిపుల్ రేర్ కెమెరా సెటప్ కలిగి ఉంటుంది. సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 8 -మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటుంది. నోకియా జీ42 5జీ ఫోన్ 20 వాట్ల వైర్డ్ ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తున్నది. ఈ ఫోన్ 5జీ, జీపీఎస్, బ్లూటూత్ 5.1, వై-ఫై, యూఎస్బీ టైప్-సీ కనెక్టివిటీ కలిగి ఉంటది. సెక్యూరిటీ కోసం సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ సెన్సర్ తో వస్తున్నది.



# ప్రతి గ్యారంటీ పథకాన్ని తప్పనిసరిగా అమలు చేస్తాం..

- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

**మంథని, మార్చి 2 (నినాదం న్యూస్)**
రాష్ట్ర ప్రజలకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీ, అభయహస్తం గ్యారెంటీ పథకాలను తప్పనిసరిగా అమలు చేస్తామని, మరో రెండు గ్యారెంటీ పథకాల అమలును ప్రభుత్వం ప్రారంభించిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. శనివారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంథని పట్టణంలో తన క్యాంపు కార్యాలయం సమీపంలోని సత్యసాయి నగర్ లో గృహ జ్యోతి కార్యక్రమం క్రింద జీరో బిల్లులు లబ్ధిదారులకు అందించడం జరిగింది. సత్య సాయి నగర్ లో నివాసం ఉంటున్న డి.వేణుకు 481 రూపాయలు, మంథని లక్ష్మికి 179 రూపాయలు గృహ జ్యోతి సబ్సిడీ క్రింద కరెంట్ బిల్ ప్రభుత్వం చెల్లించి జీరో బిల్లులను వారికి అందించడం జరిగింది. మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం క్రింద ఇప్పటి వరకు 20 కోట్ల జీరో బస్ టికెట్స్ అందించామని, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచడం ద్వారా వేల మందికి లబ్ధి చేకూరిందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రతిపక్షాలు అర్ధరహిత విమర్శలు మానుకోవాలని, గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన పనులలో నాణ్యత, డిజైన్ లోపాలు ఉన్నాయని జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ తెలియజేసిందని, ముందు వారు ప్రజలకు




క్షమాపణలు చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. మంథని ప్రాంతంలో ఉన్న వనరులు ఇక్కడి ప్రజల భూములు వినియోగించుకొని పెద్దపల్లి, భూపాల్ పల్లి జిల్లాకు ఒక్క ఎకరానికి సైతం సాగునీరు అందించకుండా ప్రాజెక్టు రూపకల్పన గత ప్రభుత్వం చేసిందని మంత్రి గుర్తు చేశారు. నిపుణులు, ఎన్.డి.ఎస్.ఏ అందించిన నివేదిక ప్రకారం మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల మరమ్మత్తులు చేసి పునరుద్ధరణ చర్యలు చేపడతామని తెలిపారు. అనంతరం మంథని లోని క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ విద్యతో సమగ్ర అభివృద్ధి జరుగుతుందని భావించిన స్వర్గీయ నాయకులు శ్రీపాద రావు ఇక్కడి గ్రామాలలో పాఠశాలలను ఏర్పాటు చేశారని, స్పీకర్ గా మంచి విలువలు నెలకొల్పారని, జవాబుదారీ తనతో పని చేశారని తెలిపారు.స్వర్గీయ శ్రీపాద రావు గారి ఆశయాల సాధన మేరకు గతంలో మన ప్రభుత్వం హయాంలో జూనియర్, డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలలు ఏర్పాటు చేశామని, రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మంథనిలో సంగీత కళాశాల ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.మంథని మారుమూల ప్రాంతంలో సైతం బస్ డిపో ఏర్పాటు చేయడంలో, రోడ్లు లేని గ్రామాలకు కాలినడకన వెళ్లి అందుబాటులో ఉన్న వనరులతో అభివృద్ధి చేయడంలో శ్రీపాదరావు కీలక పాత్ర పోషించారని, ఆయన ఆశయాలను సంపూర్ణంగా పూర్తి చేసే విధంగా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద లబ్ధికి త్వరలో నాంది పలుకుతామని, పైరవీలకు తావులేకుండా అర్హులకు మాత్రమే లబ్ధి చేకూర్చే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో బాబా సాహెబ్ అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లను ఏర్పాటు చేసి పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు అవసరమైన శిక్షణ ఉచితంగా అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్, టి.ఎస్. ఎన్.పి.డి.సి.ఎల్. - ఎస్. ఈ. బి.సుదర్శన్, ఏ డివో తూము రవీందర్ పటేల్ ప్రజాప్రతినిధులు, విద్యుత్ శాఖ అధికారులు కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీపాదరావు జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ కొండా శంకర్



**మంథని, మార్చి 2 (నినాదం న్యూస్)**
పేద ప్రజల, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసిన స్వర్గీయ శ్రీపాదరావు సేవలను ప్రభుత్వం గుర్తించి వారి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం సంతోషకర మని మంథని ఎంపీపీ కొండ శంకర్ అన్నారు. శనివారం శ్రీపాదరావు జయంతి సందర్భంగా మంథని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శ్రీపాద రావు ఫోటోకు పూలదండలతో సత్కరించి వారి సేవలను కొనియాడారు, శ్రీపాద చౌరస్తా వద్ద గల శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొమ్మిడి స్వరూప్ రెడ్డి, ఎంపిటిసి పెండ్లి ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు లచ్చన్న, ఎంపీడీవో, ఎంపీఓ, ఏపీవో, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ఉపాధి హామీ అధికారులు, మరియు అధిక సంఖ్యలో సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీపాదరావు సేవలు చిరస్మరణీయం

- మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు....



**సుల్తానాబాద్, మార్చి 2 (నినాదం న్యూస్)**
తెలంగాణ ప్రాంత ప్రజల ఆప్తులు మంథని మాజీ శాసనసభ్యులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాదరావు సేవలు చిరస్మరణీయమని మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు అన్నారు.ఈ మేరకు శనివారం మం డల కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో శ్రీ పాదరావు జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతం మంథని నుండి ఎమ్మెల్యేగా ఎన్నికై అనేక అభివృద్ధి కార్యక్ర మాలను చేపట్టి అంచలం చెలుగా ఎదిగి స్పీకర్ స్థానాన్ని కైవసం చేసుకుని ఈ ప్రాంత అభివృద్ధికి బాటలు వేసిన మహెూన్నత వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు స మత కృష్ణ, కౌన్సిలర్లు పసేడ్ల మమత సంపత్, నిషాద్ రఫీక్,ఊట్ల వర ప్రదీప్,చింతల సునీత రాజు,రేవెల్లి తిరుపతి,దున్నపోతుల రాజయ్య లతోపాటు మున్సిపల్ కమిషనర్ కట్ల వేణుమా ధవ్, మేనేజర్ అలీముద్దీన్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి పాలనలో ప్రగతి దిశగా పల్లెలు

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**సుల్తానాబాద్, మార్చి 2 (నినాదం న్యూస్)**
సీఎం రేవంత్ రెడ్డి పాలనలో అన్ని రంగాల్లో ప్ర గతి దిశగా పల్లెలు ప్రయాణిస్తున్నాయని పెద్దప ల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్పష్టం చేశారు.ఈ మేరకు సుల్తానాబాద్ మండ లంలోని సుద్దాల,చిన్నబొంకూర్ గ్రామాలలో మ హాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం నిధులు 35 లక్షలతో వ్యయంతో చిన్న బొంకూర్ గ్రామ పంచాయతీ భవనం,సుద్దాలలో 10 లక్షల సిసి రోడ్,చిన్న బొంకూర్ 5 లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు ను శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి పా లనలో అన్ని రంగాల్లో ప్రగతి దిశగా ప్రయాణిస్తు న్నాయని అందులో భాగంగానే గ్రామపంచాయతీ భవన నిర్మాణం,సిసి రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు.

**దుద్దిల్ల శ్రీపాదరావు జన్మదిన వేడుకలు**

సుల్తానాబాద్ మండల కేంద్రం లో ఉమ్మడి ఆం ధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాదరావు 87 వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూ



లమాల వేసి కేక్ కట్ చేసి ఘనంగా వారి జయం తి వేడుకలు జరిపి ఆ మహనీయునికి ఘన ని వాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ టీసీ మినిపాల స్వరూప ప్రకాష్ రావు, ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు,కాంగ్రెస్ శ్రేణులు అం తటి అన్నయ్య గౌడ్,చిలుక సతీష్, దామోదర్ రావు, పన్నాల రామన్న,రాజలింగం,తిరుపతి కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు,గ్రా మాల ప్రజలు పాల్గొన్నారు.

## నిర్దేశిత సీఎంఆర్ రైస్ డెలివరీ ప్రతి మిల్లు నుంచి సేకరించాలి

- అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌లాల్

**పెద్దపల్లి, మార్చి 2 (నినాదం న్యూస్)**
2023-24 వానాకాలం పంటకు సంబంధించి నిర్దేశిత సీఎంఆర్ రైస్ డెలివరీ ప్రతి మిల్లర్ దగ్గర నుంచి రాబట్టుకోవాలని అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో 2022-23 యాసంగి సీఎంఆర్ రైస్ బకాయిల వసూలు, 2023-24 వానాకాలం పంట రైస్ మిల్లర్ల నుంచి రాబట్టుకోవాల్సిన సిఎంఆర్ రైస్ బకాయిలు ప్రభుత్వానికి అందజేయడానికి అవలంబించాల్సిన విధానం ఎన్ఫోర్స్మెంట్ స్టాఫ్ తో సమీక్షించారు. ఈ సందర్భంగా శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లో ప్రతి రైస్ మిల్లర్ల దగ్గర నుంచి ప్రతి రోజు వారి మిల్లింగ్ కెపాసిటీ బట్టి సీఎంఆర్ డెలివరీ చేయాలని, అలా చేయని మిల్లర్ల పట్ల కఠినంగా వ్యవహరించి వారి వద్ద ఉన్న ధాన్యాన్ని సక్రమంగా నడిపిస్తున్న మిల్లుకి షిఫ్టింగ్ చేయాలని ఆదేశించారు. ప్రజా పంపిణీ వ్యవస్థ పట్ల జాగ్రత్తగా వ్యవహరించి రేషన్ దుకాణాల ద్వారా పేదలకు బియ్యాన్ని సరఫరా చేయాలని, ప్రజా పంపిణీ వ్యవస్థ సంబంధించిన బియ్యాన్ని ఎవరైనా అక్రమంగా దారి మళ్లిస్తే వారి



పట్ల కూడా కఠినంగా వ్యవహరించి కేసులు పెట్టాలని ఆదేశించారు. ఎన్ఫోర్స్మెంట్ స్టాఫ్ విధిగా వారి బాధ్యతలు నిర్వహించి నియమబద్ధంగా టూర్ డైరీ సమర్పించి వారి టార్గెట్ ప్రకారంగా రైస్ మిల్లుల్ని , రేషన్ షాపుల్ని తనిఖీ చేసి ప్రజా పంపిణీ వ్యవస్థని సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ సిఐగా జీ.సుబ్బారెడ్డి

**సుల్తానాబాద్, మార్చ్ 2 (నినాదం న్యూస్)**
శాంతి భద్రతల పరిరక్షణ దేయంగా పని చేస్తా మని సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో బా ధ్యతలు స్వీకరించిన అనంతరం మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని ప్రజలు ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్ కు వచ్చి దరఖాస్తు చేయవచ్చునని 100 కు కాల్ చేసిన స్పందిస్తా మని మధ్యవర్తులను ఆశించవద్దని నేరుగా పో లీస్ స్టేషన్ కు వస్తే సమస్యను పరిష్కరించే వి ధంగా పనిచేస్తామని అన్నారు.సిఐ కి ఎస్సై వీని త, పోలీస్ సిబ్బంది పుష్ప గుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.




## తహసీల్దార్ కార్యాలయంలో శ్రీపాదరావు జయంతి వేడుకలు

**సుల్తానాబాద్, మార్చి 2 (నినాదం న్యూస్)**
తాహసిల్దార్ కార్యాలయంలో శ్రీ పాదరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు మండల కేంద్రంలోని తాహసిల్దార్ కా ర్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు 87వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీపాద రావు చిత్ర పటానికి తాహసిల్దార్ మధుసూదన్ రెడ్డి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించా రు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అసెంబ్లీలో




స్పీకర్ గా నిర్వహించారని,ఆయన చేసిన సేవ లు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో తాహ సిల్దార్ తో పాటు ఆర్ ఐ లు స్వాతి, శ్రీవాణి జూనియర్ అసిస్టెంట్ రాజేందర్,టైపిస్ట్ సుకుమార్, రికార్డ్ అసిస్టెంట్ పవిత్ర,జ్యోతి,రవి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు

- డిఎంఅండ్ఎంహెచ్ఓ కె.ప్రమోద్ కుమార్

**పెద్దపల్లి, మార్చి 2 (నినాదం న్యూస్)**
మార్చి 3న ఆదివారం నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ తెలిపారు.శనివారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్లో పల్స్ పోలియో కార్యక్రమ నిర్వహణపై మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ భారతదేశం పోలియో రహిత దేశమని, కాని కొన్ని దేశాల్లో పోలియో ఇప్పటికీ ఉందని, మళ్ళీ తిరిగి రావచ్చునని, పిల్లలకు రక్షణ కల్పించడంలో ఎలాంటి అశ్రద్ధ చేయకుండా, పిల్లలకు పోలియో చుక్కలు ప్రతిసారి వేయించి పోలియోపై విజయం సాధించుటకు తోడ్పాటును అందించాలని ప్రజలను కోరారు. దేశ వ్యాప్తంగా ఈ ఆదివారంనాడు 0 నుండి 5



సంవత్సరముల పిల్లలందరికి పోలియో చుక్కలు వేయుటకు పల్స్ పోలియో కార్యక్రమాన్ని గ్రామాలలో, పట్టణ వార్డులలో పోలియో కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మన జిల్లాలో ఉన్న అన్ని ప్రాథమిక ఆరోగ్య, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, జనరల్ ఆసుపత్రి, జిల్లా ఆసుపత్రులతో పాటు వివిధ గ్రామాలలో, వార్డులలో మొత్తం 381 పోలియో చుక్కల కేంద్రాలను ఏర్పాటు చేసి 62,700 మందికి 4040 వాయల్స్ తో పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని అన్నార. ఆదివారం నాడు అందరు తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించలని, ఆసుపత్రులలో అప్పుడే పుట్టిన పిల్లలకు కూడా పోలియో చుక్కలను వేయుటకు ఏర్పట్లు చేశామని అన్నారు.మార్చి 4 నుంచి మార్చి 5 వరకు 2 రోజుల పాటు ఇంటింటికి తిరిగి అనివార్య కారణాల వలన పోలియో చుక్కలు వేయించుకోని వారిని గుర్తించి వారికి కూడా పోలియో చుక్కలు వేస్తామని 0-5 సంవత్సరాలలోపు పిల్లలకు తప్పకుండా పల్స్ పోలియో చుక్కలను వేయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ పి.కృపాబాయి మాట్లాడుతూ ప్రయాణ ప్రాంగణాల్లో, రైల్వేస్టేషన్లలో 24 ట్రాన్సిట్ పాయింట్లలో కూడా పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 149 హైరిస్క్ ప్రాంతాలు (వలస కార్మికులు, ఇటుక బట్టీలు, నిర్మాణ కార్మికులు) గుర్తించి, వారి పిల్లలకు ప్రత్యేక బృందాలు (24) ఏర్పాటు చేసి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని అన్నారు. ఈ మీడియా సమావేశంలో వైద్యారోగ్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు



**మంథని, మార్చి 2 (నినాదం న్యూస్)**
మంథని పట్టణంలో రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో శనివారం డీఏవో తూము రవీందర్ పటేల్ శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి శ్రీపద రావు అని వారి సేవలను కొనియాడారు. స్వర్గీయ శ్రిపదరావు సేవలను ప్రభుత్వం గుర్తించి వారి జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషకరమని వారన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసిన వ్యక్తి అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టుదలతో రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన గృహిణి

- పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని ఒక గృహిణి నిరూపించింది
- పెళ్లయి ఇద్దరు పిల్లలు ఉన్న తన పట్టుదల ఆపలేదు



**గోదావరిఖని, మార్చి 2 (నినాదం న్యూస్)**
పెద్దపల్లి పట్టణానికి చెందిన ఈర్ల శైలజ ప్రభుత్వ ఉద్యోగం సాధించేందుకు తన ప్రయత్నాన్ని ఎప్పుడూ ఆపలేదు.. వివాహం అయి ఇద్దరు పిల్లలు ఉన్నప్పటికీ నిరంతర సాధన చేస్తూ విజయం సాధించారు.... పెద్దపల్లి ట్రినిటి కళాశాల లో లెక్చరర్గా చేసారు.అలాగే సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాల పెద్దపల్లి (సుల్తానాబాద్ )లో తాత్కాలిక అధ్యాపకురాలిగా కూడా చేసారు.. గత సంవత్సరం కస్తూరిభా పాఠశాల, అంతార్గం నందు కాంట్రాక్టు అధ్యాపకురాలిగా చేరారు... ప్రభుత్వం నిర్వహించిన గురుకుల ఉద్యోగ పరీక్షల్లో విజయం సాధించి ఒకేసారి డిగ్రీ లెక్చరర్ మరియు జూనియర్ లెక్చరర్ రెండు ఉద్యోగాలు సాధించి ఎందరికో ఆదర్శ%శీ%గా నిలిచారు... నిరంతర సాధన వల్ల ఏదైనా సాధించవచ్చని నిరూపించారు.... స్థానికులు అంతా తమ అభినందనల వర్షం కురిపిస్తున్నారు.

## 26వ డివిజన్‌లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



**గోదావరిఖని, మార్చి 2 (నినాదం న్యూస్)**
రామగుండం కార్పొరేషన్ తో పాటు నియోజకవర్గ ప్రాంతంలో రోడ్డు మరియు మౌలిక వసతుల రూపకల్పనే దేయంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతున్నదని ఈరోజు 26 వ డివిజన్ మార్కండేయ కాలనీ, కృష్ణ టెంపుల్‌లి ఏరియాలో రూపాయలు 8,00,000/- లక్షలతో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ సంబంధిత అధికారులతో మరియు కాంట్రాక్టర్ తో శంకుస్థాపన చేస్తున్న పనులను నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని ప్రజలకు ఇబ్బంది కలగకుండా వీలైనంత త్వరగా పనులను పూర్తి చేయాలని ఈ సందర్భంగా మాట్లాడడం జరిగినది. కార్పొరేషన్ మేయర్ బండి అనిల్ కుమార్ డివిజన్ కార్పొరేటర్ డివిజన్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబమూర్తి పూర్వ 45వ డివిజన్ కార్పొరేటర్ దాసరి ఉమాదేవి అధికారులు డివిజన్ అధ్యక్షులు మహిళా నాయకురాల్లతో పాటు తదితరులు పాల్గొన్నారు.
క్రైస్తవుల సమస్యలు పరిష్కరించాలి

## రామగుండం ఎమ్మెల్యేకు ఐపిఎఫ్ నాయకుల వినతి



**గోదావరిఖని, మార్చి 2 (నినాదం న్యూస్)**
క్రైస్తవుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పెద్దపల్లి జిల్లా ఇంటర్ డినామినేషన్ పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ నాయకులు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ కు శనివారం క్యాంపు కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా క్రైస్తవులు ఇబ్బందులు పడుతున్నారని, అన్నారు. సమాధుల తోటను పునరుద్ధరించాలని ,చర్చి ల ప్రహరీలను నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు - పాస్టర్ ఎం. మహిపాల్ రెడ్డి ఉపాధ్యక్షులు - పాస్టర్ బి. రవిపాల్, వైస్ ప్రెసిడెంట్ డిలైట్,ఉప కార్యదర్శి - పాస్టర్ జె. ప్రహర్షి,కోశాధికారి -కే. సాల్మన్ రాజ్,ఉప కోశాధికారీ - పాస్టర్ డి. గాబ్రియల్, సభ్యులు, పి. ప్రసన్నకుమార్, ఏ. రవి వర్మ, ఈ. థామస్ , కే. చందర్ పాల్,జాన్ వెస్లీ, పాల్ రాజ్, సన్నీ సామ్యూల్ మేషక్ పాల్. తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటు ఎన్నికలకు నోడల్ అధికారులు సంసిద్ధం కావాలి

## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 2 (నినాదం న్యూస్):** పార్లమెంటు ఎన్నికల విధులు నిర్వర్తించేందుకు నోడల్ అధికారులు సంసిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ నోడల్ అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయంలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో రానున్న పార్ల మెంట్ ఎన్నికల విధులపై సంబంధిత జిల్లా నోడల్ అధికారులకు అదనపు కలెక్టర్ డేవిడ్ తో కలసి కలెక్టర్ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రానున్న పార్లమెం టు ఎన్నికల నిర్వహణకు నోడల్ అధికారులు సంసిద్ధంగా ఉండా లన్నారు. ఎన్నికల విధులపై భారత ఎన్నికల కమిషన్ మార్గద ర్శకాలను విడుదల చేసిందని నోడల్ అధికారులకు పంపడం జరిగిందన్నారు. పోలింగ్ విధులకు కావలసిన సిబ్బంది వివరాలతో నివేదిక రూపొందించాలన్నారు. ఎన్నికల శిక్షణా తరగతులు నిర్వ హించేందుకు జిల్లాలో 12 మంది మాస్టర్ ట్రైనర్లు ఉన్నారని మహబూబాబాద్ నియోజకవర్గానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనూ, డోర్నకల్ నియోజకవర్గానికి సంబంధించి మరిపెడలోని మోడల్ స్కూల్లో ఎన్నికల శిక్షణ తరగతుల ఏర్పాటుకు చర్యలు తీసు కొనేం దుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఎన్నికల పోలింగ్ విధులు కేటా యించిన నిర్వహణ తేదీలలో పాల్గొనని సిబ్బందికి కూడా తప్ప నిసరిగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇప్పటికే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ సమావేశం నిర్వహించడం జరిగిందని స్టాటిస్టికల్ సర్వే లన్స్ టీం, ఫ్లయింగ్ స్క్వాడ్ సర్వేలన్స్ టీమ్, వీడియో సర్వలెన్స్ టీంలకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి నియోజకవర్గానికి మూడు టీంలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఎన్నికల అబ్జర్వర్లకు మోడల్ అధికారులుగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారితో పాటు ఎస్సీ కార్పొరేషన్ ఈడీకి విధులు కేటాయించడం జరిగిందన్నారు. పార్లమెంట్ ఎన్నికలకు సరిపోను ఈవీఎంలు సిద్ధం చేసినట్లు



తెలియజేశారు. ఎన్నికల విధులకు కావలసిన వాహ నాలను సమకూర్చాలని ఆర్టిఏ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా 18 సంవత్సరములు పైబడిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా మహిళా ఓటర్లు సంఖ్య పెరిగేందుకు స్వయం సహా యక సంఘాల సహకారం తీసుకోవాలన్నారు. గ్రామాలలో చునావు పాఠశాల రంగోలి ర్యాలీలు వంటి కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో ఓటు హక్కు నమోదు విశిష్టతను తెలియజేయాలన్నారు. ముందుగా ఓటు హక్కు నమోదు తక్కువగా ఉన్న ప్రాంతాలపై దృష్టి పెట్టాలని ఓటర్లను చైతన్యవంతులను చేయాలన్నారు. సంకల్ప పత్ర ముద్రించి స్కూల్ విద్యార్థులతో తల్లిదండ్రులకు అందించాలని అవగాహన పరచాలన్నారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు చేపట్టే ప్రచారం వ్యయం పై నమోదు చేయడంలో అధికారులు అవగాహన పొందా లన్నారు. ఎన్నికలలో ప్రజలు అందజేసే ఫిర్యాదులు అవసరమైన సమాచారం తెలిపేందుకు సలహాలు అందించేందుకు కంప్లైంట్ సెల్‌ను ఏర్పాటు చేసేందుకు సిబ్బంది సామాగ్రిని ఏర్పాటు చేసుకో వాలన్నారు. పోలీస్ శాఖ అధికారులు వలనర్బుల్, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలపై నివేదిక ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చెన్నయ్య, జడ్పీ సీఈవో రమాదేవి, డిఆర్డిఓ పురుషోత్తం, జిల్లా నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హామీలు అమలు చేయకపోతే గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుంది

## బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటెల రాజేందర్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి (తొర్రూరు) మార్చి 2 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ తమ మేని ఫెస్టోలో ప్రకటించిన హామీలను అమలు చేయకపోతే గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటెల రాజేందర్ అన్నారు. కేంద్రంలో మరోసారి మోడీ సర్కార్ నినాదంతో బీజేపీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విజయ సంకల్ప యాత్ర శుక్రవారం రాత్రి తొర్రూరు పట్టణానికి చేరుకుంది. ఈ సంద్భంగా తొర్రూరు పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో స్థానిక శక్తిస్థల్ (వేణు గోపాల స్వామి మైదానం)లో భారీ బహిరంగసభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ బహిరంగ సభలో మాజీ మంత్రి, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటెల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నరేంద్ర మోడీ నాయకత్వంలో బీజేపీ మూడో సారి అఖండ విజయం సాధించడం ఖాయమని, ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోడీ ప్రదాని కావాలని దేశమంతా కోరుకుంటున్నారని తెలిపారు. మోసపూరిత వాగ్దానాలతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, హామీల అమలు చేయకపోతే గత కేసిఆర్ ప్రభుత్వానికి ఏ గతి పట్టిందో అదే దుర్గతి రేవంత్ రెడ్డికి పడుతుందని తెలిపారు. ఆసరా పించన్లు, మహిళలకు రెండు వేల అయిదు వందల మహాలక్ష్మి పథకం, రైతు రుణమాఫీ వంటి హామీలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విజయసంకల్ప యాత్రకు తెలంగాణలో విశేషమైన స్పందన వస్తుందని, తెలంగాణలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పదికి పైగా సీట్లు గెలువబోతుందని ధీమా వ్యక్తం చేశారు. బిజెపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ సభాధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.ప్రకాశ్ రెడ్డి, మానుకోట, జనగామ జిల్లా అధ్యక్షులు వై.వెంకటేశ్వర్ రావు, ఆరుట్ల ధశమంత్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాంచందర్ రావు, కేవీఎల్ఎన్ రెడ్డి, తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, రాష్ట్ర, జిల్లా నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి, దామోదర్ రెడ్డి, ధర్మారపు వెంకన్న, కొలుపుల శంకర్, రంగు రాములు, మహేందర్, కోటేశ్వర్, దుబ్బ రాజశేఖర్, అలిసేరి రవిబాబు, రచ్చ కుమార్, సాయిని ఝాన్సీ, సోమన్న, సురేష్, రవి, ఉపేంధర్, సుధాకర్, సంపత్, యాకయ్య, రాజేష్, నవీన్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పోలియో ఆదివారం.. నిండు జీవితానికి రెండు చుక్కలు

### – మండలంలో 44 కేంద్రాలు

**భీమదేవరపల్లిమార్చి 2(నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరు, వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో పల్స్ పోలియో కార్యక్రమానికి వైద్యాధికారుల అన్ని ఏర్పాటు చేసారు. శనివారం పోలియో కార్యక్రమంలో పాల్గొనే వైద్య సిబ్బందికి వైద్యాధికారి రుబీనా శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా పోలియో కార్యక్రమం వివరాలు వైద్యాధికారులు శ్రీనాథ్, రాజశేఖర్ వెల్లడించారు. రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో మండల వ్యాప్తంగా 44 సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తం 196 మంది వైద్య సిబ్బంది పల్స్ పోలియో కార్యక్రమంలో సేవలు అందిస్తారని పేర్కొన్నారు. పోలియో చుక్కలు వేసేందుకు 3వేల మంది పిల్లలను లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6 వరకు వైద్య సిబ్బంది కేంద్రాలలో అందుబాటులో ఉంటారని తెలిపారు. పుట్టిన పిల్లల నుంచి ఐదేళ్ల వయస్సులోపు పిల్లలకు తప్పక పోలియో చుక్కలు వేయించాలన్నారు. జ్వరంతో ఉన్న పిల్లలకు పోలియో చుక్కలు వేయకూడదన్నారు. నేడు కేంద్రాలలో చుక్కలు వేస్తారని, తదుపరి రెండురోజులు ఇంటింటికి వెళ్లి పిల్లలకు పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది కెఎల్ఎన్ స్వామి, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కష్టపడ్డ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటాం

### : జువ్వాడి నర్సింగ రావు

**గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం - బీజేపీ, బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి చేరిక**



**మల్లాపూర్, మార్చి 02 (నినాదం న్యూస్) :** కష్టపడ్డ ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు అండగా ఉంటానని కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు అన్నారు. మల్లాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాల యాన్ని కోరుట్ల నియో జకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు శనివారం ప్రారంభించారు. అనంతరం బిజెపి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మాజీ సర్పంచ్, ఎంపీటీసీలు కాంగ్రెస్ లో చేరికయ్యారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని కార్యకర్తలు కలిసి కట్టుగా పని చేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. అనంతరం రాబోయే ఎంపీ ఎలక్షన్ లో భారీ మెజార్టీ ఇవ్వాలని కోరారు. కష్టపడ్డ ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడు కుంటాను. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు, జువ్వాడి కృష్ణారావు, కొమిరెడ్డి కరంచంద్ , మాజీ జెడ్పిటిసి ఎలాల జలపతి రెడ్డి, నాయకులు పుంద్ర శ్రీనివాస్ రెడ్డి, మరి పెల్లి మల్లయ్య ,కోటగిరి ఆనంద్, పోతు శేఖర్, మాజీ సర్పంచ్ గజ్జి గంగారెడ్డి, లక్ష్మారెడ్డి, మిట్టపల్లి జీవన్, చిప్ప రఘు ,చిప్ప శంకర్,రాజేందర్, జమాల్, గండికోట శ్రీనివాస్, వినోద్, నల్ల బాపురెడ్డి, గంగుల వెంకటేష్, నవనంది నడిపి నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి ఎల్ఐసితోనే సాధ్యం




**మహేశ్వరం, మార్చి 2 (నినాదం న్యూస్)** అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి జోనల్ మేనేజర్ శ్యాంసుందర్ అన్నారు. ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏఐఐఈఏ) అఖిలభారత బీమా ఉద్యోగుల సంఘం ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 13వ తేదీన దేశవ్యాప్తంగా మై ఎల్ఐసి-మై ప్రైడ్ అనే పేరుతో ఒక మెగా బిజినెస్ డే క్యాంపెయిన్ లో భాగంగా హైదరాబాద్ సికింద్రాబాద్ డివిజన్ల ఆధ్వర్యంలో ఈరోజు దోమలగూడలోని వి సుగుణాకర్ రావు భవన్ నందు ఇంటరాక్షన్ విత్ జోనల్ మేనేజర్ అనే కార్యక్రమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన సౌత్ సెంట్రల్ జోనల్ మేనేజర్ ఎల్ కె శ్యాంసుందర్ ఏజెంట్లను ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ ఒక ఉద్యోగ సంఘం తన సంస్థ పురోగతికై వ్యాపార పోటీని నిర్వహించడం ముదావహ మని పేర్కొన్నారు. హైదరాబాద్ సికింద్రాబాద్లో ఉన్న వివిధ బ్రాంచీల ఏజెంట్లు, ఉద్యోగ సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్న ఈ సమావేశానికి సౌత్ సెంట్రల్ జోనల్ ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి టీ వీ ఎన్ ఎస్ రవీంద్రనాథ్, హైదరాబాద్ సికింద్రాబాద్ డివిజన్ల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మద్దిలేటి, తిరుపతయ్య, గుణశేఖర్, రఘు తో పాటు హైదరాబాద్ సికింద్రాబాద్ డివిజన్ల సీనియర్ డివిజనల్ మేనేజర్లు పాల్గొన్నారు. ప్రస్తుతం దేశంలోనే అత్యధిక మార్కెట్ వాటా కలిగి ఉన్న భారతీయ జీవిత బీమా సంస్థ ఎల్ఐసి వివిధ సందర్భాలలో పాలసీదారులకు వారి అభిరుచులకు అనుగుణంగా కొత్త కొత్త పథకాలను ప్రవేశపెడుతున్నదని, ఇటీవల కాలంలో ప్రవేశపెట్టిన పలు పథకాలకు మార్కెట్ నుంచి, పాలసీదారుల నుండి అద్భుత స్పందన వస్తున్నదని, ఇందులో ఎల్ఐసి ఏజెంట్లు నిర్వహిస్తున్న పాత్ర ప్రముఖమైనదని శ్యాంసుందర్ గారు కొనియాడారు. రవీంద్రనాథ్ గారు, తిరుపతయ్య గారు మరియు రఘు గారు మాట్లాడుతూ తమ ఉద్యోగుల సంఘం ఎల్లవేళలా సంస్థ ఉన్నతి కోసం పాటుపడుతుందని, ఈ క్రమంలో ఏజెంట్లు, ఉద్యోగులు కలిసి ఈ సంస్థను మరింత ముందుకు తీసుకెళ్లడానికి ఈ వ్యాపార పోటీ ఉపయోగపడాలని ఆకాంక్షించారు.

## త్వరలోనే జై హనుమాన్

# ఫస్ట్‌లుక్

త్వరలోనే 'జై హనుమాన్' ఫస్ట్‌లుక్ విడుదల చేయబోతున్నట్లు దర్శ కుడు ప్రశాంత్ వర్మ తెలిపారు. సంక్రాంతి కానుకగా వచ్చిన 'హను మాన్' మూవీ 150 థియేటర్లలో 50 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా చిత్ర బృందం 'హిస్టారికల్ 50 డేస్' కార్యక్రమం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చిత్ర పరిశ్ర మలో ఓ సినిమాకు సంబంధించి 50 రోజుల కార్యక్రమం జరిగి చాలా రోజులైంది. ఇన్నేళ్ల తర్వాత 'హనుమాన్'కు జరగడం సంతో షంగా ఉంది. ఒక సినిమా విజయం చాలా మంది జీవితాలను మారుస్తుంది. 'హనుమాన్' మా మొత్తం టీమ్‌కు పేరు తెచ్చింది. ఒక ప్పుడు ఇలాంటి కార్యక్రమాలను సినిమా ప్రమోషన్స్ కోసం చేసే వాళ్లు. తమ మూవీ వారం రోజులు ఆడి, పెట్టిన డబ్బులు వస్తే చాలులే అనుకుంటున్న ఈ రోజుల్లో 50 రోజుల ఫంక్షన్ చేయడం చాలా మంది నిర్మాతల్లో నమ్మకాన్ని తీసుకొస్తుంది. ఎంతో మంది స్ఫూర్తి పొందుతారు. నా మొదటి సినిమా 'అ!' మంచి విజయాన్ని అందుకుని, విమర్శకులను సైతం మెప్పించింది. ఆ సమయంలో ఇలాంటి వేడుక చేయలేకపోయాం. ఆ మూవీ కమర్షియల్‌గా హిట్ కాలేదని చాలా మంది అనుకున్నారు. 'హనుమాన్' రీమాస్టర్ వెర్షన్ తీసుకొస్తున్నాం. అది ఇంకా సర్‌ప్రైజింగ్‌గా ఉంటుంది. ప్రశాంత్ సిని మాటిక్ యూనివర్స్‌కి ఈ మూవీ మంచి పునాది వేసింది. మీరిచ్చిన ప్రోత్సాహంతో క్వాలిటీ సినిమాలు చేస్తాం. సినిమా విడుదలైన దగ్గరి నుంచి మేము అస్సలు పార్టీ చేసుకోలేదు. అంతర్జాతీయంగానూ ఈ మూవీని ఎలా తీసుకువెళ్లాలా? అని ప్రయత్నాలు చేశాం. స్పెయిన్, జపాన్, చైనా డిస్ట్రిబ్యూటర్స్‌తో మాట్లాడాం. వాళ్లకూ ఈ మూవీ నచ్చింది. త్వరలోనే విడుదల చేస్తున్నాం. ప్రపంచదేశాల్లో తెలుగు మూవీ గొప్పతనాన్ని 'హనుమాన్' చాటబోతోంది"జై హనుమాన్'కు సంబంధించిన పని మొదలైంది. త్వరలోనే ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడు దల చేస్తాం. ఇందులో హనుమంతుడే హీరో. 'హనుమాన్' క్లైమాక్స్ ఏవిధంగానైతే విపరీతంగా నచ్చిందో కొత్త మూవీ రెండున్నర గంటల పాటు అదే థ్రిల్, జోష్‌తో ఉంటుంది. కచ్చితంగా మీరు గర్వపడేలా సినిమా తీస్తా. మీరు అందించిన విజయాన్ని బాధ్యతగా తీసుకుని, 'జై హనుమాన్' తీర్చిదిద్దుతా' అని ప్రశాంత్ వర్మ అన్నారు.




# అషు పాప.. కిల్లర్ లుక్స్

సోషల్ మీడియాలో మొదట మంచి క్రేజ్ అందుకున్న అషు రెడ్డి ఆ తర్వాత వరుస ఇంటర్వ్యూలతో కూడా ఎంటర్టైన్మెంట్ వరల్డ్ లో హాట్ టాపిక్ గా మారిపోయింది. ఇక అమ్మడు ఆర్జీవి తో చేసిన ఒక బోల్డ్ ఇంటర్వ్యూ కూడా బాగా వైరల్ అయిన విషయం తెలిసిందే. ఆర్జీవి అమ్మడి చేతిలో చెంపదెబ్బ కూడా తిన్నాడు. ఆ తర్వాత ఆమెకు క్రేజ్ ఒక్కసారిగా పెరిగిపోయింది. అనంతరం బిగ్ బాస్ లో కూడా అడుగుపెట్టిన విషయం తెలిసిందే. ఇక సోషల్ మీడియాలో నిత్యం తన గ్లామరస్ అందాలతో కూడా కూడా అమ్మడు వైరల్ అవుతూనే ఉంటుంది. రీసెంట్ గా మరోసారి ఊహించని తరహాలో అందంగా దర్శనమిచ్చింది. ఇన్ స్టాగ్రామ్ లో ఎప్పటికప్పుడు తన అందంతో ఉనికిని చాటుకునే ఈ బ్యూటీ ఫాలోవర్స్ సంఖ్యను గట్టిగానే పెంచుకుంటుంది. ఇక ఘాటైన సొగసులతో ఫోటోలకు పోజులు ఇవ్వడంలో కూడా అమ్మడి స్టైలే వేరు అని చెప్పవచ్చు. రీసెంట్ గా రెడ్ కలర్ డ్రెస్సులో లెగ్స్ అందాలు మరింత వైరల్ అయ్యే విధంగా ఫోటోలకు స్టిల్ ఇచ్చింది. గతంలో ఇంతకంటే ఘాటైన డ్రెస్లలో కూడా కనిపించిన అషు రెడ్డి ఇప్పుడు మాత్రం మరింత అందంగా ఉంది అంటూ ఫాలోవర్స్ పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు. అంతేకాకుండా ఈ బ్యూటీ ఎలాంటి డ్రెస్ వేసిన కూడా చాలా అందంగా ఉందని మరికొందరు చెబుతున్నారు. ఇక సినిమాలలో అవకాశాలు వస్తున్నా రాకపోయినా కూడా సోషల్ మీడియాలో మాత్రం అషు రెడ్డి ఎప్పుడు చలాకీగా కనిపిస్తూ ఉంటుంది. అలాగే అప్పుడప్పుడు కొన్ని రియాలిటీ షోలలో కూడా కనిపిస్తోంది. బిగ్ బాస్ సీజన్ 3 లో అమ్మడు మంచి క్రేజ్ అందుకున్న విషయం తెలిసిందే. ఆ తర్వాత యూట్యూబ్ ఛానల్ తో కొంతమంది సెలబ్రిటీలతో ఇంటర్వ్యూలు చేస్తూ కనిపించింది. అనంతరం కొన్ని మీడియం రేంజ్ సినిమాలలో కూడా అవకాశాలు అందుకుంది. అయితే ఆ పాత్రలు మాత్రం ఆమెకు పెద్దగా గుర్తింపు తీసుకురాలేదు. ఇక సోషల్ మీడియాలో ఇప్పుడు ఈ విధంగా తన గ్లామర్ తో క్రేజ్ పెంచుకునే ప్రయత్నం చేస్తుంది. మంచి గ్లామరస్ క్యారెక్టర్స్ వస్తే చేయడానికి సిద్ధమే అని అమ్మడు ఈ విధంగా చెప్పకనే చెబుతోంది. మరి ఈ గ్లామర్ తో అమ్మడు ఏవైనా కొత్త అవకాశాలు అందుకుంటుందో లేదో చూడాలి.



# దేశభక్తితో తెరకెక్కిన చిత్రం ఆర్టికల్ 370

## యామీ గౌతమ్ వెల్లడి

యామీ గౌతమ్ ప్రధాన పాత్రలో ఆదిత్య సుహాస్ జంభాలె తెరకెక్కించిన చిత్రం 'ఆర్టికల్ 370' ఫిబ్రవరి 23న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సిని మాపై కొన్ని దేశాలు నిషేధం విధించడం చర్చనీయాంశం అయిన విషయం తెలిసిందే. కొన్ని సన్నివేశాలు ఆందోళనకరమైన ధోరణిలో ఉన్నాయని అందుకే నిషేధించినట్లు సమాచారం. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ వార్తలపై స్పందించిన యామీ గౌతమ్ 'ఆర్టికల్ 370' దేశంపై ఉన్న భక్తితో తెరకె క్కించిన సినిమా అని తెలిపారు. 'సినిమా చూడకుండానే తీర్పు చెప్పేవారు ఉంటారు. కానీ ఆర్టికల్ 370 నిషేధాన్ని మేము ఊహించలేదు. ఇందులో ఆందోళనకరమైన సన్నివేశాలు లేవు. ప్రేరణ కలిగించే వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ చిత్రం రూపొందింది. మంచి సినిమా చూసి ఇంటికి వెళు తున్నామన్న అనుభూతి ప్రేక్షకులకు కలుగుతుంది. అది మా చిత్రబృందానికి ఎంతో ఆనందాన్ని ఇస్తుంది. సినిమా చూశాక తీర్పు చెప్పాలి కానీ ముందే ఎలా ఓ నిర్ణయానికి వస్తారు? ఈ సినిమా కశ్మీర్ అభివృద్ధికి తోడ్పడుతుంది. ప్రచారం కోసం చేసింది కాదు' అని యామీ గౌతమ్ వెల్లడించారు. కశ్మీర్‌లో జరిగిన పరిస్థితుల ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించారు. ఇందులో యామీగౌతమ్ ఇంటెలిజెన్స్ ఏజెంట్‌గా యాక్షన్ అవతారంలో నటించారు. ప్రియమణి కీలక పాత్రలో కనిపించారు. ఈ సినిమా ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంటోంది.




నినాదం సినిమా

## భర్త విఘ్నేష్‌ను అన్‌ఫాలో చేసిన నయనతార



దక్షిణాదిన అగ్రనటీమణుల్లో వెలుగొందుతున్న నయనతార సామాజిక మాధ్యమాల్లో ఈమధ్యనే ఆరంగేట్రం చేశారు. ఆమె తన కవల పిల్లల ఫోటోలు ఇన్‌స్టాగ్రామ్ లో మొదటి పోస్టుగా పెట్టి జాయిన్ అయ్యారు. ఆ తరువాత ఆమెకి వందల, వేల, లక్షల మంది అభిమానులు ఫాలో అవటం మొదలెట్టారు. ఈరోజు ఆమెకి ఇన్‌స్టాగ్రామ్ లో 78 లక్షల మంది ఫాలోవర్స్ (7.8 మిలియన్) వున్నారు. ఇప్పుడు నయనతార వార్తల్లో వున్నారు. ఎందుకంటే ఆమె తన భర్త విఘ్నేష్ శివన్ ని ఇన్‌స్టాగ్రామ్ లో అన్ ఫాలో చేశారు. ఎందుకు అలా చేశారో ఎవరికీ తెలియదు కానీ నయనతార అభిమానులు మాత్రం ఈ విషయంపై రకరకాలుగా చర్చించు కుంటున్నారు. అదేదో పొరపాటున ఆలా అయింది అని అదేమంత పెద్ద విషయం కాదని ఇలా అనుకుంటున్నారు. కొందరైతే సాంకేతిక కారణాలు ఉండొచ్చు అని కూడా అంటున్నారు. ఇలా ఎవరికీ వారు అనుకుంటున్నా, నయనతార ఇన్‌స్టాగ్రామ్ లో మాత్రం ఆమె తన భర్తని ఫాలో అవుతున్నట్టు మళ్ళీ చూపిస్తోంది. ఏదైనా సాంకేంతిక లోపం వలన కొన్ని గంటలపాటు అన్ ఫాలో అయినట్టు కనిపించక పోవచ్చు అని కూడా అంటున్నారు. పని పరంగా చూస్తే నయనతార ఈమధ్యనే షారుఖ్ ఖాన్ తో నటించిన హిందీ సినిమా 'జవాన్' చాలా పెద్ద విజయం సాధించింది. ఇప్పుడు 'టెస్ట్' అనే సినిమాలో నటిస్తున్నారు, ఇందులో మాధవన్, సిద్దార్థ్, మీరా జాస్మిన్ ఇతర పాత్రల్లో కనిపిస్తున్నారు. శశికాంత్ ఈ సినిమాకి దర్శకుడు.

## బుల్లితెర నటుడు పవిత్రనాథ్ కన్నుమూత

బుల్లితెర మీద అత్యంత ప్రజాదరణ పొందిన సీరియల్ లలో 'మొగిలిరేకులు' సీరియల్ లో 'దయ' పాత్రలో నటించిన, అందరికీ సుపరిచుడు అయిన పవిత్రనాథ్ కన్నుమూశారు. ఈ విషయాన్ని సహచర నటుడు ఇంద్రనీల్ భార్య మేఘన తన సామాజిక మాధ్యమం ద్వారా చెప్పడంతో అందరికీ తెలిసింది. 'ఈ వార్త నిజం కాకూడదు అని అనిపిస్తే ఎంతో బాగుండేది అనిపిస్తుంది. నువ్వు ఎంతో ముఖ్యమైన వ్యక్తివి మాకు, నువ్వు ఇలా మమ్మల్ని వదిలి వెళ్ళిపోవటం చాలా బాధగా వుంది. నీకు కనీసం వీడ్కోలు కూడా చెప్పలేకపోయాం,' అని పెట్టారు. ఇంద్రనీల్ భార్య తన సామాజిక మాధ్యమంలో పవిత్రనాథ్ గురించి పోస్ట్ పెట్టారు కానీ, పవిత్ర నాథ్ ఎలా మరణించింది, ఏమైంది అనే విషయాలు మాత్రం బయటకి రాలేదు అని తెలుస్తోంది. 'మొగిలి రేకులు' సీరియల్ తో పాటు ఇంకో సీరియల్ 'చక్రవాకం' లో కూడా పవిత్రనాథ్ నటించాడు. ఈ రెండు సీరియల్స్ అత్యంత ప్రజాదరణ పొందిన సీరియల్స్. ఇందులో ఆ నటులు నిజమైన పేర్లు కాకుండా, సీరియల్స్ లోని పాత్రల పేర్లే ప్రేక్షకులకి ఎక్కువ గుర్తుండిపోయాయి అని చెపుతూ వుంటారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741